



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Anantapur, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Guntur, Tadepalligudem, Srikakulam

28-1-2024 ఆదివారం సంపుటి: 29 సంచిక: 358 పేజీలు:12 వెల: 8.00


ఆమెకు 692 కోట్లు చెల్లించాల్సిందే ట్రంప్‌కు భారీ జరిమానా

కేరళ గవర్నర్‌కు ఎస్ఎఫ్ఐ నిరసన సెగ

10




## 12 స్థానాల్లో వైఎస్సార్సీ ఎంపి అభ్యర్థులు ఖరారు

### రేపు ఇన్‌చార్జిల ఐదో జాబితా విడుదల

### కొత్త లిస్టులో 11 మంది కొత్తవారే!

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 12 పార్లమెంటు నియోజకవర్గాలకు వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసినట్లు కీలక సమాచారం.ఇప్పటికే నాలుగు విడుతల జాబితాలను విడుదల చేసిన వైకాంగ్రెస్ పార్టీ ఆరు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులన ు(ఇన్‌చార్జీలను) ప్రకటించింది.ఈ క్రమంలో అయిదవ జాబితా విడుదలవుతుందనే ప్రచారం తీవ్రంగా జరుగుతున్నా,ఇప్పటి వరకు విడుదల కాలేదు.ఈ క్రమంలో సిఎం జగన్ ఉత్తరాంధ్ర నుంచి సిద్ధం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్నికల ప్రచారమే లక్ష్యంగా ఈ సభ జరుగుతుంది.దాంతో సిఎం జగన్ అయిదువ జాబితాను సోమవారం విడుదల చేస్తారన్నది కీలక సమాచారం.

ఈ జాబితా దాదాపు 12మంది లోక్‌సభ నియోజక వర్గాలకు సంబంధించి ఉంటుందన్నారు. అందుబాటులో ఉన్న సమాచారాన్ని విజయనగరం ఎంపీ స్థానం మజ్జి శ్రీనివాస్, అనకాపల్లి ఎంపి స్థానం మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు, కాకినాడ చలమలశెట్టి సునీల్‌కు,రాజమండ్రి పార్లమెంట్ గుడూరు శ్రీనివాస్,పద్మలతలో ఒక్కరికి, అమలాపురం ఉన్నమట్ల ఎలీజాకు, నరసాపురం గోకరాజు గంగరాజు లేని పక్షంలో ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవికి.గుంటూరు కావేటి మనోహర్ లేదా ఉమ్మారెడ్డి వెంకట రమణకు, నరసరావు పేట మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు, కర్నూలు బీవై రామయ్యకు,నంద్యాల ఎంపీకి ఖాదర్ బాషా లేని పక్షంలో అలీ, ఒంగోలు పార్లమెంటు స్థానానికి మాగుంట శ్రీనివాస్‌రెడ్డి లేని పక్షంలో ఇంకొకరికి, నెల్లూరు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఇచ్చే ఆలోచన చేసినట్లు చెబుతున్నారు.

అయిదవ విడుత జాబితాలో 11 మంది అసెంబ్లీ ఇన్‌చార్జీలను కొత్తవారిని ప్రకటించే అవకాశం ఉంది.

# 70 రోజుల్లో కురుక్షేత్ర ఎన్నికల యుద్ధం

### నేను అభిమన్యుణ్ణి కాను.. అర్జునుడిని: సిఎం జగన్

### ఒంటరిగా పోటీ చేసే దమ్ము టిడిపికి లేదు

### దత్తపుత్రుడు సహా పార్టీలతో పొత్తులకు బాబు వెంపర్లాట

### ఉత్తరాంధ్ర నుంచి సిద్ధం పేరుతో ఎన్నికల శంఖారాం ప్రారంభం

**విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరో 70 రోజుల్లో సార్వత్రిక ఎన్నికల కురుక్షేత్ర యుద్ధం జరగనున్నది.ఈ కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధమైన పాండవుల సైన్యం కనిపిస్తోంది.అటు కౌరవ సైన ్యం ఉంది. గజ దొంగల ముఠాఉంది కానీ ఇక్కడ ఉన్నది అభిమన్యుడు కాదు, అర్జునుడు. అర్జునుడికి తోడుగా కృష్ణుడిలా ఈ రాష్ట్ర ప్రజలు ఉన్నారని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఉద్ఘాటించారు. రెండు నెలలు మనకు యుద్ధమే, ఈ రెండు నెలలు కార్యకర్తలంతా సైన్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దుష్టచతుష్టయం చేసే దుష్ప్రచారాన్ని మనందరమూ తిప్పికొట్టాలని, ఈ ఎన్నికల యుద్ధంలో 175కు 175 శాసన సభ, 25కు 25 లోక్‌సభ స్థానాలు గెలవడమే అని స్పష్టంచేశారు.2019లో టిడిపికి వచ్చిన 23 సీట్లు కూడా రావని, ప్రస్తుతం ఎన్నికలు అభ్యర్థులు లేక టిడిపి వక్కచూపులు చూస్తోందని దుయ్యబట్టారు.విశాఖ జిల్లా భీమిలి మండలం సంగివలసలో శనివారం సిద్ధం పేరుతో ఎన్నికల శంఖారావాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన భారీ బహి రంగసభలో ఆయన మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో వైఎస్సార్సీని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ఒంటరిగా ఎదుర్కోలేక జనసేనతో సహా పలు పార్టీల జెండాలతో జతకట్టి, కుటుంబాలను చీల్చుతూ కు ట్రపన్నుతున్నారని నిప్పులు చెరి గారు. పేద ప్రజలను, రైతులను, విద్యార్థులను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబుని ఆయన విరుచుకు



శనివారం ఉత్తరాంధ్ర ప్రచార సభలో ఎన్నికల నగారా మోగిస్తున్న సిఎం జగన్

పడ్డారు. గతంలో చంద్రబాబు 10శాతం హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు చంద్రబాబు చేసిందేమీ లేదన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో మంచి చేయాలని ఆలోచన లేదని, ఎందుకంటే చంద్రబాబు అండ్ కో పెత్తందార్లు కాబట్టి అన్నారు. టిడిపి, జనసేన పొత్తులు, జిత్తులు, కుతంత్రతాలను చిత్తు చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ఏ పల్లె బాగుపడదని ఆయన అన్నారు.2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు ఒక్కటీ అమలు పరచలేదని, 2019 ఎన్నికలో మనపార్టీ ఇచ్చిన అన్నీ హామీలను నెరవేర్చి మీ ముందుకు వచ్చాన >>2



## పదేళ్లలో 2వేల నిరర్థక చట్టాలను రద్దు చేశాం: మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 27:** చట్టసభల్లో జరిగిన చర్చలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫాం కిందికి తీసుకొచ్చే లక్ష్యం దిశగా దేశ పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలు కృషి చేస్తున్నందుకు సంతోషంగా ఉందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ విధాన్, డిజిటల్ సంసద్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పార్ల >>2

## 40 మంది ఎంపిడిఓల బదలీ

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పలువురు అధికారులను ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీ చేసింది.ఆయా శాఖలో బదిలీ పర్వం జరుగుతుంది.ఈ క్రమంలోరాష్ట్రంలో 400 మంది మండల పరిషత్ అభివృద్ధి అధికారులను (ఎంపిడిఒ) ప్రభుత్వం బదిలీ చేసింది. ఎన్నికల సంఘం ఆదేశాలపై ఒకేచోట మూడేళ్లకు పైగా పనిచేస్తున్న వారికి స్థాన చలనం కల్పించింది. 2024 జూన్ 30 నాటికి మూడేళ్ల పూర్తవుతున్న వారిని సైతం బదిలీ చేసింది. ఈ మేరకు పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ సూర్యకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

**92 మంది పుర కమిషనర్లు బదిలీ**

ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్రంలో 92 మంది పురపాలక కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది.

**ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లు కూడా :**

ఎన్నికల నిర్వహణతో సంబంధం కలిగి, సొంత జిల్లాల్లో ఒకే చోట మూడేళ్లకు మించి పనిచేస్తున్న 92మంది ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లను ఆ శాఖ శుక్రవారం బదిలీ చేసింది.

# ప్రధాన రహదారుల విస్తరణ

**విజయవాడ.జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రధాన రహదారుల విస్తరణ,నిర్మాణానికి పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టింది.రాష్ట్రంలో రూ.15,592కోట్ల విలువైన రహదారుల ప్రాజెక్టులు అందుబాటులోకి వసు ్న్నాయి.ఇప్పటికే వలు రహదారుల నిర్మాణం పురోగతిలో ఉంది.నిర్దేశిత వ్యవధిలో ఈ ప్రాజెక్టులకు సంబంధిం చిన కార్యచరణకు తీసుకుని రావాలని, నిధుల విషయంతో కేంద్రంతో సమ న్వయం చేసుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. విజయ వాడలో ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన ఏర్పాటు వనులకు చర్యలు చేప ట్టింది. ఆయా పోర్టులు,రైల్వే స్టేషన్లకు అనుసం ధానంగా రోడ్లను విస్తరిస్తుంది. పలు రహదారులను ఎగుమతి, దిగుమతి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడంతో పాటుగా జాతీయ రహదారులకు లింక్ చేస్తోంది. జాతీయ రహదారులకు సంబంధించి నిధుల సమీకరణ,కేంద్రంనుంచి అనుమతులు, కార్యచరణ విషయంలో అధికారులు చరుగ్గా వ్యవహరించాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.రాష్ట్ర అధికార యంత్రాంగం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలను అనుసరించి నేషనల్ హైవే అథారిటితో ఎపి ప్రభుత్వ అధికార యంత్రాంగం సమన్వయం చేసుకుంటుంది.రా ష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖనుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి, మైదుకూరు-బద్వేలు-నెల్లూరు, మదనపల్లె- పీలేరు-తిరుపతి,అనంతపురం- గుంటూరు, కర్నూలు-దోర్నాల, అనంత పురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది,ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చింద న్నారు. అనంతపురంలో రహదారి విస్తరణ,ఎన్‌హెచ్-42కు అనుసం ధానం,పట్టణంలో ఆర్వోబీతో సహ నాలుగు వరుసల రహదారి కోసం 2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఇప్పటికే కేంద్రం రూ.90కోట్లు కేటాయించిందన్నారు.అయితే రూ.220కోట్లు మంజూరు చేయాలన్న రాష్ట్రప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు వివరించారు, ఉభయగోదావరి జిల్లాలకు మంచి అనుసంధానంగా నిలిచే ఎన్‌హెచ్-216 నరసాపురం బైపాస్ నిర్మాణంలో భాగంగా వశిష్టగోదావరిపై వంతెన నిర్మాణం చేయాల్సి వుందన్నారు.ఇందుకు అవసరమైన నిధులు,ఇతరంశాలపై కేంద్ర సహకారాన్ని కోరుతూ ప్రతిపాదనను పంపినట్లు వివరించారు.

> **వశిష్ట గోదావరిపై వంతెన నిర్మాణం**
>
> **రెండు హైవేలను కలుపుతూ కృష్ణపై బ్రిడ్జి**
>
> **రూ. 15,592 కోట్ల విలువైన ప్రాజెక్టులు: సిఎం జగన్**

ఎన్‌హెచ్-67లో భాగంగాకావలి, ఉదయగిరి, సీతారామ పురం మధ్య ఉన్న రెండు వరుసల రహ దారిని అభివృద్ధి చేయాల్సి వుందన్నారు. ఇందుకోసం దాదాపుగా రూ.450కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు.2020-21 జాతీయ రహదారుల వార్షిక ప్రణాళికలో ఆ మేరకు అదనంగా నిధులు మంజూరు చేయాల్సి వుందన్నారు.ఈ రహదారి వల్ల నెల్లూరు,.వైఎస్సా ఆర్ కడప జిల్లా, ప్రకాశం,చిత్తూరు జిల్లాల మధ్య కనెక్టివిటీ ఏర్పడుతుంద న్నారు.రాష్ట్రంలో కీలకమైన 25 రహదారుల అనుసంధానికి సంబంధించి మొత్తంగా ఎనిమిది ప్రతిపాదనలను రాష్ట్రం నుంచి పంపామన్నారు. వీటికి కేంద్రం అనుమతి లభిస్తే రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాలకు నడుమ కనెక్టివిటి పెరుగుతుందన్నారు.దీని వలన రవాణా వ్యవస్థ మెరుగు పడటంతో పాటుగా రాష్ట్రం ఆర్థికంగా బలిష్టమవుతుందన్నారు. >>2

# విభజన సమస్యలు అపరిష్కృతం

### జూన్‌తో ముగియనున్న గడువు

### నగదు ఆస్తులపై వీడని పీటముడి

### బడ్జెట్‌తో కేంద్రం బిజీ

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం విభజన హామీలు ఇంకా పెండింగ్‌లోనే ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. పలుమార్లు కేంద్ర హోంశాఖ మధ్యవర్తిత్వంలో జరిగిన సమావేశాలు అసం పూర్తిగా మిగిలి పోవడంతో విభజన సమస్యలు తీరకుండానే ఉండిపోయాయి. వీటికి ఇంకా ఏడాదే గడువు ఉండటంతో ఇరు తెలుగు రాష్ట్రాలకు చిక్కులు తప్పేలా లేవని రాజ్యాంగ నిపుణులు అంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తై కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కేంద్రంలో పూర్తి స్థాయి బడ్జెట్, పెండింగ్ అంశాలపై ప్రభుత్వ బిజీ అవనుంది. దీంతో చట్టంలో పేర్కొన్న పదేళ్ల గడువు తీరితే చట్ట సవరణ నివార్యమేనని రాజ్యాంగ నిపుణుల భావనగా ఉంది. ఆంధ్రప్రదేవ్ పునర్విభజన చట్టంలోని 9వ షెడ్యూలలోని సంస్థల విభజన, పక్రియ ఇంకా పూర్తికాలేదు. కేవలం 53 సంస్థలకు చెందిన వివాదాలే పరిష్కారానికి నోచు >>2

## బిజెపికి జైకొడుతున్న వైఎస్సార్సీ, టిడిపి



శనివారం ఒంగోలులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న షర్మిల

### ఎపి పిసిసి చీఫ్ షర్మిల

**ఒంగోలు, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం కోసమే వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిందని, ఇక్కడ టిడిపి, వైఎస్సార్సీలు బిజెపికి అమ్ముడు పోయాయని, కాబట్టే ఎపిలోకి తాను అడుగుపెట్టాల్సి వచ్చిందని ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. శనివారం ఒంగోలులో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ రక్తం ఈ బిడ్డలో >>2

## జగన్ కౌంట్‌డౌన్ షురూ!



శనివారం ఉరవకొండ బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

### ఉరవకొండలో జరిగిన 'రా కదలిరా' బహిరంగ సభలో చంద్రబాబు

### టిడిపి-జనసేన పొత్తుతోనే జగన్ పతనం ప్రారంభం

### వైఎస్సార్సీ నుండి పోటీ చేయాలంటే అభ్యర్థులకు దడ

**ఉరవకొండ, జనవరి 27 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఓడిపోతానని జగన్‌కు తెలిసిపోయిందని అందుకే హ్యాపీగా దిగిపోతానని అంటున్నాడని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమం త్రి నారా చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు. టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న 'రా కదలిరా' కార్యక్రమం శనివారం సాయంత్రం అనంతపురం జిల్లా ఉరవకొండలో స్థానిక ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అధ్యక్షతన జరుగగా భారీ బహిరంగ సభలో ఆయన గంటపాటు ఉద్వేగభరితంగా ప్రసంగించారు. చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జగన్ మొన్ననే ఓటమిని అంగీకరించాడన్నారు. 2021లో ఎవరూ నా వెంట్రుక కూడా పీకలేదన్న జగన్ 2022లో ప్లీజ్..ఫీజ్ అని అన్నాడని, 2023లో నాకు ఎవరూ లేరు మిమ్మల్నే నమ్ముకున్నానని అన్నాడని, 2024లో ఇప్పుడేమో హ్యాపీగా దిగిపోతానంటున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో టిడిపి-జనసేన గాలి వీస్తోందన్న చంద్రబాబు జగన్ మీటింగులకు రా కదలిరా మీటింగులకు పోలికే లేదన్నారు. జగన్ విశాఖలో 'సిద్ధం' పేరుతో మీటింగు పెట్టారని ఆయన్ను దించడానికి రాష్ట్ర



శనివారం ఉత్తరాంధ్ర ప్రచార సభకు అసంఖ్యాకంగా హాజరయిన ప్రజానీకం

# కురుక్షేత్ర ఎన్నికల యుద్ధం

>>న్నారు. రుణ మాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చి, వారిని నిలువునా మోసం చేశారని ఆయన దుయ్యబట్టారు. రైతుభరోసా అంటే గుర్తుకు వచ్చేది మీ జగన్ కాదా అయన అన్నారు. ప్రతీ గ్రామంలో సచివాలయంతో ప్రజల వద్దకే సేవలు అందిస్తున్నామన్నాని చెప్పారు.వయస్సు, భవిష్యత్తు ఉండేది మన పార్టీని ఆయన చెప్పారు.ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం, వై ఎపీ నీడ్స్ జగన్ వంటి కార్యక్రమాలే కాకుండా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. గతానికి, ఇప్పటికీ పోల్చి ఓటు వేయాలని ఆయన కోరారు. ప్రజలే నా స్టార్ క్యాంపెయినర్లు, పేదల భవిష్యత్తు మారాలంటే జగన్ మళ్లీ గెలవాలని చెప్పండని ఆయన అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మీ పిల్లలు చదవాలంటే, జగన్ గెలవాని చెప్పండిన్నారు. ప్రతీ నెల ఒకటివ తేదిన పెన్షన్ రావాలంటే, జగన్‌కు చెప్పండి అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందాలన్నా, రైతుభరోసా, ఇన్‌ఫుట్ సబ్సిడీ అందాలన్నా మీ జగన్ సిఎం కావాలని చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలు మోసపూరిత హామీలు ఇస్తాయి, నాకు అబద్ధాలు చెప్పడం రాదు, మోసపూరిత హామీలు ఇవ్వను, మీ బిడ్డ చెప్పాడంటే చేస్తాడంతే ఆయన చెప్పారు. డీబీటీ ద్వారా ప్రజలకు 2.54 లక్షల రూపాయలు, నాన్ డిబిటి ద్వారా 1.68కోట్లు అందజేశామన్నారు. విద్య, ఆరోగ్యం, పాలనా రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చామన్నారు. సామాజిక న్యాయాని పాటిస్తూ అన్ని వర్గాలకు పదవులు పంపిణీ చేశామన్నారు. వైఎస్సార్ సీపీ కేవలం ఒక వ్యక్తికి చెందినది కాదు, ఇది జగన్‌పార్టీ కాదు, మీ అందరి పార్టీ. ప్రతీ నాయకుడు, ప్రతీ కార్యకర్త పార్టీ అన్నారు. జగన్ ప్రజలకు సేవకుడు మాత్రమేనన్నారు. అన్నింటినీ గుర్తుపెట్టుకొని మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు.

ఇదీ ఇలా ఉండగా, భీమిలి వేదిక నుంచి 2024 ఎన్నికల శంఖరావాన్ని పూరించారు.సిద్ధం పేరుతో నిర్వహించిన ఈ మొదటి సభకు ఉత్తరాంధ్రలో 34 నియోజకవర్గాల నుంచి లక్షలాది మంది నాయకులు,కార్యకర్తలు తరలి

## చట్టాలను రద్దు చేశాం

>>మెంటు, రాష్ట్ర శాసనసభలు ఈ విధానాన్ని అమలు చేయడానికి ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. 84వ ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగిస్తూ సభా నిబంధనలను ఉల్లంఘించినా కొన్ని రాజకీయ పార్టీలు తమ సభ్యులను సమర్థించుకుంటున్నాయని, ఇది చట్టసభలకు మంచిదికాదని హెచ్చరించారు. చట్ట సభల ప్రతిష్ట అందులోని సభ్యుల ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందన్నారు. ఒకప్పుడు సభలోని సభ్యులు నిబంధనలను ఉల్లంఘిస్తే సీనియర్లు వారితో మాట్లాడి, ఆ తప్పు పునరావృతం కాకుండా చూసేవారు. కానీ, ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలు తప్పు చేసిన వారికి మద్దతుగా నిలుస్తున్నాయి. గతంలో సభ్యుడిపై అవినీతి ఆరోపణలు వస్తే ప్రజా జీవితంలో అతడికి సంబంధాలు తెగిపోయేవి. కానీ, ఇప్పుడు దోషులుగా అవినీతి పరులను కీర్తిస్తున్నారు. ఇది కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్నన్నీ అవమానించడమే అని మోడీ అన్నారు. నారీ శక్తి వందన్ అధినియం గురించి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంపొందించడానికి చర్చలు ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రాల ఆర్థిక ప్రగతికి శాసన కమిటీలు చాలా కీలకమని, నిర్దేశిత లక్ష్యం కోసం ఇవి ఎంతలా పనిచేస్తే ఆ రాష్ట్రం అంతగా అభివృద్ధి చెందుతుందని మోడీ అన్నారు. తమ ప్రభుత్వం గత పదేళ్లలో 2,000 అనవసర చట్టాలను రద్దు చేసిందని, వాటి తొలగింపు ప్రజలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని వారికి అర్థమయ్యేలా చెప్పాలని చట్టసభల ప్రిసైడింగ్ అధికారులకు మోడీ సూచించారు.

## రామగుండం యూరియా 50 శాతం తెలంగాణకే

### ఇసిఒ అలోక్ సింఘాల్

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** తెలంగాణలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్)లో ఉత్పత్తి అయ్యే యూరియాలో 50 శాతం రాష్ట్రానికే సరఫరా చేస్తున్నట్లు ఆ సంస్థ సీఈవో అలోక్ సింఘల్ స్పష్టం చేశారు. ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే యూరియాలో 50 శాతం ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మిగిలిని సగం యూరియాను స్థానికంగా రాష్ట్ర అవసరాలకు కేటాయిస్తున్నట్లు తెలియచేశారు. కాగా దేశంలోని ఆరు రాష్ట్రాలకు తెలంగాణ యూరియా పంపిణీ జరుగుతోంది. రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారంలో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నెలాఖరు వరకూ 5.71 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరిగింది. ఇందులో తెలంగాణలో 2.22 లక్షల టన్నులను సరఫరా చేసింది.

## అపరిష్కృతం

>>కోగా మిగిలిన వాటి విషయంలో ఏపీ, తెలంగాణల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఆస్తుల విషయంలో భిన్నాభిప్రాయాలు సమస్యను జటిలం చేస్తున్నాయి. 10వ షెడ్యూలలోని అంశాలు ఇంకా సయోధ్యకు రాకపోవడంతో వాటిపై కూడా అయోమయం నెలకొంది.

కాగా వచ్చే ఏడాదిజూన్ 2లోగా ఆస్తులు, అప్పులు, ఇతర పంపకాలు పూర్తి కావాలి. చట్టంలోని సెక్షన్ 81 ప్రకారం ఈ విభజనను పూర్తి చేయాల్సి ఉంది. ఏపీ భవన్‌కు సంబంధించి కూడా పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం కాలేదు. షెడ్యూల్ 9లోని 91 సంస్థలలో 68 సంస్థలపై ఏకాభిప్రాయం వ్యకనతమైంది. ఈ సంస్థలను ఒకేసారి విభజించాలన్న ఏపీ కోరిక నేపథ్యంలో జాప్యం నెలకొంది. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకొని ఏకాభిప్రాయం వ్యకనతం చేయని పక్షంలో చట్టం ద్వారా అధికారాల మేరకు ఆదేశం ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. ఇలాగే గతంలో హోంశాఖ ఉన్నత విద్యామండలి విభజన విషయంలో ఉత్తర్వులు ఇచ్చింది. విభజన చట్టంలో పొందుపర్చని అంశాలపై కూడా పీటముడి వీడటంలేదు. ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, సిగరేణి కాలరీస్, అప్మెల్‌ల విభజనతోపాటు ఉమ్మడి సంస్థలలోని వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలకు చెల్లింపులు, నగదు నిల్వల పంపిణీ, విభజన, విదేశీ ఆర్థిక సంస్థల నిధులతో నిర్మించిన ప్రాజెక్టుల రుణాలు, బియ్యం సబ్సిడీలలో భాగంగా తెలంగాణ పౌరసరఫరాలనుంచి ఏపీ పౌరసరఫరాల సంస్థకు నగదు క్రెడిట్ వంటి అంశాలలో సమస్యలు పరిష్కారానికి నోచడంలేదు. అదేవిధంగా పన్ను రాయితీలు, విద్యా సంస్థల ఏర్పాటు, ఇతర ఆర్థికపరమైన అంశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టత కోరుతోంది. లేని పక్షంలో గడువు ముగిస్తే ఎదురయ్యే పరిణామాలపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీతో చర్చలో భాగంగా ప్రస్తావించారు. కానీ గతంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జోనల్ కమిటీ సమావేశంలో ఎటూ తేలకుండానే ముగించిన ఎజెండాతోపాటు, కొత్తగా పలు అంశాలను చేర్చి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కోరుతోంది. అయితే కేంద్రం తాజాగా బడ్జెట్ రూపకల్పన, ఆయోధ్య ఆలయం ప్రారంభోత్సవం, ఆ తర్వాత బడ్జెట్ సమావేశాల బిజీలో ఉంది. దీని తర్వాత పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే పరిణామాలు మెండుగా ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కొంత సమాచారంతో కేంద్ర హోంశాకు నివేదించింది. అయినప్పటికీ ఇప్పట్లో విభజన సమస్యలపై కేంద్రం సమావేశం ఏర్పాటు చేసే పరిస్థితులు లేవని సమాచారం. వచ్చే జూన్‌లోగా సమస్యలు తీరని పక్షంలో చట్ట సవరణ అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో ఇరు తెలుగు రాష్ట్రాలు చొరవ చూపితేనే ఆయా సమస్యలు తీరే అవకాశం ఉందని రాజ్యాంగ నిపుణులు సలహా ఇస్తున్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:27/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 819715
2nd Prize Rs.7000/- 50778
3rd Prize Rs.3500/-
06444 11834 15766 35885 40717
51927 54542 61506 93254 94493
4th Prize Rs.200/-
0850 1112 2240 4681 4839 5906 6429
6956 9397 9838
5th Prize Rs.100/-
2837 3647 4703 5410 6337 6899 7778
8178 8883 9981
6th Prize Rs.50/-
0060 1524 2850 4594 5733 7930 8806
0072 1740 2969 4596 5836 7933 8867
0095 1818 3126 4732 5880 7946 9103
0391 1827 3174 5095 6023 7970 9177
0477 1889 3405 5114 6347 8055 9260
0493 1993 3607 5211 6383 8082 9309
0581 2081 3632 5224 6443 8122 9390
0657 2103 3750 5275 6445 8176 9420
0715 2186 3811 5333 6716 8324 9492
0896 2198 3851 5397 7066 8386 9751
0998 2308 4005 5537 7227 8463
1078 2313 4274 5663 7348 8475
1091 2525 4379 5681 7675 8698
1209 2635 4392 5685 7726 8727
1214 2833 4508 5730 7866 8798

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 272797
2nd Prize Rs.7000/- 47709
3rd Prize Rs.3500/-
13824 26109 33222 49285 63729
67056 74360 83415 94214 97513
4th Prize Rs.200/-
1006 2821 3047 4330 4907 5072 5401
5795 7713 7850
5th Prize Rs.100/-
0152 0202 2872 3797 5097 5586 6658
7119 7204 7441
6th Prize Rs.50/-
0130 1959 3793 4791 6155 7422 8992
0214 2124 3946 4798 6386 7853 9085
0412 2353 4161 4807 6422 7855 9304
0462 2387 4178 4862 6572 7864 9312
0566 2570 4183 4879 6608 7970 9588
0637 2743 4185 4935 6627 8043 9681
0641 2970 4196 4956 6790 8064 9731
0787 3044 4312 5172 6806 8387 9772
0948 3121 4395 5226 6896 8437 9960
1056 3226 4468 5325 6941 8482 9968
1413 3252 4454 5581 7005 8545
1415 3330 4562 5600 7109 8562
1426 3507 4682 5735 7131 8805
1760 3525 4763 5988 7253 8812
1818 3693 4764 6852 7401 8865

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:27/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 193429
2nd Prize Rs.7000/- 91880
3rd Prize Rs.3500/-
00261 30260 63163 67707 70337
71293 78345 93934 94593 96375
4th Prize Rs.200/-
0557 1161 2471 4281 4779 5020 5270
5533 6585 9758
5th Prize Rs.100/-
1257 2101 2133 4327 5604 5862 6624
8603 8672 9145
6th Prize Rs.50/-
0143 2031 3089 4929 6052 7543 8804
0200 2143 3213 4990 6091 7665 8977
0312 2170 3297 4995 6169 7765 9055
0320 2246 3577 5036 6250 7817 9162
0373 2369 3761 5164 6373 7838 9279
0376 2433 3795 5259 6543 7942 9504
0626 2470 3895 5372 6785 8026 9585
0813 2487 4001 5399 7044 8131 9645
1066 2547 4043 5438 7195 8239 9656
1106 2575 4372 5445 7275 8369 9667
1132 2603 4451 5539 7327 8597
1321 2640 4458 5767 7330 8605
1355 2690 4513 5807 7484 8611
1509 2757 4740 5840 7518 8705
1567 3020 4795 5864 7539 8723

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 431772
2nd Prize Rs.7000/- 71748
3rd Prize Rs.3500/-
09678 20689 23235 26044 41490
44228 77365 82866 89449 99943
4th Prize Rs.200/-
0431 0621 2243 2849 2904 6914 7659
7671 7983 8672
5th Prize Rs.100/-
0216 0613 0620 3801 4536 4958 6590
6886 7024 8529
6th Prize Rs.50/-
0237 1687 3270 4858 5928 7387 8724
0445 1720 3340 4943 6018 7452 8742
0632 1762 3389 4967 6117 7760 8775
0656 1811 3562 5025 6499 7889 8866
0694 1872 3657 5083 6541 8168 8896
0775 1891 3708 5130 6609 8187 9241
0800 2044 3713 5145 6683 8243 9396
0860 2067 3746 5256 6732 8317 9713
1002 2201 3865 5362 6813 8318 9807
1039 2266 4032 5420 6945 8325 9970
1351 2294 4076 5462 6969 8338
1369 2632 4144 5485 7006 8502
1455 2833 4353 5493 7011 8510
1472 3143 4456 5531 7017 8546
1475 3205 4720 5849 7262 8610

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:27/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 532355
2nd Prize Rs.7000/- 78753
3rd Prize Rs.3500/-
01927 09622 16821 29618 43991
54732 54913 71208 81796 99907
4th Prize Rs.200/-
0219 0925 1538 1871 2806 4040 6298
8401 8902 9120
5th Prize Rs.100/-
2580 4225 4733 5906 6572 6788 7828
8755 8776 9627
6th Prize Rs.50/-
0005 1280 2935 3996 5981 8074 8276
0037 1378 3153 4084 6185 8138 9389
0040 1414 3196 4224 6224 8406 9439
0125 1651 3235 4287 6255 8450 9498
0152 1747 3363 4393 6326 8613 9659
0162 1791 3364 4455 6690 8629 9711
0190 1899 3370 4634 7093 8651 9748
0248 2257 3385 4747 7122 8716 9823
0459 2282 3418 5080 7356 8782 9890
0498 2287 3497 5349 7480 8862 9937
0674 2374 3522 5504 7525 8961
0763 2479 3803 5623 7529 9057
0874 2694 3836 5785 7616 9069
1026 2847 3857 5810 7858 9076
1253 2892 3883 5885 8030 9273

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 697631
2nd Prize Rs.7000/- 10542
3rd Prize Rs.3500/-
07513 23601 30486 39258 57217
71363 74847 86118 88382 90348
4th Prize Rs.200/-
0284 1409 2209 2357 2366 3152 3193
3679 4331 4648
5th Prize Rs.100/-
0101 0819 1617 3740 3892 4615 5816
7929 8189 8980
6th Prize Rs.50/-
0083 1755 3709 4958 5800 6623 8279
0184 1835 3757 4961 5810 6901 8433
0449 1846 3844 5067 5879 6919 8634
0689 1858 3896 5097 5990 6963 8912
0889 2036 3943 5165 6032 6965 8957
0932 2420 3981 5320 6063 6983 9078
1010 2439 3997 5403 6103 7147 9518
1041 2756 4183 5407 6177 7161 9526
1133 2825 4202 5419 6264 7266 9571
1287 2846 4229 5441 6351 7490 9588
1282 3050 4272 5466 6403 7543
1450 3178 4349 5485 6479 7632
1559 3196 4611 5684 6498 7823
1609 3216 4823 5753 6531 8225
1729 3519 4912 5776 6554 8235

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:27/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 761473
2nd Prize Rs.7000/- 89631
3rd Prize Rs.3500/-
20488 21209 21368 37209 55653
61715 64042 70517 79056 92351
4th Prize Rs.200/-
1514 1973 2467 3970 5163 6565 6813
7670 7757 8776
5th Prize Rs.100/-
0261 2396 4397 4453 4613 5232 6285
7598 7610 9682
6th Prize Rs.50/-
0010 1654 3538 5028 6625 7775 9386
0026 1849 3604 5060 6710 7852 9412
0137 1965 3665 5158 6763 8004 9572
0257 2007 3701 5283 6768 8093 9604
0372 2023 3733 5497 6789 8615 9616
0530 2157 3862 5583 7036 8639 9856
0563 2325 3897 5731 7108 8722 9864
0569 2536 3999 5826 7215 8742 9902
0629 2567 4139 6060 7254 8839 9915
0632 2648 4157 6155 7336 8896 9930
0764 2788 4198 6201 7384 8912
0776 2846 4529 6265 7386 8926
0819 2924 4681 6429 7432 9102
1162 2934 4830 6583 7586 9123
1480 3173 4828 6596 7679 9346

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 929327
2nd Prize Rs.7000/- 36163
3rd Prize Rs.3500/-
17127 39464 43603 47754 54965
61669 67722 73023 74306 97662
4th Prize Rs.200/-
0636 1252 2754 3085 3252 7556 8675
9188 9329 9881
5th Prize Rs.100/-
1799 2843 3229 4159 4165 5800 7410
8085 8236 9524
6th Prize Rs.50/-
0161 1357 3138 4851 5775 7762 9367
0260 1376 3181 4910 5818 7857 9389
0386 1382 3447 5011 5936 7981 9459
0459 1539 3464 5017 5945 8047 9573
0555 1961 3475 5079 5948 8099 9766
0634 1999 3838 5193 6018 8237 9827
0668 2010 3895 5221 6675 8256 9898
0777 2074 3921 5242 6766 8386 9937
0804 2127 4097 5403 6776 8659 9948
0935 2254 4362 5518 6825 8694 9977
1096 2395 4389 5537 7047 8770
1212 2750 4520 5542 7218 8788
1241 2863 4557 5620 7210 8929
1242 2898 4637 5740 7508 9253
1277 3181 4817 5772 7522 9276

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:27/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 352944
2nd Prize Rs.7000/- 78137
3rd Prize Rs.3500/-
18760 27011 28255 30053 60532
65595 74891 79641 89196 97379
4th Prize Rs.200/-
3240 3751 4476 5251 5588 6029 7539
8150 9331 9471
5th Prize Rs.100/-
0197 0257 0262 2851 3968 4037 4365
4648 5858 8549
6th Prize Rs.50/-
0024 1797 3076 4603 6282 7512 9317
0192 1831 3137 4783 6435 7584 9330
0314 2039 3256 4902 6473 7699 9336
0633 2167 3280 5114 6479 7712 9581
0720 2277 3306 5387 6795 8005 9630
1051 2291 3312 5389 6919 8108 9645
1189 2341 3721 5556 6991 8352 9725
1359 2348 3776 5717 7025 8354 9750
1467 2444 3814 5796 7049 8503 9798
1514 2609 3886 5883 7076 8765 9988
1580 2762 3900 6074 7166 8787
1624 2780 3949 6092 7244 8917
1648 2798 4165 6101 7290 9037
1769 2994 4243 6197 7341 9145
1793 2996 4298 6274 7404 9245

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 643743
2nd Prize Rs.7000/- 75332
3rd Prize Rs.3500/-
07710 37117 39145 56900 60281
60385 72309 74867 77003 99373
4th Prize Rs.200/-
1240 3426 4404 4442 5331 8565 8924
9447 9800 9961
5th Prize Rs.100/-
0181 1018 3417 4293 4509 6171 6751
6826 7172 8773
6th Prize Rs.50/-
0058 1465 2706 3883 5819 7534 9149
0096 1607 2850 3968 5914 7545 9170
0308 1743 2854 3974 5953 7648 9186
0373 1764 2859 4001 6136 7828 9189
0625 1765 3092 4075 6213 8252 9194
0747 1886 3107 4204 6259 8291 9516
0749 1892 3159 4398 6441 8300 9548
0788 1992 3400 4452 6447 8696 9601
0833 2023 3502 4546 6512 8742 9602
0844 2095 3587 4813 6588 8770 9939
0973 2331 3613 4872 6817 8902
1096 2398 3648 5189 6966 8928
1164 2515 3733 5299 7115 8931
1269 2537 3795 5380 7249 9009
1413 2554 3808 5394 7340 9086

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:27/01/24

SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 843280
2nd Prize Rs.7000/- 65955
3rd Prize Rs.3500/-
19206 19483 21434 32670 43849
54374 54946 76456 87550 98407
4th Prize Rs.200/-
1115 2465 3421 3756 3826 4348 4735
5011 6978 8983
5th Prize Rs.100/-
0067 2122 2259 2447 3482 4002 4740
5900 8406 9053
6th Prize Rs.50/-
0039 1444 3098 4226 5856 7015 8935
0105 1573 3128 4309 5938 7118 9081
0362 1638 3199 4325 5977 7248 9216
0400 1649 3201 4464 5986 7287 9277
0481 1680 3204 4760 6028 7327 9294
0720 1893 3205 4775 6041 7402 9463
0810 1906 3383 4854 6075 7551 9543
0827 2007 3395 4883 6093 8004 9651
0878 2367 3479 5176 6101 8041 9765
0911 2462 3548 5258 6302 8234 9931
1091 2651 3754 5388 6446 8490
1146 2707 3827 5460 6520 8519
1317 2769 3950 5520 6817 8697
1422 2838 3954 5577 6839 8798
1428 2893 4004 5667 6959 8854

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 475124
2nd Prize Rs.7000/- 31537
3rd Prize Rs.3500/-
18478 18886 29828 42118 53268
53686 64726 75989 86702 97347
4th Prize Rs.200/-
0346 1162 3258 5586 5931 7069 7377
7790 9612 9958
5th Prize Rs.100/-
2133 2710 2825 4383 4589 4611 6171
6853 8492 9503
6th Prize Rs.50/-
0418 1719 3179 4529 5980 7421 8854
0437 2030 3242 4593 6013 7483 8939
0458 2040 3360 4856 6495 7515 9204
0475 2076 3446 4984 6589 7571 9330
0825 2115 3449 5100 6872 7695 9514
0951 2210 3513 5231 7101 7707 9568
1063 2400 3539 5256 7102 7754 9581
1064 2462 3584 5346 7123 7807 9609
1241 2488 3694 5365 7166 7812 9878
1348 2585 3752 5574 7170 7841 9899
1385 2634 3844 5705 7185 7928
1418 3014 3911 5725 7214 8037
1548 3031 3927 5741 7307 8223
1598 3104 4172 5713 7376 8525
1634 3108 4203 5910 7378 8642



శనివారం లక్నోలో ఆసియా క్రీడల విజేతలను సత్కరిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

## వైఎస్సార్సీ, టిడిపి

>> ప్రవహిస్తుందని, రాష్ట్ర ప్రజలకు న్యాయం జరగాలని విభజన హామీలు నెరవేర్చడానికి తాను అడుగుపెట్టానని అన్నారు. మళ్లీ రైతు రాజ్యాం రావాలన్నా, రైతులకు రుణమాఫీ జరగాలన్నా ఒక కాంగ్రెస్ పార్టీ వలనే సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. అన్ని వైపుల నుండి నాపై దాడి మొదలుపెట్టారని, ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టే పార్టీలో తాను ఎప్పుడు చేరబోనని వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆమె తెలిపారు. ఇప్పుడున్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాదని ఆమె పేర్కొన్నారు. నా సొంత వాళ్లు అనుకుని 3200 కిలోమీటర్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర చేశానని, వైసిపిని నా భుజాల మీద వేసుకుని మనసు పెట్టి పనిచేశానని అన్నారు. వైఎస్సార్సీ కోసం నా రక్తం, నా చెమటను దారపోశానని అన్నారు. ఇప్పుడు అవేమి కానరాక నేను కాంగ్రెస్ పార్టీలో చేరానని వైసీపీ వాళ్ళు నా మీద దాడి చేస్తున్నారని, నా మీద ఎన్ని రకాలు దాడులు చేసినా భయపడనని నేను రాజశేఖర్‌రెడ్డి బిడ్డనని ఆమె పేర్కొన్నారు. మీకు చేతనైంది చేసుకోండి, నేను రెడీ, యుద్దానికైనా మా కార్యకర్తలు రెడీ, నేను పోరాటం చేసి అయిన రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, హోదా తీసుకురావడానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. విశాఖస్టీల్ ఫ్యాక్టరీ కేంద్ర ప్రభుత్వం అమ్మడానికి చూస్తుందని, అందులో ఉద్యోగాలు కూడా ఉండాలని, ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం రావాలని, వైఎస్సార్ బిడ్డ అందుకోసమే ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అడుగుపెట్టిందని ఆమె తెలిపారు. జగన్ యువత కోసం నిమ్జ్ కారిడార్ ఇప్పటి వరకు మొదలైందా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందా, జిల్లాకు ఒక ఎయిర్‌ఫోర్టు అన్నారు.. దానికి ఒక పేరు పెట్టారు.. బోయింగ్ విమానాలు తిప్పుతున్నారా అవి ఏమయ్యాయి, గాలికి పోయాయా అని షర్మిల ఎద్దేవ చేశారు. జగన్ వైఎస్సార్ వారసుడు ఎలా అవుతాడు. వైఎస్సార్ ఉన్నప్పుడు రైతులకు ఎన్నో సబ్సిడీలు ఉన్నాయి, ఇప్పుడు ఉన్నాయా, వైఎస్సార్ పాలనకు, జగనన్న పాలనకు నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. జాబ్ క్యాలెండర్ అన్న జగనన్న మాటలు ఏమయ్యాయి. 30వేల టీచర్ ఉద్యోగాలు ఏమయ్యాయి. ఏపీలో గ్రూపు-1 ఉద్యోగానికి ఎవరు అర్హులు కారా, మాట ఇస్తే మాట తప్పని మడమ తిప్పని నేత వైఎస్సార్ అని ఆమె పేర్కొన్నారు. మద్యపాన నిషేధం అన్న జగనన్న పూర్తి మద్యపాన నిషేధం చేయకుండా ఓట్లు ఎలా అడుగుతున్నారు అని ప్రశ్నించారు. గంగవరం పోర్టు ప్రభుత్వం చేతుల్లోకి రాకుండా చేశారని, వైఎస్సార్ ఉంటే 30 ఏళ్లకు ప్రభుత్వం చేతుల్లోకి వచ్చిఉండేదని తెలిపారు. గంగవరం పోర్టు అమ్మగా వచ్చిన 600 కోట్లతో మిగతా పోర్టులు అభివృద్ధి చేశామని సిగ్గు లేకండా సజ్జల చెప్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన ఎలా ఉందో చూస్తున్నారని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, వైసీపీ, టీడీపీ పార్టీలు బీజేపీ తొత్తులుగా మారాయని అన్నారు. ఒక ఎంపీ సీటు కూడా బీజేపీకి ఏపీలో రాకపోయినా రాష్ట్రప్రజలను బానిసలుగా చూస్తున్నారని ఆమె విమర్శించారు. బిజెపి మతతత్వ పార్టీ కాబట్టే వైఎస్సార్ బిజెపిని పూర్తి వ్యతిరేకించారని, జగనన్న మాత్రం బిజెపికి తొత్తుగామారారని ఆమెఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంటు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతు రాజ్యాం తీసుకొస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. రైతు రుణమాఫీ జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అని అన్నారు. వైఎస్సార్ పార్టీని, తెలుగుదేశం పార్టీని ఎదుర్కొనడానికి తాను సిద్ధమేనని అన్నారు.

## ప్రధాన రహదారుల విస్తరణ

>> విజయవాడ బెంచి సర్కిల్ వద్ద పశ్చిమ వైపుకు మూడు లైన ప్లైవోవరుకు సంబంధించిన ప్రతిపాదనను కేంద్రం దృష్టిలో పెట్టినట్లు తెలి పారు. విజయవాడలో శరవేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ కోసం బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగ వలసివుందన్నారు. విజయవాడలో 78కిలో మీటర్లుకు రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి వుంద న్నారు. అందులో భాగంగానే ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతె నను తొలిదశలో నిర్మించాల్సి వుందన్నారు. వెనుకబడిన రాయలసీమ జిల్లాలలోని ప్రాంతాలకు కనెక్టవిటీని ఏర్పాటుచేసి బెంగుళూరు- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌ను భారతీయ మాల తొలిదశలో చేపట్టాల్సి వుందన్నారు. కొడికొండ చెక్‌పోస్టు, పులివెందుల,ముద్దనూరు మీదుగా రహదారి నిర్మాణం జరుగుతుంద న్నారు. రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు.కేంద్రానికి జాతీయరహదారుల నిర్మాణానికి సంబంధించి స్థానికంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారంతో పాటుగా,భూసేకరణలో రాష్ట్రప్రభుత్వం పూర్తి సహకారాన్నిస్తుందని తెలిపారు. వీలైనంత త్వరగా ఆయా ప్రాజెక్టులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు.రహదారుల అభివృద్ధి గత ప్రభుత్వహయంలో మందకొండిగా సాగింది.2013-14లో రోజుకు 12కిలో మీటర్లు మాత్రమే రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందని సిఎం జగన్ తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిన క్రమంలో పనుల ప్రారంభానికి అవసరమైన నిధులు,పరిపాలన అనుమతులు తదితరంశాలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతిపాదిత పనులు టెండరు స్థాయిని దాటి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు.

రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు, -అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించిందన్నారు.తూర్పు గోదావరి, విశాఖ పట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అధికారులు రోడ్ల నిర్మాణానికి వీలుగా అన్ని పరిస్థితులను చక్క దిద్దుతున్నారు.రాష్ట్రంలో నిర్మాణ ప్రతిపాదనలో వున్న జాతీయ రహదారులు,రవాణా వ్యవస్థ పటిష్ట తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలను జారీ చేసారు.ప్రతి రోజూ 30కిలోమీటర్ల రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా, టి పి టి (టోల్-నిర్వాహణ-బదిలీ) పద్ధతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్ళకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు.వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా నిర్మాణం చేపట్టిన 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రాష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు. రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్థికరంగం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

అయిదు ప్రధాన పోర్టులకు నేషనల్ హైవేలను అనుసంధానించే విధంగా 400కిలోమీటర్లు మేరకు 25 రహదారులను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను రూపొందించి నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈ రహదారుల నిర్మాణం వల్ల పోర్టులకు పారిశ్రామికరంగం ఏర్పడుతుందన్నారు. విశాఖ పట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యనిర్వహక రాజధానిగా అభివృద్ధి చేయాలను కుంటున్న క్రమంలో ఈ రహదారి నిర్మాణం అవసరమన్నారు, రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి,నూతనంగా అనుసంధాన రహదారుల నిర్మాణం తదితరంశాలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.రాష్ట్ర పారిశ్రామికరంగంలో అభివృద్ధి చెందాలంటే పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలన్నారు, రాష్ట్రంలో రవాణా వ్యవస్థను తీర్చిదిద్దుకోవడం ప్రాధాన్యతంశంగా ప్రభుత్వం గుర్తించింద న్నారు.గత ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం విషయంలో పురోవృద్ధి జరుగలేదన్నారు. రవాణా వ్యవస్థపూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు.తమ ప్రభుత్వ హయంలో జాతీయరహదారుల నిర్మాణం కేంద్ర సహకా రంతో సహకారంతో వేగవంతంగా జరుగుతుంద న్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత పనులకు అనుమతి, నిధుల

### వారం - వర్జ్యం

తేది : 28-01-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
ఐ.తదియ ఉ.6.11, మఖ మ.3.52
వ.రా.12.53-2.42
దు.సా.4.33-5.18, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.10-7.50
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

### వార్తాఫలం

**మేషం:** కార్యాలయంలో అధికారుల మందలింపులు తప్పకపోవచ్చు. ఆభరణాల కొనుగోలు చేస్తారు.

**వృషభం:** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన వార్తలు వింటారు. వస్తుకొనుగోలు.

**మిథునం:** మీరు చెప్పిన పనికి ఎదుటి వారి నుండి ప్రతిస్పందన బాగుంటుంది. ధనలాభ సూచన.

**కర్కాటకం:** ప్రకటనలు, మీడియాకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి.

**సింహం:** ఇరుగుపొరుగు వారితో వివాదాలు తప్పకపోవచ్చు. కొన్ని పనులు వాయిదా వేయడం మంచిది.

**కన్య:** నిదానమే ప్రధానమన్న సూక్తిని గుర్తుంచుకోండి. పొదుపు నియమాలు పాటిస్తారు.

**తుల:** పెట్టుబడులతో శ్రమిస్తారు, కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

**వృశ్చికం:** సంతాన విద్యా విషయ వ్యవహారాల పట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు:** తల్లితరపు బంధువులకు సహాయాన్ని అందిస్తారు. ధనం ఖర్చు విషయంలో చాలా జాగ్రత్త.

**మకరం:** అనుకూలమైన వాతావరణంలో ఆనందంగా కాలం గడుపుతారు. వస్త్రలాభం.

**కుంభం:** నిస్తేజంగ భయం వేధిస్తుంది. ఆహారఖర్చులు పరిశీలించుకొంటారు.

**మీనం:** చేసిన చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపించే సన్నిహితులు అధికమవుతారు. వాహన యోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

# చారిత్రక సంపదను భవిష్యత్తు తరాలకు అందుబాటులో ఉంచుతాం: మంత్రి రోజా

## బాపు మ్యూజియంలో లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షో ప్రారంభించిన మంత్రి






బాపు మ్యూజియంలో లేజర్ షోను ప్రారంభిస్తున్న మంత్రి రోజా, బాపు మ్యూజియం

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజలకు గత చరిత్రను అత్యంత సాంకేతిక విజ్ఞానంతో వివరించే ప్రయత్నం ఏపీ ప్రభుత్వం ప్రయోగాత్మకంగా కృషి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడలు మరియు పురావస్తు ప్రదర్శన శాలల శాఖామాత్యులు శ్రీమతి ఆర్ కె రోజా. అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మ్యూజియంగా బాపూ పురావస్తు ప్రదర్శనశాల. సందర్శకులకు వారసత్వ విజ్ఞానం, చారిత్రకు అంశాలను వివరించడమే లక్ష్యం, పర్యాటకకులను ఆకర్షించేలా అంబేద్కర్ స్మృతివనం, వాపు మ్యూజియం, భవానీ ఐలాండ్, గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి రాష్ట్రంలో ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. దేశంలోనే గొప్ప వారసత్వ నిలయంగా ఆంధ్రప్రదేశ్ విరాజిల్లుతోందని. ఇందుకు విజయవాడలోని బాపు మ్యూజియమే నిదర్శనమే పర్యాటక, సాంస్కృతిక, రోజా అన్నారు. రాష్ట్ర పురవాస్తు ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో శ్రీ పింగళి వెంకయ్య గ్యాలరీ (విక్టోరియా హాల్), బాపు మ్యూజియం నందు లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్ కె రోజా మాట్లాడుతూ చరిత్ర గొప్పతనాన్ని తెలుసుకోవాలంటే కచ్చితంగా బాపు మ్యూజియానికి రావాలని అన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోన్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. అత్యంత ప్రసిద్ది చెందిన పురావతనమైన బాపు మ్యూజియాన్ని జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఘన చరిత్ర కలిగిన బాపు మ్యూజి యంలో భావితరాలకు చాలా అవసరమైన గొప్ప చరిత్రను టెక్నాలజీ ఉపయోగించి నిక్షిప్తంచేయడం జరిగిందన్నారు. విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహం, బాపు మ్యూజియం, భవా ని ఐలాండ్ వంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేశామని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ నాని మాట్లాడుతూ చారిత్రక వారసత్వ సందపకు విజయవాడ కేంద్రమన్నారు. బాపు మ్యూజియంలో లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను ప్రారంభించడం ఆనందంగా ఉందని. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో పార్యటకం మరింత అభివృద్ధి చెందుతోందని తెలిపారు. అనంతరం బాపుమ్యూజియంలో ప్రాక్, చారిత్రక గ్యాలరీ, బుద్ధ జైన్ గ్యాలరీ, హిందూ శిల్పకళా గ్యాలరీ, ఆయుధాలు కవచాలు గ్యాలరీని రోజా పరిశీలించారు. అనంతరం మహాత్మగాంధీ, పింగళి వెంకయ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన లేజర్ షో మరియు సౌండ్ అండ్ లైట్ షోను మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు దేవులపల్లి అమర్, రాష్ట్ర ప్రదర్శనశాల శాఖ కమిషనర్ వాణి మోహన్, డిప్యూటీ డైరెక్టర్లు రామసుబ్బారెడ్డి పి.సురేష్ అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్ వెంకట్రావు శ్రీ కె నరసింహానాయుడు, ఇతర పురావసునత మరియు ప్రదర్శనశాలల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపి ఎన్జీఓ పేరు ఎపి ఎన్జీఓ జీఓగా మార్పు

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త :** ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎన్జీఓ) పేరును ఏపి నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏపీఎన్జీఓ జీఓ) గా మారుస్తూ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది. గతేడాదిలో చేసిన తీర్మానం మేరకు అసోసియేషన్ పేరుమార్పునకు ప్రభుత్వానికి ప్రతిపాదన చేసింది. పేరు మార్పుతో నాన్ గెజిటెడ్ అధికారులే కాకుండా ఇకపై గెజిటెడ్ అధికారులకూ సభ్యత్వం లభించనుంది. విభాగాధిపతులు, దిగువన ఉండే కార్యాలయాల్లోని ఉద్యోగులకూ సభ్యత్వం ఇవ్వొచ్చు.

## ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** లక్కిరెడ్డి బాలిరెడ్డిఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ రెండవ సంవత్సరం చదువుతున్న రోషిని అనే విద్యార్థిని కళాశాల హాస్టల్ గదిలో ఉరి వేసుకొని మరణించింది. కళాశాలకు సెలవును ప్రకటించిన యాజమాన్యం. చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన విద్యార్థిని కళాశాల వద్దకు చేరుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థిని మృతిదేహాన్ని మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలిస్తుండగా అడ్డుకున్న విద్యార్థిని బంధువులు ఏం జరిగిందో చెప్పాలంటూ కళాశాల యాజమాన్యాన్ని ప్రశ్నించిన బంధువులు ఆత్మహత్య చేసుకుంటే వార్డెన్ పర్యవేక్షణ ఏది అంటూ ప్రశ్న విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువుల ఆందోళన దిగారు.విద్యార్థిని ఆత్మహత్య బాధ్యత వహించాలని ఆందోళనకు దిగారు,వారు ఆందోళన కొనసాగుతున్న సందర్భంలో యాజమాన్యం, పోలీసులు వారి నచ్చచెప్పే ప్రయత్నం చేసారు.ఘటనపై పోలీసు కేసు నమోదైంది.

## 31 నుంచి ఫిబ్రవరి 6 వరకు బిఇడి కౌన్సెలింగ్

**విజయవాడ,జనవరి27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఈనెల31 నుంచి ఫిబ్రవరి 6వరకు బీఈడీ కౌన్సెలింగ్‌ను చేపడుతుంది.ఈ విషయాన్ని ఉన్నత విద్యామండలి కన్వీనర్ రామ్మోహనరావు తెలిపారు. గత ఏడాది జూలై 14న బీఈడీ ప్రవేశాలకు నిర్వహించే ఎడ్‌సెట్ ఫలితాలను విడుదల చేసారు. న్యాయ,సాంకేతిక సమస్యల కారణంగా కౌన్సిలింగ్ జరుగలేదు.ఈ క్రమంలో ఆరు నెలలు గడిచినా కౌన్సిలింగ్ నిర్వహించని దశలో కళాశాలల యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. రాష్ట్ర వ్యాప్తంగా 411బీఈడీ కళాశాలలు ఉండగా, వీటిలో 34 వేలకుపైగా సీట్లున్నాయి.

## మెగా డీఎస్సీకోసం యువకుల ధర్నా

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్నా మెగా డీఎస్సీ ఎక్కడా? అంటూ విజయవాడలో నిరుద్యోగుల దీక్షను చేపట్టారు మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలంటూ విజయవడ ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగుల దీక్ష చేపట్టారు.వారు తొలుత రాఘవయ్య పార్కు నుంచి నిరసన ర్యాలీ చేసారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు, స్దానిక అలంకార్ టాకీస్ సమీపంలో ధర్నా చౌక్‌కు చేరుకు న్నారు. ఆ చౌక్ వద్ద నిరుద్యోగులు దీక్ష చేపట్టారు. డీవైఎస్ఐ ఆధ్వర్యంలో 36 గంటల నిరసన దీక్షకు పిలుపునిచ్చారు. 10 లక్షల మంది డీఎస్సీ అభ్యర్థులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లలో నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంపై మండిపడ్డారు. జగనన్నా మెగా డీఎస్సీ ఎక్కడ? అంటూ ప్రశ్నించారు.

మంత్రి బొత్స సత్యనారాయణ మాటలు ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని ధ్వజమెత్తారు.



రంపచోడవరం ఐటిడిఏ ముందు దీక్షలు చేస్తున్న వెలుగు ఉద్యోగులు

## వైయస్ఆర్ క్రాంతి పథ ఉద్యోగులు నిరవధిక సమ్మె : ఐటిడిఏ ముందు దీక్షలు

**రంపచోడవరం- రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఏ ముందు వైయస్ఆర్ క్రాంతి పథం (వెలుగు) ఉద్యోగులు చేపట్టిన దీక్షలు శనివారంకురెండో రోజు చేరింది, సెర్ప్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కారుణ్య నియామకాలను అమలు చేయాలంటూ పలు డిమాండ్లతో నిరవదిక సమ్మెను చేపట్టారు. ముందుగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరేకు వినతిపత్రం ఇచ్చారు. ప్రస్తుతం సర్వే, ఆసరా కార్యక్రమాలు ఎక్కడికక్కడేనిలిచి పోయాయి, ఈకార్యక్రమంలో వెలుగు ఏపిడి శ్రీనివాసరావు, హెచ్ఆర్ ఏపియం అపర్ణ, ఏపియంలు దుర్గాప్రసాద్, ఆదినారాయణ, అప్పారావు, సూరయ్యమ్మ, శ్యాంబాబు, లక్ష్మిసుధాకర్, జేమ్స్, ఏడు మండలాలకు చెందిన సిసిలు పాల్గొన్నారు.

## లక్ష 30ఎకరాల పైచిలుకు భూ దోపిడీకి సిద్ధమైన జగన్

### ఎమ్మెల్యే ఆనం రామ నారాయణరెడ్డి ధ్వజం



**నెల్లూరు, జనవరి, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఎకరాలపై చిలుకు భూదోపిడీకి జగన్మోహన్‌రెడ్డి సిద్ధమయ్యాడని మాజీమంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపాడు. శనివారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని వేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో రా కదలి రా బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే ఇసుక, సిలికా, మైనింగ్ క్వార్ట్జ్‌లను ఎక్కడా కనిపించకుండా తంలించేశాడని ఆనం ఆరోపించాడు. మరోవైపు చీప్ లిక్కర్ ప్రజల ప్రాణాలు తీస్తూ, సొంత బ్రాండ్లు అమ్ముకుంటూ కోట్లకు కోట్లు దోచేస్తున్నారని, అంత దోచినా ధనదాహం తీరక వైసీపీ నాయకులు, ప్రధానంగా జగన్ ఇప్పుడు భూదోపిడీకి శ్రీకారం చుట్టాడన్నాడు. 13 జిల్లాల్లో ఒకొక్క జిల్లా నుండి కనీసం 10వేల ఎకరాల ప్రభుత్వభూమిని రీసర్వేలో గుర్తించి,ల్యాండ్ పుల్లింగ్‌లో ఉంచాలని, ఆతరువాత ఆ భూమిని తాము ఇచ్చిన పేర్లపై పూర్తిహక్కులు కల్పిస్తూ బదలాయింపు పత్రాలు అందచేయాలని సీసీఎల్ఏను జగన్ ఆదేశించగా అందుకు భయపడి కొంత మంది, ఇంతపెద్ద దోపిడీని అడ్డుకోవాలని మరి కొంతమంది ఐఏఎస్‌లు, సీనియర్ అధికారులు ఆస్థానాల్లో ఉన్న అధికారులు ఆ పని తాము చేయలేమంటూ కొద్దిరోజులు సెలవుపై వెళ్ళగా, వారు తిరిగివచ్చేలోపే వారిని బదిలేచేశాడని ఆరోపించాడు. ఆయా స్థానాల్లో తనకు కొమ్ము కాచే అవినీతి అధికారులను నియమించుకుని భూదోపిడికి సిద్ధమయ్యాడన్నారు. మరికొద్ది రోజుల్లో ఈ దోపిడీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు తనవద్ద పక్కా సమాచారం ఉందన్నాడు. జగన్‌కు వంతుపాడుతున్న ఐఏఎస్ అధికారులు ఇప్పటికే రీసర్వేపేరుతో సేకరించిన భూములను తమవద్ద ఉంచుకున్నారని ఆయన వెల్లడించాడు. ఎన్నికల కమిషన్ త్వరలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసే నాలుగురోజుల ముందు జగన్ బినామీలపై పూర్తిహక్కులు కల్పించ నున్నారని రామనారాయణరెడ్డి వివరించాడు. దీనిపై మీడియా తాహాశీల్దార్లపై నిఘా ఉంచాలన్నారు. మీడియా తమవంతు సమాచారాన్ని సేకరించి, ఈ భూభాగోతాన్ని బట్టబయలు చేయకపోతే లక్ష 30వేల ఎకరాలు జగన్ దేగలా తన్నుకుపోతాడని ఆయన అన్నారు.

## ప్రధాని మోడీ పురోహితుడి వేషంలో రాజకీయ జిమ్మిక్కులు

### దేశప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు, దుగ్గరాజుపట్నం దు:ఖరాజుపట్నమైంది: మాజీమంత్రి డాక్టర్ చింతామోహన్





**తిరుపతిటౌన్,జనవరి 27ప్రభాతవార్త:** దేశప్రధాని నరేంద్రమోదీ మొదటిసారి పురోహితుడిగా మారాడని, ఇది రాజకీయజిమ్మిక్కుఅని మాజీకేంద్ర మంత్రి, మాజీఎంపి డాక్టర్ చింతామోహన్ విరుచుకుపడ్డారు. దుగ్గరాజుపట్నం నేడు దుఃఖ రాజుపట్నంగా మార్చేశారని విమర్శించారు. దానిని అడ్డుకున్నది చంద్రబాబునాయుడు అని గతాన్ని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా బిజెపి పాలకులు జిఎస్‌టితో ప్రజల్ని దోచుకుతింటున్నారని, దేశ ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, ఈ సారి ఆంధ్రతో పాటు కేంద్రంలో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని చింతామోహన్ పిలుపునిచ్చారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆదివారం తిరుపతిలో జరిగే కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్‌వైఎస్ షర్మిల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కోడికత్తి శీను అమాయకుడని, అలాంటి వ్యక్తిని జగన్ కోడికత్తి పథకంలో ఐదేళ్ళయినా నరకం చూపిస్తున్నారని మండిపడ్డారు. కోడికత్తి శీనును వెంటనే విడుదల చేయించేలా జగన్ చూడాలని, అలాగే దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల మధ్య మమేకమై, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తిరుగుతున్నామని ,కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వాలని ఎందరో నేతలు తిరుగు తున్నారని, ఇది కాంగ్రెస్‌కు పెద్దవిజయమన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లిగోపీ, పూతలపట్టుప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 'మండలి' నాపై అన్యాయంగా ప్రవర్తిస్తోంది

### సమయం ఇవ్వకుండా, వివరణ కోరకుండా చర్యలకు ఉపక్రమించడం అన్యాయం : మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య



**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపి శాసన మండలి నుంచి నాకు ఈనెల 8న నోటీసులు అందాయని, వాటిలో మీరు పారీన టమారినట్టు మీ ప్రవర్తన వల్ల తెలిసిందని, వారంరోజుల్లో వివరణ ఇవ్వాలని కోరారని, అందుకు నాలుగువారాల వ్యవధి కావాలని తాను కోరితే, వారం వ్యవధి మాత్రమే ఇచ్చారని ఎమ్మెల్సీ రామచంద్రయ్య పేర్కొన్నారు. శనివారం ఇక్కడి తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. మండలి నుంచి నాకు నోటీసులు అందినపుడు నా భార్య ఆరోగ్యం కూడా బాగోలేదన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా కచ్చితంగా నాలుగువారాల వ్యవధి కావాలని కోరానని తెలిపారు. ఈనెల 24న నా విజ్ఞప్తిని తెలియజేయగానే 25 ఉదయానికి నాకు సమాధానం వచ్చిందన్నారు. నా విషయంలో శాసన మండలి యంత్రాంగం ఎంత త్వరగా స్పందించారో చూడండి అని రామచంద్రయ్య పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాపై అమానవీయంగా, అన్యాయంగా , ఆవేశంతో చర్యలకు ఉపక్రమించటం సరైన విధానం కాదన్నారు.. వైకాపాకు రాజీనామా చేయటం నిజమేనని, పార్టీలోని అప్రజాస్వామిక విధానాలను, నియంతృత్వ పోకడలను నిరసిస్తూ రాజీనామా చేస్తున్నట్టు చెప్పానని అన్నారు. మండలి సభ్యుడిగా ఆ సభలో పలు కీలక ఘట్టాల్లో ప్రధాన భూమిక పోషించానని అన్నారు. నా వివరణ అడగకుండా చర్యలు తీసుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఏమొచ్చిందన్నారు.. నన్ను భయపెట్టే ప్రయత్నం చేయటం ఎవరివల్లా కాదన్నారు.. నియంతృత్వంగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న సిఎంకు ప్రజలే తగిన సమాధానం చెబుతున్నారని అన్నారు.

**వైకాపాకు విధేయుడిగా ఉండాలా? రాజ్యాంగానికి బద్ధుడినై ప్రవర్తించాలా?:** మండలి చైర్మన్ నా పనితీరుని ప్రశంసించిన సందర్భాలు ఉన్నాయన్నారు.. పెద్దల సభలో ఉన్నంత కాలం నిష్పక్షపాతంగా నిజాయితీగా పనిచేశానని రామచంద్రయ్య పేర్కొన్నారు. తాను వైకాపాకు విధేయుడినై ఉండాలా? రాజ్యాంగానికి బద్ధుడినై వ్యవహరించాలా? అనేది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలన్నారు. అరాచక పరిపాలన చేస్తున్న పార్టీలో కొనసాగటం ఎవరికైనా ఇష్టం ఉంటుందా? భజన బృందానికి తప్పు..అని అన్నారు. ప్రజాభిప్రాయానికి విలువ ఇవ్వని చోట మనుగడ సాగించలేమన్నారు. గత ప్రభుత్వం రాజధాని అంశంలో తీసుకున్న నిర్ణయాన్ని తిరస్కరించినందుకు, న్యాయస్థానాల ఆదేశాలు ఖాతరు చేయనందుకు ముందు సిఎం పదవికి జగన్‌రెడ్డి రాజీనామా చేయాలన్నారు.

# తిరుమల సమాచారం



## ఫిబ్రవరి 16న 'మినీ బ్రహ్మోత్సవమ్'

### రథసప్తమిన ఏడువాహనాలపై మలయప్ప

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఫిబ్రవరి 16వతేదీ రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు కటాక్షించనున్నారు. మాఘ మాసంలో సప్తమితిధి అత్యంత విశిష్టమైనది. ఆ రోజు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఉదయం సూర్యప్రభవాహనం నుండి రాత్రి చంద్రప్రభవాహనం వరకు ఏడువాహనాలపై అధిరోహించి ఊరేగుతారు. దీనికి మినీబ్రహ్మోత్సవం అని కూడా పేరు. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. ఆపదమొక్కులవాడు అనాధరక్షకుడు శ్రీవేంకటేశ్వ రస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి శ్రీదేవిభూదేవి ఉభయనాంచారులతో కలసి పలువాహనాలపై విహరిస్తారు.ఫిబ్రవరి 16వతేదీ శుక్రవారం ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభతో మొదలై వరుసగా పెద్దశేష వాహనం, చిన్నశేషవాహనం, గరుడవాహనం, చక్రస్నానం, సర్వభూపాల వాహనం, అశ్వవాహనం, చంద్రప్రభవాహనంతో ముగుస్తాయి. ఫిబ్రవరి 16వతేదీ వేడుకలకు తిరుమలను సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తారు. భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు మొదలుకానున్నాయి. రథస ప్తమి వేడుకలను వైభవంగా జరిపించేందుకు తిరు మల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమవుతున్నారు.







## అందరికీ శుభాలు కలగాలి: తిరుమలేశుని దర్శనంలో ప్రముఖులు

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, శుభాలు కలగాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులుతెలిపారు. శనివారం ఉదయం కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లలిత, సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థలూథ్రా, తమిళనటుడు అరుల్నితి, విశాఖ ఎంఎల్‌సి వంశీకృష్ణశ్రీనివాస్‌యాదవ్ కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

### తెలంగాణ ఎమ్మెల్యే ఇంద్ర కిరణ్‌రెడ్డి

**తిరుమల,జనవరి 27ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అందరికీ మంచి జరగాలని కోరుతూ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలంగాణా మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంద్రకిరణ్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలు అమలుచేసిందని, ప్రజలు కూడా లబ్ధిపొందారన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎస్వీబిసి ట్రస్టుకు విరాళం

**తిరుమల,జనవరి 27, పభాత వార్తప్రతినిధి:** టిటిడి నిర్వహి స్తున్న పలు ట్రస్టులలో ఎస్వీబిసి ట్రస్టుకు దాత విరాళ మిచ్చారు. శనివారం అమెరికా కు చెందిన ప్రవాసభారతీయుడు చంద్రశేఖర్ 10లక్షలు రూపాయలు చెక్కును టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

**MUNICIPAL CORPORATION: TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the Work | No of Works | ECV Amount in Rupees in Crores |
|---|---|---|---|
| IFB No: Recall & 507 to 525 /GEN/23-24/To, Date: 01-2024 | Replacement of 1200mm dia damaged out fall from Industrial Estate to Sewerage Treatment Plant, Street Scaping, Supply and Fixing of 170 HP Submersible Pump Sets and Starters, Development of 100ft Road, Greenary Providing Cement Concrete Ramp and Construction of Compound wall, Laying of UDS and CC Road, Providing thermo plastic painting & Special repairs to flash mixer ad Alum tank agitator motors | 30 Works | 1007.04 |
| Total | | 30 Works | 1007.04 |

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-Procurement market place: https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Municipal Corporation, Tirupati

CSB బ్యాంక్
విశ్వసనీయ వారసత్వం మేధా భవిష్యత్

బ్యాంక్ యొక్క లాకర్ ఖాతాదారులు క్రింద వివరణల వారికి నోటీస్‌లు జారీ చేసినప్పటికీ లాకర్ అద్దెను చెల్లించలేదు. ఈ ప్రకటన మూలముగా తెలియజేయునది ఏమనగా ఖాతాదారులు తక్షణమే శాఖను సంప్రదించవలెను. మరియు ఈ ప్రకటన ప్రచురణ యొక్క 90 రోజులలోగా లాకర్ అద్దె బకాయిలను చెల్లించవలెను. వారు విఫలమైతే ఎటువంటి తదుపరి ఇంటిమేషన్/నోటీస్ లేకుండానే లాకర్‌ను పగులగొట్టి తెరిచే చర్య చేపట్టడం మరియు లాకర్ లోపల ఉన్న వస్తువులతో డీల్ చేయడానికి ఉపక్రమిస్తుంది. లాకర్ ఒప్పంద నియమ నిబంధనల ప్రకారం ఖాతాదారు/(లు) ఆపై సంభవించే అన్ని ఖర్చులు మరియు పరిణామాలను తామే జవాబుదారీగా బాధ్యతగా చెల్లించవలసి ఉంటుంది.

| క్ర.సం. | శాఖ | లాకర్ సం. | ఖాతాదారుని పేరు | లాకర్ అద్దె బకాయిలు |
|---|---|---|---|---|
| 1 | విశాఖపట్నం | 14 | అనంత రామన్ K | 17500 |

ప్రదేశం: విశాఖపట్నం
తేది : 28.01.2024
CSB బ్యాంక్

## కొనసాగుతున్న స్వచ్ఛతా పఖ్వాడా

మాధవధార, జనవరి 27, ప్రభాతవార్త

31 వరకు కొనసాగుతున్న స్వచ్ఛతా పఖ్వాడా విశాఖపట్నం ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం పక్షం రోజులలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 26న ప్రాంతీయ పాస్‌పోర్ట్‌లో జెండా ఎగురవేత కార్యక్రమం తర్వాత 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆఫీస్ విశాఖపట్నం ప్రాంగణం, సిబ్బంది ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి నేతృత్వంలో పాస్‌పోర్ట్ కార్యాలయ సభ్యులు, విశ్వాంజలి ఎం.గైక్వాడ్, స్వచ్ఛత అవగాహన ప్రచారం నిర్వహించారు. మర్రిపాలెం నివాసం, మర్రిపాలెం రైతుబజార్ ప్రాంతంలో గురించి నినాదాలు ఇంట్లో, నగరంలో స్వచ్ఛత ఆవశ్యకతను పెంచడం జరిగిందని సాధారణ ప్రజలకు స్వచ్ఛత కార్యకలాపాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పండని కిక్కిరిసిన అనేక మంది సమక్షంలో ఈ కార్యక్రమం మంచి ప్రచారాన్ని ఆకర్షించింది.

## ఎయిర్పోర్టు జోన్ సీఐగా చక్రధరరావు బాధ్యతలు స్వీకరణ

మాధవధార, జనవరి 27, ప్రభాతవార్త



ఎయిర్పోర్టు జోన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వి.చక్రధరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు ఇక్కడ పని చేసిన బిఎండి ప్రసాద్‌రావు నుంచి బాధ్యతలు స్వీక రించారు. 2009 బ్యాచ్ చెందిన చక్రధరరావు ఎస్ఐగా ముంచింగిపుట్టు, విశాఖ రూరల్, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో ఎక్కువ కాలం పనిచేశారు. నాలుగు నెలల కిందట సీఐగా పదోన్నతి పొంది విశాఖ సిటీ తూర్పు నేర పరిశోధన విభాగంలో విధులు నిర్వ హించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఎయిర్పోర్టు జోన్ సీఐగా పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ అయ్యర్ నియమించారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలు చేపడితే సహించేది లేదని హెచ్చరించారు. సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు సిబ్బంది అభినందనలు తెలిపారు.

## రక్తదాన శిబిరం




పీఎం పాలెం, జనవరి 27, ప్రభాతవార్త

రిపబ్లిక్ డే సందర్భంగా విశాఖపట్నం వన్‌టౌన్ ఏరియాలో ఎంవిడి యం ప్రైమరీ స్కూలులో రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ పెరల్ సిటీ బ్లడ్ బ్యాంక్, రోటరీ బ్లడ్ బ్యాంక్ రోటరీ క్లబ్ ఆఫ్ గీతం సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరమునకు వచ్చిన ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్ బాబు రక్తదానము ప్రాణదానంతో సమానమని ఆరోగ్యంగా ఉన్న యువతులు యువకులు వారి వారి ఆరోగ్య స్థితిని బట్టి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని చెప్పారు. ఇందులో రోటరీ వ క్లబ్ ఆఫ్ఫ పెరల్ విశాఖపట్నం ప్రెసిడెంట్ రతన్ కిషోర్ చౌహన్, సెక్రెటరీ శ్రీనిక్ జైన్ రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ రాజు అశోక్, భాను, గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.

## వాసవ్వ మహిళ మండలి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పీఎం పాలెం, జనవరి 27, ప్రభాతవార్త



వాసవ్వ మహిళ మండలి ఆధ్వర్యంలో చిన్న గదిలి మండలం, వాంబే కొలనీ, సునీల్ శర్మ కాలనీలో గల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా గణ తంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా 568 మంది పిల్లలతో జెండా వందన కార్యక్ర మం నిర్వహించారు. అందులో భాగంగా 10 తర గతి పిల్లలకు నిరంతర సమగ్ర మూల్యాంకనం, నూతన ప్రశ్నా పత్రాల ఆధారంగా విషయ విశ్లేషణ చేశారు. పిల్లలకు తెలుగు మీడియం పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని మంచి భవిష్యత్తు కలిగి ఉండాలని ఆశీర్వదించారు.వాసవ్వ మహిళ మండలి సిబ్బంది కే.వి.పార్వతి, ఎస్.రాశి, ప్రధాన ఉపాధ్యాయుని, గీతదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సహాయకురాలు పోస్టులు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

హుకుంపేట, జనవరి 27, ప్రభాతవార్త



మండల కేంద్రం పరిధిలో కోట్నపల్లి పంచాయితీ మారెల గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, పాతకోట పంచాయితీ పి.బొడ్డపుటు గ్రామంలో మినీ అంగన్వాడి కార్యకర్త, తాడేపుట్టు పంచాయితీ యు.నిమ్మలపాడు గ్రామం లో మినీ అంగన్వాడి కార్యకర్త, కొంతేలి పంచాయితీ జీకేఎం పుట్టు గ్రామంలో అంగన్వాడి సహాయకురాలు పోస్టులు భర్తీకి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో బాలచంద్రమణి దేవి శనివారం ఆమె తమ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పోస్టుకు దరఖాస్తు చేసే అభ్య ర్థులు ఆ గ్రామానికి కోడలు అయ్యి స్థానికంగా నివాసం కలిగి ఉండాలని కనీసం 10వతరగతి ఉత్తీర్ణులై 25 నుండి 35సం.ల వరకు వయస్సు కలిగి ఉండాలన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్, ఆధార్, కులధ్రువీకరణ జెరాక్స్ పత్రాలతో దరఖాస్తులను ఈనెల 26వ తేదీ నుండి ఫిబ్రవరి 10/2024 వరకు సాయంత్రం 5గంటలలోగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయానికి అందజేయాలని మరిన్ని వివరాలకు ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

## డిమాండ్ల సాధనకై సమ్మె బాట పట్టిన సెర్ప్ ఉద్యోగులు

### విధులు బహిష్కరించి ఏపిఎం దేవమంగాకు సమ్మె నోటీసు అందజేత

ముంచింగిపుట్టు, జనవరి 27, ప్రభాతవార్త



న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)వెలుగు ఉద్యో గులు సమ్మె బాట పట్టారు. ఇందులో భాగంగా సెర్ప్ ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మండలంలో పని చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు శనివారం నుండి విధులు బహిష్కరిస్తూ వెలుగు ఏపిఎం దేవమంగాకు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం సెర్ప్ ఉద్యో గుల ఆర్. జగదాంబ, వి.నాగరాజు మాట్లాడుతూ గత 23 ఏళ్లుగా సెర్ప్‌లో ఉద్యోగులుగా పని చేస్తున్నా మని, డ్వాక్రా గ్రూపుల ఏర్పాటు,మోనిటరింగ్ చేయడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల్లో భాగంగా వైఎస్సార్ ఆసరా, చేయుత, నాడు-నేడు, సున్నా వడ్డీ, జగనన్న తోడు, జగనన్న హౌసింగ్ కోలనీల నిర్మాణం వంటి పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. తమ న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 35రో.గా పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి నప్పటికిని ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఇప్పటికైనా సెర్ప్ ఉద్యోగుల పేస్కేల్ అమలు చేసి సర్వీస్ రెగ్యులర్ చేయాలి, సర్వీస్ క్రమబద్ధీకరించాలని,ప్రస్తుతం ఉన్న ఈపీఎఫ్ సీలింగ్ విధానాన్ని తొలగించి మూలవేతనంపై నూరుశాతం ఈపీఎఫ్ అమలు చేయాలని అన్నారు. ఎంఎస్‌సీలకు హెచ్ఆర్ పాలసీ అమలుచేసి వేతనాలు పెంచాలని, ఎల్-2, ఎల్-3, ఎల్-4తో కలిపి అన్ని కేడర్లకు ఉద్యోగ ఉన్నతులు, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, సెర్ప్ హెచ్ఆర్ పాలసీ ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తింపజేసి అర్హులకు ఉద్యోగ ఉన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులు జి.బాలరాజు, బి.దామోదర్, కె.మత్యలింగం, ఆర్.దేవమ్మ, జి.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలి వెళ్లిన వైఎస్సార్సీపీ శ్రేణులు



ముంచంగిపుట్టు, జనవరి 27, ప్రభాతవార్త

విశాఖ భీమిలిలో జరిగే 2024 ఎన్నికల శంఖా రావానికి మండలంలోని 23 పంచాయితీల వైఎస్ ఆర్సిపి ముఖ్యనేతలు, కార్యకర్తలు, అభి మానులు భారీగా తరలి వెళ్లారు. శనివారం వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జునరావు, ఎంపీపీ అరిసెల సీతమ్మలు బస్సు వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. మండలం నుండి రెండు వందల మంది పార్టీ ముఖ్య నేతలు సర్పంచులు, ఎంపీటీసీలు వార్డు మెంబర్లు భారీగా భీమిలిలో జరిగే బహిరంగ సభకు తరలి వెళ్లారు. వారంతా జై జగన్ మళ్లీ జగనన్న గర్జు ముఖ్యమంత్రి చేయాలంటే 175 సీట్లు సాధిస్తాం అంటూ పలు నినాదాలు చేశారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, జనవరి27, ప్రభాతవార్త



రక్తదానం ప్రాణ దానంతో సమానమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఐటిడిఏ పిఒ వి.అభిషేక్‌తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయంలో ఉన్న వారి ప్రాణాలను కాపాడ డానికి దానం చేసిన రక్తం ఉపయోగ పడుతుం దన్నారు. రక్తదానంపై ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. జిల్లాకు రక్త నిల్వలు అవసరమని చెప్పారు. రక్తదానం చేసిన ఐటిడిఏ పిఒ అభిషేక్ ఐటిడిఏ పిఒ, వి.అభిషేక్ ఇండియన్ రెడ్ క్రాస్‌కు మూడవసారి రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేకరించిన రక్తాన్ని బ్లడ్ బ్యాంకులో నిల్వ చేసి ఆపదలో ఉన్న వారికి రక్తం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మనం రక్తదానం చేయడం వలన మనం ఆపదలో ఉన్నప్పుడు మరొకరు దానం చేస్తారని అన్నారు. రక్తదానం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని కోరారు. పన్నెండు మంది డిగ్రీ కళాశాల విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసారని అన్నారు. రక్తదాన శిబిరంలో 13 యూనిట్ల రక్తాన్ని సేకరించారని చెప్పారు. మండల కేంద్రాలు, సచివాలయాల పరిధిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని రెడ్ క్రాస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ డి.ఆర్.ఓ. 2.2.2, ఎన్ డి పి.మురళి, తాహశీల్దార్ చిన్ని కృష్ణ, డా.రాజీవ్, రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ లోహితాస్, సభ్యులు పి.సూర్యారావు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి జి.గౌరీ శంకరరావు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా ఎలక్ట్రిషన్ డే



పాడేరు,జనవరి27,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ఘనంగా ఎలక్ట్రిషన్ డే నిర్వహించారు. ఈరోజు అనగా జనవరి 27, 1880 సంవత్సరమున థామస్ హల్వా ఎడిసన్ అను శాస్త్రవేత్త పరిజ్ఞానంతో ఈనాడు రాత్రిపూట వెలుతురు ప్రసాదించేలా బల్బును కనుగొనడం రోజు కావున వారి స్మృతిని కాంక్షిస్తూ ఎలక్ట్రికల్ వర్క్ చేయువారు ఈ దినమున ఎలక్ట్రిషన్‌డేగా పరిగణించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాకుండా తమిళనాడు కేరళ తెలంగాణ కర్ణాటక వంటి రాష్ట్రాలలో కూడా ఎలక్ట్రిషన్ డే జెండా ఆవిష్కరణను జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు జిల్లా ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, నూతన జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అనీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి దామోదరం, పాడేరు శ్రీ మోద ఉమా నీలకంఠేశ్వర అధ్యక్షులు పొట్నూరి బబ్లు, అల్లూరి జిల్లా కోశాధికారి మట్టం స్వామి నాయుడు, అయ్యల నరేంద్ర, సరమండ వరప్రసాద్, కిల్లు హరిబాబు, గోకాడ కృష్ణారావు, బంగురు ప్రకాష్ రావు, సరమండ త్రినాధరావు, ఎస్‌కే కుమార్, ఒలిబిరి సతీష్, రాంబాబు, జర్సింగి కృష్ణారావు, యశోద, టి.సత్తిబాబు, బయ్యవరపు నగేష్ మొదలకు సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు పాడేరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

## ఒక శాతం లేబర్ సెస్ వెల్ఫేర్ బోర్డ్‌కు జమ చేయండి

### ఇంజినీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశం

పాడేరు,జనవరి27,ప్రభాతవార్త



ప్రభుత్వ, ప్రైవేట్ భవన నిర్మాణ యజమానుల నుంచి సెస్ విధిగా వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో భవన, ఇతర నిర్మాణాల కార్మికుల సంక్షేమ సెస్ వసూలుపై సంబంధిత అధికారులతో బోర్డ్ సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణాలు చేపట్టే యజమానులు మార్కెట్ విలువ ప్రకారం ఒక్క శాతం సెస్‌ను విధిగా చెల్లించాలని స్పష్టం చేశారు. కార్మికశాఖకు ఆన్లైన్ ద్వారా గానీ, చలానా రూపంలో గానీ చెల్లించేందుకు అవకాశం ఉందన్నారు. కార్మికశాఖ అధికారులు ఈ విషయాన్ని భవన నిర్మాణాలు ప్రారంభించే సమయంలోనే యజమానులకు అవగాహనా కల్పించి సెస్ ను వసూలు చేయాలని సూచించారు. వసూలు చేసిన సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు జమ చేయాలని ఇంజినీరింగ్ అధికాఉలను, ఎంపిడిఓలను కార్మిక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పరంగావివిధ ఇంజినీరింగ్ శాఖలు వసూలు చేసిన సెస్ గూర్చి ఆరా తీసారు. వారి వద్ద పెండింగ్ లో ఉన్న ఒక శాతం సెస్ వెంటనే కార్మిక సంక్షేమ బోర్డు కు చెల్లించమని కోరుతూ, స్మబందిత ఇ.ఇ.లకు లేఖలు రాయాలని కార్మిక శాఖ అధికారులకు ఆదేశించారు. విశాఖపట్నం కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎం.సునీత మాట్లాడుతూ పనులు చేస్తున్న శాఖలు ప్రతి నెలా కార్మిక శాఖకు నివేదికలు అందజేయాలన్నారు. 2014 జూన్ 2 నుంచి శాఖలు నివేదికలు అందజేయాలని తద్వారా వాటి సమన్వీకరణ చేయడం జరుగుతు0దని అన్నారు. కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, కమిషనర్ పి.సుజాత, సహాయ కార్మిక అధికారి పి.సూర్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ కొండయ్య పడాల్, డివిజినల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి, మండలాల నుండి ఎంపిడిఓలు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన ధరకే రిఫిల్ సిలిండర్ : జేసి కార్తిక్

పాడేరు,జనవరి27,ప్రభాతవార్త



గృహావసరములకు వంట గ్యాస్ సరఫరా చేయు ఎల్పీజీ డీలర్లు అందరూ ప్రభుత్వం నిర్ధేశించిన ధరకు మాత్రమే గ్యాస్ రీఫిల్ (సిలిండర్) సరఫరా చేయాలని, బిల్లులో సూచించిన ధర కంటే ఎక్కువ డబ్బు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని సంయుక్త కలెక్టర్ కె.కార్తీక్ హెచ్చరించారు. ఇటీవల కాలములో కొంతమంది వినియోగదారుల నుంచి ఈ మేరకు ఫిర్యాదులు అందినట్లు ఆయన తెలిపారు. వంటకు ఉపయోగించే 14.2 కేజీల గ్యాస్ సిలిండర్‌కు బిల్లులో ఉన్న మొత్తం కంటే అధికముగా వినియోగదారుడు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. కొందరు గ్యాస్ డెలివరి బాయ్స్, గ్యాస్ ఏజెన్సీ యజమానులు వారి గోడౌన్ నుండి డెలివరి పాయింట్ దూరంగా ఉన్నందున ట్రాన్స్ పోర్టు చార్జీల క్రింద గ్యాస్ సిలిండర్‌కు బిల్లులో ఉన్న మొత్తం కంటే అధికముగా వినియోగదారులు చెల్లించమని కోరుచూ వినియోగదారుల నుండి బిల్లుపై వున్న మొత్తము కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అలా చేయడం చట్ట రీత్యా నేరమని జేసి వివరించారు. అటువంటి గ్యాస్ డీలర్లపై చట్ట పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జిల్లాలోని గ్యాస్ వినియోగదారులు బిల్లుపై వున్న గ్యాస్ ధర మాత్రమే చెల్లించాలని సూచించారు. ఎటువంటి అదనపు రవాణా ఛార్జీలు చెల్లించవలసిన అవసరం లేదని, ఎవరైనా అధిక మొత్తము డిమాండ్ చేసిన యెడల వినియోగదారులు సంబంధిత అధికారులకు గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా 18002333555 నెంబరుకు గానీ ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అదేవిధముగా గ్యాస్ సిలిండర్‌లోని గ్యాస్ బరువుపై అనుమానం ఉంటే డెలివరి బోయ్ వద్ద వున్న తూకం పరికరం ద్వారా సరి చూసుకునే సదుపాయము కూడా వినియోగదారునికి వుందన్నారు. సిలిండర్‌కు వున్న సీలు పై అనుమానము ఉంటే వినియోగదారుని సమక్షములో సీలు తీసి చూపించవలసిన బాధ్యత డెలివరి బోయ్‌కు ఉందని వినియోగదారులు గుర్తించాలన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి గ్యాస్ పంపిణీపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా బాధ్యత వహించాలని ఆదేశించారు.

## రీజనల్ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రశాంత్ కుమార్

పాడేరు,జనవరి27,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీ డాప్ సంయుక్త ఆధ్వర్యంలో విజయనగరంలో గల సీతం ఇంజినీరింగ్ కాలేజ్ నందు ఈనెల 31న (బుధవారం) ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు రీజినల్ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రీజినల్ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మా, రిటైల్, మెడికల్, ఆటోమొబైల్, ఇతర రంగాలకు చెందిన 84 కంపెనీలు పాల్గొంటాయన్నారు. జిల్లాలోని 18 నుండి 35సం.ల మధ్య గల పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు 31 వ తేదీన నేరుగా ఇంటర్వ్యూకు పాన్ కార్డు, ఆధార్ కార్డు అర్హత సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు రూ.10వేల నుండి 30వేల వరకు జీతం ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.

## ఆర్థిక అక్షరాస్యత సేవలో రాజేష్‌కు గుర్తింపు



అరకులోయ, జనవరి 27, ప్రభాతవార్త

ఆర్థిక అక్షరాస్యతలో అత్యుత్తమ సేవలు అందించిన మతే రాజేష్‌కు గుర్తింపు లభించింది. దీనిలో భాగంగా ఇటీవల జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌చే ఆర్థిక అక్షారాస్యతలో అత్యుత్తమ సేవలు అందించినందుకు ప్రశంసా పత్రమును రాజేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా, డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్‌లో 21 జిల్లాల్లో, తెలంగాణలో 6 జిల్లాల్లో 101 ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను నడుపుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఉమ్మడి విశాఖ జిల్లాల్లో 7 ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా 81,277 మందికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించామన్నారు. కేవలం అవగాహన కల్పించడమే కాకుండా సామాజిక భద్రతా పథకాలపై ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథకము ,ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, ఈ – శ్రమ్ కార్డులు, అభ ఆరోగ్య కార్డులు వంటి ప్రయోజనాలను పేద ప్రజలకు కల్పించడమైనదన్నారు. అలాగే బ్యాంకింగ్ ఆప్స్, క్యూ ఆర్ కోడ్ వాటి పై ప్రత్యేకమైన అవగాహన కల్పించి ప్రజలను నగదు రహిత లావాదేవీల వైపు నడిపిస్తున్నామన్నారు. బ్యాంకింగ్ రుణాలు, బీమా పథకాలు, డిపాజిట్ బ్యాంకింగ్ పథకాలు సద్వినియోగం చేసుకునేటట్లు ప్రోత్సహించామన్నారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా యూనియన్ బ్యాంకు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ద్వారా జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## నక్కపల్లి మండలంలో ఉత్తమ సేవలందించిన వారికి పురస్కారాలు

నక్కపల్లి/పాయకరావుపేట, జనవరి 27, ప్రభాతవార్త



విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన నక్కపల్లి, పాయకరావుపేటకు చెందిన పలువురు అధికారులకు పోలీస్ సిబ్బందికి ఉత్తమ పరిష్కారాలు దక్కాయి. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. ఉత్తమ ప్రశంసలు అందుకున్న పాయకరావుపేట సిఐ ఎస్ అప్పలరాజు, నక్కపల్లి ఎస్సై ఏ.విభీషణ రావు, వేంపాడు పంచాయతీ కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు, కాగిత కార్యదర్శి నరసింహరాజు, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ రత్నకుమారి, నక్కపల్లి మహిళా కానిస్టేబుల్ కవిత (నేషనల్ సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ జాతీయస్థాయికి ఎంపికైన సందర్భంగా) జెడ్పీహెచ్ఎస్ నక్కపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు సుమబిందు, విద్యార్థి జయవర్ధన్ లతోపాటు నియోజకవర్గానికి చెందిన నామవరం పంచాయతీ కార్యదర్శులతో పాటు పలువురికి ప్రశంసలు అందుకున్నారు. మొత్తం ప్రశంసలందుకున్న వారిని ఆయా ప్రజాప్రతినిధులు సమంత అధికారులు అభినందించారు.

## ఆడుదాం ఆంధ్ర ద్వారా క్రీడలకు పెద్దపీట

### పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ -ఎన్టిపిసి సహకారంతో రూ.2 కోట్లతో రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం ఆధునీకరణ పనులు

అనకాపల్లి, జనవరి 27, ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడలకు పెద్ద పీట వేశారని పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. శనివారం అనకాపల్లిలో రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం ఆధునీకరణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఎన్టిపిసి (సింహాద్రి) రూ.2 కోట్ల సీఎస్సార్ ఫండ్స్‌తో స్టేడియంలో మరిన్ని ఆధునిక సదుపాయాలు కలుగచేస్తారని చెప్పారు. వ్యాయామం, క్రీడలతో ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. రాష్ట్రంలో యువతకు క్రీడా నైపుణ్యంతో పాటు ఆరోగ్యం మెరుగుపడేందుకు ఆడుదాం ఆంధ్ర ఎంతో ఉపయోగపడిందన్నారు. ఇండోర్ స్టేడియంలో కల్పిస్తున్న సౌకర్యాలు ఉపయోగించుకుంటూ క్రీడలలో అనకాపల్లికి జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి ఎంపీ డా.బి.వి.సత్యవతి, జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ చైర్మన్ డి.దిలీప్ కుమార్, ఎన్టిపిసి ప్రాజెక్ట్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా, అనకాపల్లి ఆర్డీవో ఏ చిన్నికృష్ణ, జీవీఎంసీ జెడ్‌సి వెంకటరమణ స్థానిక కార్పొరేటర్ నీలిమ, సంస్థ ఏజీఎంలు బి.బి.పాత్రా డాక్టర్ వి.జయం హెచ్‌ఆర్ మేనేజర్ కే ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చు : డా.లీల దిగుమర్తి



నక్కపల్లి, జనవరి 27,ప్రభాతవార్త

హెచ్.పి.వి.(హ్యూమన్ పాపిలోమ వైరస్) వల్ల స్త్రీలలో వచ్చే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారం (సర్విక్స్)కి వచ్చే క్యాన్సర్‌ని ముందుగా స్క్రీనింగ్ చేసి నివారించవచ్చని ప్రముఖ గర్భాశయ, క్యాన్సర్ విభాగ నిపుణులు డా.లీల దిగుమర్తి అన్నారు. అమెరికాలోని బోస్టన్‌కు చెందిన మానవసేవ అనే స్వచ్ఛంద సంస్థ, హైద్రాబాద్‌లోని ఈ.సి.కె.అభివృద్ధి సంస్థ భాగస్వామ్యం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ఉన్నత పాఠశాలలలో చదువుచున్న 9 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు హెచ్.పి.వి.(హ్యూమన్ పాపిలోమ వైరస్) వల్ల వస్తున్న క్యాన్సర్‌ని నివారించుటకు గాను టీకాలు వేసే కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేంపాడులో ప్రధానోపాధ్యాయులు, డి.నరసింగరావు ఆధ్వర్యంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు సహకారంతో తల్లిదండ్రు లకు, విద్యార్థులకు హెచ్.పి.వి వైరస్, వ్యాక్సినేషన్ ద్వారా నివారణ ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డా.లీల దిగుమర్తి ఈ వైరస్ వల్ల స్త్రీలకు వచ్చే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను ముందస్తుగా స్క్రీనింగ్ పరీక్షల ద్వారా నివారించ వచ్చుని తల్లిదండ్రులకు అవగాహన కలిగించారు. దీనికిగాను విద్యార్థుల తల్లులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని, విద్యార్థులకు మానవసేవ సంస్థ ద్వారా ఉచితంగా రెండు డోసుల వ్యాక్సిన్ ఇవ్వబడునని అన్నారు. ఈ వ్యాక్సిన్‌కు ఎటువంటి ఇతర ప్రభావాలు ఉండవని నిర్భయంగా 2 డోసుల వ్యాక్సిన్ తీలుకోవచ్చునని అన్నారు. మానవసేవ సంస్థ వ్యవస్థాపకుడు శాస్త్రి ద్వివేదుల మాట్లాడుచు, రొమ్ము క్యాన్సర్‌తో బాధపడిన తన భార్య లక్ష్మీ ఈ సంస్థను స్థాపించి ఈ సంస్థ ద్వారా మానవసేవ చేయుటకు ప్రేరణ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే మహిళలకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉండక, అవగాహన లేక చాలామంది క్యాన్సర్ బారిన పడుచున్నారని, అందుకే వీరిని లక్ష్యంగా చేసుకొని సంస్థ ద్వారా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.10 లక్షల వ్యయంతో పెదరామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు, రూ.25లక్షల వ్యయంతో వేంపాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ కార్యక్రమంను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి ద్వివేదుల, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## పెన్షన్ ఇప్పించండి... మహాప్రభు...

### కన్నీరు పెట్టుకున్న వృద్ధ మహిళ....



నక్కపల్లి, జనవరి 27, ప్రభాతవార్త

ఆమెవయసు(92)సం.లు అయినప్పటికీ ప్రభుత్వం అవ్వ తాతలకు చెప్పిన సొమ్ము ఆమె అర్హురాలైనప్పటికీ పింఛన్ సొమ్ము రాకపోవడంతో పింఛను పించను మహా ప్రభావంతో స్థానిక విలేకరులు ఎదుట ఆ వృద్ధ మహిళ కన్నీరు పెట్టుకున్నారు. నక్కపల్లి పట్టణంలోని పెద్ద బోధిగలను రహదారి మార్గంలో ఉన్న మామిడి అప్పల నరసమ్మకి(92) సంవత్సరాలైనా పెంచిన మంజూరు కాకపోవడంతో పిల్లల దగ్గర ఉంటూ తన జీవితాన్ని కొనసాగిస్తున్నారు. అందరికీ పింఛన్ వచ్చినప్పుడు అర్హురాలైన తనకు పింఛన్ రాకపోవడం అన్యాయ మని అర్హురాలుగా గుర్తించి జిల్లా కలెక్టర్ పరిశీలించి పింఛన్ మంజూరు చేయాలని కోరారు.

## 'సిద్ధం' సభకు తరలి వెళ్ళిన పేట నాయకులు...

నక్కపల్లి, జనవరి 27, ప్రభాతవార్త



భీమిలిలో జరిగే సిద్ధం సభకు పాయకరావ ుపేట నియోజకవర్గ నుంచి శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు పాయకరావుపేట నియోజ కవర్గం సమన్వయకర్త, రాజాం శాసనసభ్యు లు కంబాల జోగులు నాయకత్వంలో పార్టీ ముఖ్య నాయకులు, ఎంపీపీలు జడ్పీటీసీలు, సర్పంచులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు, వివిధ విభాగాలకు చెందిన పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు పెద్దఎత్తున ఈ సభకు వెళ్లారు. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి బయలుదేరిన వాహనాలకు ఎస్.రాయవరం మండలం అడ్డు రోడ్డు జంక్షన్ వద్ద పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త కంబాల జోగులు జండా ఊపి ప్రారంభించారు. జోగులతోపాటు రాష్ట్ర పార్టీ నాయకులు కార్పొరేషన్, డైరెక్టర్లు వీసం రామ కృష్ణ, చిక్కాల రామారావు, దగ్గుపల్లి సాయి, ఇస్సరపు తాతారావు, ఏనుగుపల్లి రత్నం, గోసల కాసులమ్మ, వీసం నానాజీ, చౌడిపల్లి శ్రీను, యలమంచిలి తాతబాబు, సురకాసుల గోవిందు, పోతంశెట్టి రాజేష్, కొప్పిశెట్టి హరిబాబు, లోడగల చంద్రరావు జనప రెడ్డి శేషారత్నం, శ్రీరామచంద్రరాజు, అయినంపూడి సురేష్ రాజు వీసం రాజు, ఎల్లేటి సత్యనారాయణ, గౌడుగుల బంగార్రాజు, గొర్ల బాబురావు, అల్లు రమణ, గొర్ల నరసింహమూర్తి, పల్ల చిన్నబ్బాయి, కిల్లాడ కృష్ణ, ఎరుపల్లి ముసలయ్య, ఎరుపల్లి నగేష్, గొర్ల నాగ అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## 'సిద్ధం' సభకు తరలి వెళ్ళిన వైసీపీ శ్రేణులు




చోడవరం, జనవరి 27, ప్రభాతవార్త

లీడర్... సంగివలసలో నిర్వహిస్తున్న 'సిద్ధం' మహాసభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి, పట్టణంలోని పలు వీధులు నుండి వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు. శనివారం ఉదయం అన్ని గ్రామాల నుండి బస్సులు, వ్యాన్‌లు, వివిధ వాహనాల్లో బయలుదేరారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పిలుపు మేరకు స్వచ్ఛందంగా సిద్ధం మహాసభకు తరలి వెళ్ళారు. గోవాడ గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యేదువాక సత్యారావు ఆధ్వర్యంలో బయలుదేరారు. భోగాపురం, వెంకన్నపాలెం, అంభేరుపురం, గంధవరం, శ్రీరామపట్నం, గౌరీపట్నం, తదితర గ్రామాల్లో కార్యకర్తలు బయలుదేరారు. పట్టణంలో సర్పంచ్ బండి శ్రీనివాసరావు, ఓరుగంటి నెహ్రూ, పుల్లేటి వెంకటరావు, తదితరుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

## ముఖ్యమంత్రి సమావేశానికి భారీగా తరలిన వైసీపీ శ్రేణులు



గొలుగొండ, జనవరి 27, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభ వేదిక సమావేశానికి మండలం నుండి పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. 20 గ్రామ సచివాలయాల పరిధిలో పది బస్సులను ఏర్పాటు చేసి కార్యకర్తలను తరలించారు. ఎన్నికల ప్రచార భేరి సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపు సిద్ధమ అన్న మాటకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతిస్పందనగా తరలివెళ్లారు. 27 గ్రామపంచాయితీ నుండి వైసిపి సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జెడ్పిటిసి స్వర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ మణి కుమారి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత, యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ కొల్లి సత్యనారాయణ, శెట్టి బలిజి కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలను సమీకరించి తరలించుకు వెళ్లారు.



విశాఖ సమీపంలో భీమిలి వద్ద జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొనే సిద్ధం సభకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మతో పాటువలువురు పార్టీ నాయకులు తరలి వెళ్లిన దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

### బంగ్లావలస ఆదివాసులపై ఎయిర్ గన్‌తో కాల్పులకు తెగబడుతున్న
## కార్తీక్ రాజాకిరణ్, సంజీవ్ ప్రసాద్‌లపై కఠిన చర్యలు తీసుకోండి
### జాతీయ ఎస్టి కమిషన్, జాతీయ మానవహక్కుల కమీషన్‌లకు ఫిర్యాదు చేస్తాం



పాడేరు,జనవరి27,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం సుంకరమెట్ట గ్రామపంచాయితీ బంగ్లావలస గ్రామానికి చెందిన కొండదొర, నూకదొర తెగ ఆదివాసులను కార్తీక్ రాజాకిరణ్, సంజీవ్ ప్రసాద్ ఇతర కుటుంబ సభ్యుల నుండి రక్షణ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటి ఎఎస్సార్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ని కోరింది. శనివారం కలెక్టర్ సుమిత్ కుమార్‌కి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆదివాసి జెఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొట్టడం రాజబాబు, ఆదివాసీ నూకదొర సంక్షేమ సంఘం అధ్యక్షులు గెమ్మెలి బాలకృష్ణ మాట్లాడుతూ రాజాకిరణ్ కుటుంబ సభ్యులు బంగ్లావలస ఆదివాసులపై చేస్తున్నదౌర్జన్యాలపై నిజనిర్ధారణ నివేదికను అందించారు. తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి.అభిషేక్‌ని విచారణకు ఆదేశించారని జెఏసి బృందం పేర్కొంది. రాజాకిరణ్ కుటుంబ సభ్యులు ఇప్పటికే దౌర్జన్యముగా దాడులు చేసి అడిఓవాసులు నిర్మించుకున్న రెండు (2) నివాస గృహాలు (కొర్ర బిమ్లా, కొర్ర లక్ష్మి) బలవంతంగా స్వధీనపరుకుని అద్దెకు ఇచ్చుకుంటున్నారని, పలు నివాస గృహాలను తక్షణమే కాళీ చేయుటకు ఒత్తిడి చేస్తున్నరని, ఆదివాసిల భూములపై కబ్జాలకు పాల్పడుతున్నరని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటికి ఫిర్యాదు అందిందని, మా విచారణలో గుర్తించిన పలు ఆశక్తికరమైన, బాధాకరమైన, బయంకరమైన అంశాలు వెలుగు చూసిందని, బాధితుల రక్షణ నిమిత్తం తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరినట్టు రామారావు దొర మీడియాకు వివరించారు. కార్తీక్ రాజాకిరణ్, సంజీవ్ ప్రసాద్ కుటుంబం బ్రతుకుతెరువు కోసం ఒడిశా ప్రాంతం నుండి వలస వచ్చిన ఆదివాసీయేతర కుటుంబమని, ఆదివాసుల అవిద్య, మంచితనం ఆసరాగా చేసుకుని తన నాన్ ట్రైబర్ కులాన్ని, ఎస్టీ నూకదొర తెగగా మార్చుకున్నారని, ఎస్టీ నూకదొర హెూదాలో విద్య, ఉద్యోగాలు, రాజకీయ పదవులు పొందియున్నారని తెలిపారు. అంతటితో ఆగకుండా సదరు పంచాయితీ పరిసర గ్రామాలలో అనగా సుంకరిమెట్ట, బంగ్లావలస, జడ్డిపనస, చిన్నగంగుడి గ్రామాలలో కార్తీక్ రాజకిరణ్ కుటుంబ సభ్యులు ఆదివాసులపై దౌర్జన్యంగా దాడులు చేసి ఇప్పటికే రెండు (2) నివాస గృహాలు స్వధినపరుకుని అద్దెకు ఇచ్చుకున్తున్నారని, పలు నివాస గృహాలను తక్షణమే కాళీ చేయాలనీ హుకుం జారి చేశారని, భూముల కబ్జాలకు పాల్పడుతున్నరని వారిపై తక్షణమే క్రిమినల్ చర్యలు చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎస్పిలను కోరినట్టు మీడియాకు తెలిపారు. ఇదే అంశాన్ని జాతీయ ఎస్టి కమిషన్, జాతీయ మానవహక్కుల కమీషన్ లకు పిర్యాదు చేయనున్నామని దొర స్పష్టం చేశారు. బంగ్లావలస గ్రామంలో రాజకిరాన్ కుటుంబం ఆదినంలో ఉన్న పరిసరాలకు పశుపక్షాదులు అనగా కోళ్ళు, మేకలు, పశువులు, కుక్కలు అటువైపు వెళ్ళిన ఎయిర్ గన్‌తో కాల్చి చంపుతున్నారని, జనవరి 8న గోల్లోరి భవాన్ని అను ఓ మహిళపై ఎయిర్ గన్‌తో కాల్పులు జరిపారని, అంతకు ముందు కొర్ర పుష్పా దంపతులు పెంచుకుంటున్న కుక్కని కార్తీక్ రాజకిరణ్ ఇంటి వైపు వెళ్ళగా ఎయిర్ గన్‌తో కాల్చి చంపేసిన విషయం కలెక్టర్ దృష్టికి తిసుకెల్లినట్టు రామరరావు దొరకు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాంగి అంజిరావు, కొర్ర చిట్టిబాబు, పాంగి రాజారావు, కొర్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టిడిపి జనసేన కార్యకర్తలు

గొలుగొండ, జనవరి 27, ప్రభాతవార్త



పాత కృష్ణదేవిపేటలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం జనసేన కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. సార్వత్రిక ఎన్నికల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నర్సీపట్నం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ అన్నారు. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన రాజేష్ మాట్లాడుతూ పార్టీని లోపేతం చేసేందుకు కార్యకర్తల కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి జనసేన సంయుక్తంగా ఎన్నికల్లో పాల్గొంటున్నారని ఇందుకు గ్రామ గ్రామాన కార్యకర్తలంతా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అన్నారు. భవిష్యత్తు గ్యారంటీపై ప్రజలకు వివరించి గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలని అన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం మరింత పురోగతి చెందుతుందని ప్రజలు ఇప్పటికే తెలుసుకొని ఎన్నికల్లో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో గ్రామాలన్నీ నిర్వీర్యంగా మారాయని కనీసం వీధి కాలువలు కూడా శుభ్రం చేయలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. అభివృద్ధిని పూర్తిగా పక్కనపెట్టి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని సంపద సృష్టించడం రాక ప్రజా ఆస్తులను తాకట్టు పెడుతున్నారని అన్నారు. ప్రజలు గమనించి రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు అడిగారు అప్పలనాయుడు, జనసేన నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామంలో ఏఎస్.పి రాహూల్ మీనా
### మీకు తోడుగా మేమున్నాము (ఏ.ఎస్.పి)

మోతుగూడెం, జనవరి 27, ప్రభాతవార్త



ప్రజల సంరక్షణ శాంతి భద్రతలు కాపాడుటలో పోలీసు యంత్రాంగం ప్రతిక్షణం అప్రమత్తతతో విధినిర్వహణ కొనసాగిస్తూ ఉంటుంది. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో ఉన్న గిరిజనుల క్షేమం కోసం మంచిమార్గంలో ఉండేలా తీర్చి దిద్దుటలో పోలీసు యంత్రాంగం పనిచేస్తున్న తీరు మన్యప్రాంత వాసులు హర్షించే విధంగా వుందని గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా చింతూరు మండలం మోతుగూడెం పోలీస్‌స్టేషన్ పరిధిలో వున్న దొండగూడెం గ్రామానికి అడిసినల్ ఎస్.పి రాహుల్ మీనా ఆ గ్రామాన్ని శనివారం సందర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పరిష్కరించేలా చర్యలు చేపడతానన్నారు. యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎలాంటి గొడవలకు అసాంఘిక చర్యలకు పాల్పడవద్దని తెలిపారు. రాబోయే ఎలక్షన్లను అందరు సజావు జరిగేలా చూడాలని ఎలాంటి గొడవలకు కారకులు కావద్దని అలాంటి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వృద్ధులకు నిరుపేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీచేశారు. యువతకు క్రీడా సామాగ్రి అందించారు. ఎస్సై గోపాలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్క్యులర్ ప్రకారం వేతనాలు చెల్లించాలి


నర్సీపట్నం, జనవరి 27,ప్రభాతవార్త



ఏపీ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఏపిఎస్ ఆర్టీసి నర్సీపట్నం డిపోలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సర్క్యులర్ ప్రకారం వేతనాలు పెంచాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం డిపో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏపిఎస్ ఆర్టీసి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ గౌరవ అధ్యక్షులు అడిగర్ల రాజు మాట్లాడుతూ. నర్సీపట్నం డిపో సుమారు 70 మంది అన్ని విభాగాలలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారన్నారు. వీరికి కాంట్రాక్టర్లు సర్క్యులర్ ప్రకారం వేతనాలు చెల్లించడం లేదన్నారు. అన్ని విభాగాలలో ఉద్యోగుల వేతనాలలో తమ తమ స్థాయిలో కోత విధిస్తున్నారన్నారు. అలాగే లేబర్ నిబంధనలు అమలు కావడం లేదన్నారు. చేయాల్సిన పని గంటల కంటే అదనంగా పని చేస్తున్నారని చెప్పారు. కావున ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## ఎమ్మెల్యే గణేష్ ఆధ్వర్యంలో భీమిలికి బయలుదేరిన నాయకులు

నర్సీపట్నం, జనవరి 27, ప్రభాతవార్త



భీమిలిలో జరుగు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సిద్ధం బహిరంగ సభకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున పయనమయ్యారు. కార్లు, బస్సులు ఇతర వాహనాల ద్వారా వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున భీమిలికి తరలివెళ్లారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమానికి విశేష స్పందన
### విశాఖ జిల్లా అధికారి ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు

పాడేరు,జనవరి27,ప్రభాతవార్త



బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ ఐడిమెల పంచాయతీ, గొండెలి పంచాయతీ గ్రామాల్లో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా అధికారి ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు అధ్యక్షతన టిడిపి అరకోత చంద్రనాయుడు ఆదేశాల మేరకు నిర్వహించినట్లు సుబ్బారావు పేర్కొన్నారు. సుబ్బారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు అయినటువంటి మహాశక్తి కార్యక్రమం, అన్నదాతకు ఆర్థిక సహాయం, యువగళం నిరుద్యోగ అభివృద్ధి, బీసీల రక్షణ చట్టం, గిరిజనులకు భరోసాగా జీవో నెం.3, గిరిజన అన్ని కులాలకు ప్రజలకు సంక్షేమ నిమిత్తం తెలుగుదేశం పార్టీ గిరిజనులకు అండగా ఉంటుందని ఆయన వివరించారు. విద్యారంగంలో గాని వైద్యరంగంలో గాని గిరిజనులకు పెద్దపీట వేసింది తెలుగుదేశం పార్టీ అని విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడని 2024లో మనమందరం చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని గిరిజన ప్రజలకు కొట్టగుళ్లి సుబ్బారావు రెండు పంచాయతీల ప్రజలకు కోరారు. మాజీ సర్పంచ్ నారాయణ నాయుడు, ఐడిమెల సర్పంచ్ సావిత్రమ్మ, మూర్తి, సంస్కృతి అధ్యక్షులు నాగబ్బాయి, వర్తన పెన్నె దొర మాజీ సర్పంచ్, మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ మచ్చరాజు, బీసీసెల్ పార్టీ బొడ్డేటి అనంత్ రావు, కించె సూర్యనారాయణ, కించె మచ్చరాజు, కించె రమణ, తెలుగు యువత కిముడు ప్రకాష్, గ్రామ పెద్దలు తెలుగింటి ఆడపడుచులు బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు వెళ్లేందుకు బస్సు సదుపాయం కల్పించాలి



నర్సీపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు వెళ్లేందుకు ఏపిఎస్ ఆర్టీసి బస్సు సదుపాయం అన్ని డిపోల నుంచి కల్పించాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సామాన్య ప్రజలు వెళ్లి వచ్చేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం ఊరికి దూరంగా మారుమూల ప్రాంతంలో ఉండటం వల్ల అటు ఉద్యోగులు, ఇటు ప్రజలు ప్రయాణించేందుకు సదుపాయం లేక అనేక ఇక్కట్లు పడుతున్నారని చెప్పారు. ప్రైవేటు వాహనదారుల భారం అధికంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ప్రతి సోమవారం ప్రజలు అర్జీలు ఇచ్చుకునేందుకు వృద్ధులు, వికలాంగులు, మహిళలు, గర్భిణీలు వచ్చేందుకు బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనదారులు భారం భరించలేక అనేక కష్టాలు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పాపారావు కోరారు.

## మాజీ మంత్రి కొణతాలను కలిసిన జనసేన పార్టీ నాయకులు

నర్సీపట్నం, జనవరి 27, ప్రభాతవార్త



మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర కలిశారు. శనివారం విశాఖలోని ఓ హెూటల్లో జనసేన శ్రేణులతో కొణతాల రామకృష్ణ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సూర్యచంద్ర రామకృష్ణను కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండల సీనియర్ నాయకులు మాక్రెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శంఖారావం 'సిద్ధం'!
### బహిరంగ సభకు భారీగా తరలిన 87వ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు



గాజువాక,జనవరి 27,ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భీమిలి సంగివలసలో శనివారం నిర్వహించిన ఎన్నికల శంఖారావం సభ సిద్ధంకు జీవీఎంసీ 87వ వార్డు పరిధి వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కార్యకర్తల భారీగా తరలివెళ్లారు. ఉత్తరాంధ్ర 34 నియోజకవర్గాలలోని పార్టీ శ్రేణులతో మమేకమైన జగన్మోహన్ రెడ్డి ప్రసంగించిన ఈ భారీ భహిరంగ సభలో ప్రగడ వేణుబాబు, బొడ్డ గోవిందా, మార్పు శేషు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ఎన్నేటి రమణ, సిహెచ్ వి రమణ, ప్రగడ శ్రీను, డబ్బాలు సత్తిబాబు, ఆడారి శ్రీను, ముద్దపు మురళీమోహన్, బుల్లెట్ రమణ, మార్పు గోవింద, ప్రగడ రాము, ఎస్ గణపతి, జి నూకరాజు, వి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## పత్నిరావు ఆధ్వర్యంలో సిద్ధం సభకు తరలివెళ్లిన వైకాపా శ్రేణులు

గాజువాక, జనవరి 27,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు విశాఖపట్నం భీమిలి పట్నం సంగివలస దగ్గర జరిగిన సిద్ధం మహాసభకు పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు నుంచి నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు ఆధ్వర్యంలో శనివారం అనేకమంది వైసీపీ నాయకులు మహాసభకు బయలుదేరి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పత్నిరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న రాష్ట్ర అభివృద్ధి చేస్తున్న పాలన రాష్ట్ర ప్రజలందరూ హర్షిస్తున్నారని ఆయన పిలుపుమేరకు ఈ మహాసభ ప్రభంజనంలా రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు ఇక్కడకు చేరుకుంటున్నారని ఈ మహాసభ విజయవంతం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిమ్ శ్రీను, మడక శ్రీను, దుర్గాప్రసాద్, కే.శ్రీనివాసరావు, వైసీపీ కార్యకర్తలు ఈ మహాసభకు పెద్దఎత్తున తరలి వెళ్లారు.

## పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం




గాజువాక,జనవరి 27,ప్రభాతవార్త

నూరు శాతం స్టీల్ ప్లాంట్ అమ్మకం కేంద్రం ప్రకటన చేసి మూడేళ అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం అమరవీరుల స్తూపాల వద్ద ఆ మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పోరాట కమిటీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్మిక నాయకులు వరసాల శ్రీనివాసరావు, ఆదినారాయణ, నీరుకొండ రామచంద్రరావు పాల్గొన్నారు.

## నగేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆరిలోవ, జనవరి 27, ప్రభాతవార్త



ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో ఎలుగుబంటి దాడిలో మృతి చెందిన నగేష్ కుటుంబసభ్యులకు ప్రభుత్వం యాజమాన్యం అందించిన సాయంతో పాటు జూ లో నగేష్‌తో పనిచేసే తోటి కార్మికులు తమ ఒక్క రోజు జీతాన్ని 43వేల రూపాయలు నగష్ కుటుంబానికి అందజేసి చేయూతగా నిలిచారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ మాట్లాడుతూ నగేష్ మరణం తోటి కార్మికుల్లో అత్యధిక భయాందోళనకు గురిచేసిందన్నారు. జంతువుల దగ్గర పనిచేసే వారికి తగిన శిక్షణ ఇవ్వాలని, నగేష్ మరణిం కార్మికులకు యాజమాన్యానికి హెచ్చరికగా ఉందన్నారు. వారి కుటుంబసభ్యులకు యూనియన్ తరపున ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి. శంకర్‌రావు, రామారావు, నర్సింగరావుతో పాటు జూలో పనిచేస్తున్న కార్మికులందరూ హాజరయ్యారు.

## లక్ష్మీదేవి అమ్మవారి భక్తుడు రిక్షా బాబురావుకు ఘనసత్కారం

జగదాంబ, జనవరి 27, ప్రభాతవార్త



గత 50 సంవత్సరాలుగా రిక్షా తొక్కుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న బాబురావు నిత్యం లక్ష్మీదేవి అమ్మవారికి సేవలందిస్తున్న సేవకుడు రిక్షా బాబురావుకు వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మక్సూద్ అహ్మద్ ఘనంగా సత్కరించారు. డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ 108లు, అంబులెన్స్‌లు లేని టైంలో తన రిక్షాలో ఎంతో మందిని ఆసుపత్రులకు సమయానికి తీసుకువెళ్ళి సేవలందించన బాబురావు ఇప్పటికీ రిక్షా తొక్కుఊ జీవనోపాధి సాగిస్తుండడం గుర్తించిన వివేకానంద సంస్థ శనివారం వారి అదృష్టంగా భావిస్తు బాబురావుకు డాక్టర్ జహీర్ అహ్మద్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## సారాబట్టీపై పోలీసులు దాడి : 50 లీటర్లు సారాతో ఒకరు అరెస్టు

రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ కిమ్మలగడ్డ గ్రామ సమీప రిజర్వు అటవీప్రాంతంలో సారా బట్టీపై రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య 26 తేదీన సాయంత్రం దాడి చేసి, 50 లీటర్లు నాటుసారాతో అదే గ్రామానికి చెందిన కాకర జోగిరాజును పట్టుకున్నట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారన్నారు. ఎస్ఐ వెంకయ్య, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ యం.చిన్నాలుదొర, సిబ్బంది పాల్గొన్నారు.

## 2న దూసరపాములో ఉచిత కంటి వైద్యశిబిరం పాస్టర్ కోట సల్మాన్‌రాజు

రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామ పెంతుకోస్తు ప్రార్ధనా మందిరం వద్ద ఫిబ్రవరి రెండో తేదీన పిఠాపురం జీసస్ మినస్ట్రీస్ విజయపౌండేషన్ వారి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పాస్టర్ కోట సాల్మన్‌రాజు తెలిపారు. ఈవైద్యశిబిరాన్ని జీసస్ మినిస్ట్రీస్ అధ్యక్షులు విజయ పౌండేషన్ డా.ఎస్.విజయబాబు నిర్వహిస్తున్నారని అన్నారు. వైద్యశిబిరానికి వచ్చేవారు ఆధార్,రేషన్ కార్డులను తీసుకుని రావాలన్నారు. అన్ని రకాల కంటి పరీక్షలను జరిపి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రెటీనా సమస్యలు, కొయ్యకండ, కంటి శుక్లాలు, ఇన్ఫెక్షన్లు, చూపు మందగించడం వంటి సమస్యలకు పరీక్షలను చేస్తారన్నారు. ఈవైద్యశిబిరాన్ని కంటి సమస్యల రోగులు వినియోగించుకోవాలని సాల్మన్‌రాజు కోరుతున్నారు.

## వైఎస్ఆర్ క్రాంతి పథం ఉద్యోగులు నిరవధిక సమ్మె : ఐటిడిఏ ముందు దీక్షలు

రంపచోడవరం / రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఏ ముందు వైయస్ఆర్ క్రాంతి పథం (వెలుగు) ఉద్యోగులు చేపట్టిన దీక్షలు శనివారంకురెండో రోజు చేరింది, సెర్ప్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కారుణ్య నియామకాలను అమలు చేయాలంటూ పలు డిమాండ్లుతో నిరవదిక సమ్మెను చేపట్టారు. ముందుగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరేకు వినతిపత్రం ఇచ్చారు. ప్రస్తుతం సర్వే, ఆసరా కార్యక్రమాలు ఎక్కడికక్కడేనిలిచి పోయాయి, ఈకార్యక్రమంలో వెలుగు ఏపిడి శ్రీనివాసరావు, హెచ్ఆర్ ఏపియం అపర్ణ, ఏపియంలు దుర్గాప్రసాద్, ఆదినారాయణ, అప్పారావు, సూరయ్యమ్మ, శ్యాంబాబు, లక్ష్మిసుధాకర్, జేమ్స్, ఏడు మండలాలకు చెందిన సిసిలు పాల్గొన్నారు.

## వాతంగిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం



రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార్త

శనివారం అల్లూరి జిల్లా వాతంగి సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరిలు ప్రారంభించారు.డా.యామిని ప్రియ, డా.జీవన్,, కంటి వైద్యనిపుణులు నానాజీలు అన్ని వ్యాధులు, కంటి సమస్యలకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, వైసిపి సీనియర్ నేత జుర్రా జాన్‌బాబు, హెల్త్ఎడ్యుకేటర్ సుధాకర్, హెచ్‌వి వెంకటరమణ, హెల్త్అసిస్టెంట్లు కంచెం శ్యామూల్, సింగిరెడ్డిపద్ధరాజు, యం.యల్.హెచ్‌పిలు కుమారి, సరస్వతి, భవాని, ఎఎన్ఎమ్ ముమ్మిడి కుమారి, 104 ఏఇ మిరి సతీష్‌కుమార్, డిఇఓ శ్రీనివాస్, శివకనకరాజు, ఆశలు మల్లేశ్వరి, బాలమ్మ, సచివాలయ సెక్రటరీలు సూరిబాబు, శ్రీనివాస్, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## దూసరపాములో రూ.17 లక్షలతో డ్రెయిన్ల పనులు ప్రారంభం

రాజవొమ్మంగి, జనవరి 27, ప్రభాతవార



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో దూసరపాము గ్రామంలో గడప డగడపకూ మన ప్రభుత్వంలో మంజూరైన రూ.17లక్షలడ్రెయిన్ల నిర్మాణ పనులకు సర్పంచ్ చీడి శివ పూజలను చేసి ప్రారంభించారు. 600 మీటర్లు దూరంతో నిర్మిస్తున్న ఈడ్రెయిన్ వలన వీధిల్లో ఉండే చెత్త, మురుకునీరు బయటకు పోవడానికి చాలా ఉపయోగకరమని, ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌బాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలకు మండల వైసిపి పార్టీ ఉపాధ్యక్షులు మంతెన ముసలయ్య, జిల్లా వైసిపి బిసి సెల్ పార్టీ అధ్యక్షులు, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, సొసైటీడైరక్టర్ కనిగిరి పరంజ్యోతిరాజు, సచివాలయ కన్వీనర్ కలవలపల్లి రాంబాబు, మార్తి త్రిమూర్తులు, మంతెన సత్తిబాబు, తోలాటి బుజ్జి, పాశెం దుర్గ,కర్ణం అర్జునుడు, దేశెట్టి దుర్గ, మాగాపు గణేష్, దేశెట్టి ప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

## అడవివరం స్మశాన వాటిక అభివృద్ధికి ప్రణాళికలు
### ఇంజనీరింగ్ అధికారలు ఆదేశించిన ఈవో శ్రీనివాస్‌మూర్తి -త్వరలోనే పనులు ప్రారంభం



సింహాచలం జనవరి 27 ప్రభాతవార్త

ఆదివారం గ్రామ పరిధిలో ఉన్న స్మశాన వాటికకు వెళ్ళే మార్గంలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని అప్పన్న ఆలయ ఈవో శ్రీనివాస్‌మూర్తి తెలిపారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు ఈ స్మశాన వాటికకు సంబందించిన పలు అంశాలను శనివారం ఈవో దృష్టికి తీసుకువెళ్ళారు. వరాహ పుష్కరిణి ప్రాంగణం అనుకోని ఉన్న ఈ స్మశాన వాటికకు సరైన రహదారి సదుపాయం లేదని అంతేకాకుండా మార్గమధ్యలో సరైన సదుపాయాలు లేవని ఈవోకి వివరించారు. దీనిపై ఈవో సానుకూలంగా స్పందించారు ఇప్పటికే తాను స్మశాన వాటిక ప్రాంతాన్ని మార్గన్ని పరిశీలించడం జరిగింది అన్నారు. అవసరమైన మూడు చోట్ల అభివృద్ధి పనులు చేసేందుకు నిర్ణయించమన్నారు. ఎందుకు సంబందించిన తమ ఇంజనీరింగ అధికారులకు జివిఎంసి నుంచి కూడా తగిన తగిన సహకరం తీసుకోవాల్సి ఉందని కమిసనర్‌తో చర్చించి త్వరలోనే ఆ పనులు కార్యరూపం దాల్చిన చూస్తామన్నారు. ఈ సందర్భంగా గంటల శ్రీనుబాబు మాట్లాడుతూ తను అప్పటికే ఈ విషయాన్ని పలు అధికారలు దృష్టికి తీసుకెళ్ళామని దేవస్థానం సానుకూలంగా స్పందిస్తే జివిఎంసి నుంచి తగిన సహకారం ఖచ్చితంగా లభిస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. సుమారు 30 లక్షల నిధులు మంజూరుకు జివిఎంసి ఇప్పటికే సుముఖత వ్యక్తం చేసింది అన్నారు. వరాహపుష్కరిణి ప్రాంతంలో కూడా అభివృద్ధి పనులు వీలైనంతత్వరలో పూర్తి చేస్తామని ఈవో చెప్పారు.

## ఉత్తమ గ్రంథాలయ అధికారిణిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నమోరి సత్యవతి

పాడేరు,జనవరి27,ప్రభాతవార్త



ఉత్తమ సేవలందిస్తున్న పాడేరు శాఖా గ్రంధాలయ అధికారిణి మోరి సత్యవతికి ఉత్తమ గ్రంధాలయం అధికారిణిగా ఎంపిక చేసి శుక్రవారం విశాఖలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున మరియు జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ కొండా రాజీవ్‌గాంధీ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందజేసారు.గత పది సంవత్సరాలుగా గ్రంధాలయంలో విధులు నిర్వహిస్తూ పాఠకుల సంఖ్య పెంపొందించడం,డిపాజిట్లు పెంచడం అలాగే ప్రభుత్వం మరియు గ్రంధాలయ సంస్థ కార్యక్రమాలతో పాటు గ్రంధాలయ వార్షికోత్సవాలతో పాటు వేసవి శిబిరాలను నిర్వహిస్తూ విద్యార్థులు,నిరుద్యోగ యువకులు గ్రంధాలయ సేవలను సద్వినియోగం చేసుకునేలా వారిలో అవగాహన చేస్తూ ఉన్నతధికారులు మన్ననలు పొందుతున్న పాడేరు గ్రంధాలయ అధికారిణి మోరి సత్యవతి సేవలను గుర్తించి ఉత్తమ గ్రంధాలయ అధికారిణిగా ప్రశంసా పత్రాలను అందజేసారు.

## ఘనంగా వికీపీడియా 20వ వార్షికోత్సవం
### -తెలుగులో విజ్ఞాన సృష్టి అంశంపై చర్చాగోష్టి

జగదాంబ, జనవరి 27, ప్రభాతవార్త



తెలుగులో అతిపెద్ద అంతర్జాల విజ్ఞాన సర్వస్వమైన తెలుగు వికీపీడియా ప్రారంభమై నేటికి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నగరంలోని డాల్ఫిన్ హోటల్లో తెవికీ పండగ 2024 పేరిట తెలుగు వికీపీడియా 20వ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. తొలిరోజు కార్యక్రమంలో భాగంగా 'తెలుగులో విజ్ఞాన సృష్టి' అనే అంశంపై నిర్వహించిన చర్చా గోష్టిలో ఎం.వి.రాయుడు, డా.మామిడి హరికృష్ణ, ఆదిత్య కందర్ప, కాకర్ల సజయ్ తదితులు పాల్గొని తెలుగులో విజ్ఞానం అందించడంలో చేయాల్సిన కృషిని చర్చించారు. మామిడి హరికృష్ణ మాట్లాడుతూ విజ్ఞానం ఎప్పటి నుంచో ఉందని దానికి పరిమితులు , పరిధులులేవనీ, అది ఎప్పటికీ మార్పు చెందేదని అభిప్రాయపడ్డారు. విజ్ఞానం అనేద సమకాలీనమైనదని, లం గడిచేకొద్దీ అది మాట్లాడుతూ ఉంటుందని, వికీపీడియా ఈ ప్రక్రియకు దోహదం చేసే అద్భుత వ్యవస్థ అని అభిప్రాయపడ్డరు. రాయుడు మాట్లాడుతూ అరుదైన విజసాహిత్యం , విజ్ఞానం, పుస్తకాలు కోసం ఓపికగా వెదుకుఊ వాటిని భద్రపరచడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఎంతటి ప్రాముఖ్య లేనిరచన అయినా భద్రపరచడం వలన ఎప్పు ఎవరికి ఎలా ఉపయోగపడుతుందో చెప్పలేమని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సాంకేతిక అభివృద్ధిని బలవంతంగా అడుడకట్ట వేయడం శక్తి వనరులను వృధా చేయడం అనవసరమని, వటినిసరైన మార్గంలోనే వాడుకుంటే ప్రయోజనాన్ని నెరవేర్చుకోవచ్చని అభిప్రాయపడ్డారు.సజయ మాట్లాడుతూ అనువాదం గురించిమాట్లాడూ అసలు భాష అనేది మన మనసులోని భావాలకు అనువాదం అని చెప్పారు.ఇతర సంస్కృతులు భాషల గురించి కూలంకషంగా తెలుసుకోవాలంటే అనువాదాలు దోహదం చేస్తాయన్నారు.ఆదిత్య మాట్లాడుతూ సమాచర వ్యాప్తి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాని, ఏదినిజమైన ఆచరమె, ఏదిఅబద్ధమో సరిచేసుకున్న తర్వాతే దాన్నిఇతరులకు అందించాలని తెలిపారు.సాహిత్యఅకాడమి అవార్డు అందుకున్న తల్లావజ్ఝల పతంజలి శాస్త్రి మాట్లాడుతూ ఇతర భాషల్లో తనకు రాయగలిగే అవకశంఉన్నా, తాను తెలుగు భాషలో రయడమే ఆసక్తి కనబరిచానని తెలిగులోవిజ్ఞానాన్నివినోదాన్ని అందించేందుకు తెలుగులోనే రచనలు చేయాలని నిర్ణయించుకుని రచనలు చేసానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలుగ వికీపీడియా సభ్యులు తుమ్మల శిరీష్‌కుమార్, రాజశేఖర్, వీవెన్, వన్‌సంతోష్, పాలగిర రామకృష్ణారెడ్డి, యర్రారామారావు, రవిచంద్ర, కశ్యప్, బికె.విశ్వనాథ్, సుశీల, మీనాగాయత్రి, భవ్య, దివ్య, మమత తదితరులతోపాటు 50 మంది వికీపీడియన్లు పాల్గొన్నారు.

# 25వేల మంది విద్యార్థులతో 30న గీతం ఎడుయూత్ మీట్



## గీతం అధ్యక్షులు శ్రీభరత్ వెల్లడి

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

సమాజంలో మానవత విలువలను పెంచడానికి కలిసి నడుద్దాం కలిసి ఎదుగుదాం ముందుకు సాగుదాం అనే నినాదంతో పాటు మత్తు మందుల వినియోగానికి వ్యతిరేకంగా యువత ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిస్తూ గీతం డీమ్డ్ విశ్వావిద్యాలయం, ప్రపంచ ప్రఖ్యాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయనిగీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ తెలిపారు. గీతం విశ్వవిద్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను తెలియజేశారు. దాదాపు 25వేల మంది విద్యార్థులు వివిధ కళాశాలల నుంచి ఈకార్యక్రమానికి హాజరుకానున్నారని హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. దీనికి ఆర్ట ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు అధ్యాత్మిక వేత్త గురుదేవ్ రవిశంకర్ హాజరై విద్యుర్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థలో రెండువేలమంది గీతం విద్యార్థులు సభ్యులుగా చేరి ప్రయోజనం పొందారని చదువులో సహితం రాణిస్తున్నారని పేర్కొన్నారు. విశాఖలోని ఇతర కళాశాలల విద్యార్థులు తమ జీవితంలో అత్యుత్తమ ఫలితాలు సాదించడానికి ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనదలిచిన విద్యార్థులు ఎడుయూత్‌మీట్.కామ్ ద్వారా ఉచితంగా పాసులను పొందవచ్చునని సూచించారు ఈకార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫీకేట్‌లను సహితం అందాజేస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఎడుయూత్ మీట్ డైరెక్టర్ జి అనూప్ కార్యక్రమం విభాగం డైరెక్టర్ డాక్టర్ సి.విరాట్ మాట్లాడుతూ గత ఏడాది ఫిబ్రవరిలో పూణేలోని సావిత్రభాయ్ పూలే విశ్వవిద్యాలయంలో మొదటి సారిగా నిర్వహించిన ఈకార్యక్రమానికి లక్షా యాభైవేల మంది విద్యార్థులు హాజరయ్యారని నిర్వహకులు తెలిపారు విశాఖలో కార్యక్రమం నిర్వహణకు గీతం ముందుకు రావడం అభినందనీయమని దీనిని అందరు ఉపయోగించుకోవాలని సూచించారు.

# దేశంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ తీవ్ర సమస్య

## గీతంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సభ్యుడు అహ్మద్



విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

భారతదేశంలో నగర, పట్టణ ప్రాంతాలలో పెద్దఎత్తున పోగుపడే ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ తీవ్ర సమస్యగా మారుతోందని ముఖ్యంగా వ్యర్థాల నుంచి ప్రమాదకర రసాయనాలునైట్రోజన్, ఫాస్పరస్ వంటివి నదులను, భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) డాక్టర్ అఫ్రిజ్ అహ్మద్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం, ఇనిస్టిట్యూట్ ఫర్ సాలిడ్ వేస్ట్ అండ్ ఎకలాజికల్ బ్యాలెన్స్ (ఇన్‌స్వారెబ్) సంయుక్తంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యర్థాల నిర్వహణ సరిగా లేని రాష్ట్ర ప్రభుత్వాలపై భారీగా నష్టపరిహారం జరిమాన విధించినట్లు ఆయన తెలిపారు. కోవిడ్ సమయంలో దేశ వ్యాప్తంగా బయోమెడికల్ వ్యర్థాలను శుద్ధి చేయడం సమస్యగా మారిందని తెలిపారు. దేశంలోని తీర ప్రాంతాల పరిరక్షణపై హైపర్‌కమిటీ పనిచేయడం సమస్యగా మారిందని తెలిపారు.కోవిడ్ సమయంలో దేశ వ్యాప్తంగా బయోమెడికల్ వ్యర్థాలను శుద్ధి చేయడం సమస్యగా మారిందని తెలిపారు. దేశంలోని తీర ప్రాంతాల పరిరక్షణపై హైపవర్ కమిటి పనిచేస్తుందని ముఖ్యంగా పర్యావరణ చట్టాలను ఉల్లంఘించే సంస్థలు వారిపై దృష్టిసారించామన్నారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా సమ దేశంలోని ఢిల్లీ, మహారాష్ట్ర ప్రభుత్వాలకు పెద్దఎత్తున జరిమాన విధించినట్లు ఆయన వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వాటిని నిర్లక్ష్యం చేస్తే దాని ప్రభావం మానవాలిపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ మాట్లాడుతూ దేశంలో కోస్తా తీర ప్రాంత సంరక్షణ కోసం రూపొందించినచట్టాలు ఉల్లంఘన ఎక్కువగా ఉందన్నారు ప్రకృతిటి నవరులను వినియోగించే ముందు వాటి తవ్వకాల కారణంగా కలిగే నష్టాన్ని ప్రత్యామ్నాయ చర్యలను ముందుగా అంచనా వేయాలన్నారు. చట్టాలను, సాంకేతిక అంశాలను సమానంగా అధ్యయనం చేసి మార్గదర్శకం చేసే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అదేశాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఇన్‌స్వారెబ్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ ఎన్ కాళిదాస్ మాట్లాడుతూ పర్యావరణ సంబంధిత కేసులతో కోర్టులపై బారం పెరుగుతోందని పేర్కొన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలపై సహితం కోర్టులకు వెళ్లడం విచారకరమన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి, గీతంస్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ నాగేంద్రప్రసాద్ కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కృష్ణ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్



విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

డాక్టర్ వివిఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగంలో అధ్యాప కులుగా పనిచేస్తున్న బుదిరెడ్ల నాగేశ్వరరావుకి ఆంధ్ర విశ్వకళాపరిషత్ భౌతికశాస్త్ర విభాగంలో ఆచార్య కె సమత మరియు ఆచార్య రామచంద్రరావు పర్యవేక్షణలో ఫిజికో కెమికల్ అండ్ మైక్రోబియల్ ఇన్వెస్టిగేషన్స్ ఆఫ్ డోప్డ్ మెటలాక్సైడ్ నానో పార్టికల్స్ ఫర్ ఆప్టికల్ అండ్ బయోలాజికల్ అప్లికేషన్స్ అనే అంశంపై పరిశోధనలు చేసినందుకు ఆంధ్ర విశ్వకళాపరిషత్ బి నాగేశ్వరరావుకు పిహెచ్‌డి ప్రకటించింది ఆయన పరిశోధన పత్రాలు వివిధ జర్నల్స్‌లో ప్రచురించడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి జయ, అధ్యాపకులు డాక్టర్ బి నాగేశ్వరరావును అభినందించారు.

# ఘనంగా గీతం దంతకళాశాల పట్టభద్రుల దినోత్సవం

## 131మందికి దంత వైద్య డిగ్రీల ప్రదానం

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త



గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి ఆధ్వర్యంలో 17వ పట్టభద్రుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ గాంధీ మార్గంలో సత్యం, ధర్మం, సమాజం పట్ల బాధ్యత, వృత్తి విలువలను పాటించడం ద్వారా ఆకాశాలను పెంపొందించుకోవాలన్నారు. వైద్య రంగంలో నూతన పరిజ్ఞానం అభివృద్ధి చేయడం ద్వారా మాత్రమే వైద్యుల పరిధిపెరుగుతుందని లేని పక్షంలో పెరుగుతున్న పోటీ ప్రపంచంలో కనుమరుగైపోవడం జరుగుతుందన్నారు. గీతం దంత వైద్య కళాశాల ద్వారా పరిశోధనలపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. గీతం దంత కళాశాల, ఆసుపత్రినుంచి బ్యాచులర్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (బిడిఎస్) మాస్టర్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (ఎమ్‌డిఎస్) కోర్సులు పూర్తి చేసిన 131 మంది వైద్య విద్యార్థులకు దంత వైద్యవిద్యా మండలి సభ్యుడు మధ్యప్రదేశ్ వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆశోక్ ఖాండేల్వాల్ స్నాతకోత్తర డిగ్రీలను అందజేశారు. దంత వైద్యానికి దేశ వ్యాప్తంగా ఆదరణ పెరుగుతోందని అలాగే కొత్త స్పెషాలిటీ చికిత్సలు నూతన పద్ధతులు దంత వైద్యంలో ప్రారంభించామన్నారు. నార్వేస్యన్ హంగిరి వంటి దేశాలలో వైద్య గ్రంథాలను హిందీలోకిఅనువదించే ప్రక్రియ ప్రారంభించామన్నారు. వైద్య వృత్తిలో విలువలను పాటించకుంటూ సేవభావ్యాలనుపెంపొందించుకోవాలని సూచించారు. ఆరోగ్య సేవలు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రజలకు చేరువకావడానికి అంకిత భావంతో వైద్య వృత్తిని నిర్వహించాలని పాటు పరిశోధనాత్మకంగా ఆసూతన చికిత్స విధానాలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానందసిద్ధవట్టం పాల్గొని గీతం ప్రగతిని వివరిస్తూ వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను తెలియజేశారు. ఈ పట్టభద్రుల దినోత్సవంలో 7గురు విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ డి సీతారామ రాజు కళాశాల వార్షిక నివేదికను సమర్పిస్తూ రానున్న రోజులలో విశాఖ నగర పరిధిలోని పాఠశాలలను దత్తత స్వీకరించి దంత వైద్య శిబిరాలను నిర్వహించనున్నామని తెలిపారు. గీతం దంత విద్యార్థులు పలు జాతీయ పరీక్షలలో ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఈకార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షురాలుప్రొఫెసర్ ఎమ్ గంగాధరరావు, జిమ్‌సర్ ప్రొ-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి, కార్యదర్శి ఎమ్ భరద్వాజ, తదితరులు పాల్గొన్నారు. దంత కళాశాల ఎండోడాంటిక్స్ విభాగం అధిపతి డాక్టర్ కె శిరీష విద్యార్థులతో విలువలతో వైద్య వృత్తిని నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం ఆదివారం నాడు ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవి ఆర్ కే నగర్ ఫీడర్ అత్యవసర విద్యుత్ మరమ్మతులు చేయునిమిత్తం ఈ క్రింద పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంటలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆర్ కే నగర్, వసంతవిహార్ స్కూల్ (ప్రెసిడెన్సీ)యల్ ఏరియా, వెలంభవన్ ఏరియా, బిస్ టేబుల్ ఏరియా ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందని ఈ ఈ జోన్ 1 విశాఖ బి సింహాచలం నాయుడు తెలిపారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Pathan Nazrulla Khan S/o Sulaiman Khan R/o 23-28-1A, Soldierpeta, Vizag changing my name from Pathan Nazrulla Khan to Pathan Nazurullah Khan S/o Sulaiman Khan henceforth being called as Pathan Nazurullah Khan for all purposes. (Ro.No.46549)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో పాఠకులు విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# పేదరిక నిర్మూలనకు సిద్ధం...పెత్తందారుల పై యుద్ధానికి సిద్ధం-కె కె రాజు

## సిద్ధం సభకు భారీ ర్యాలీగా వెళ్లిన ఉత్తర నియోజకవర్గం నాయకులు





విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్‌చైర్మన్ కె కె రాజు అన్నారు. అన్యాయ అక్రమాలకు పాల్పడుతున్న పెత్తందారులపై ముద్ధానికి సిద్ధం అని కె కె రాజు అన్నారు. ఈమేరకు భీమిలి నియోజకవర్గంలో సంగివలస వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావం సిద్ధం సభకు సంబంధించి సత్యం జంక్షన్ జాతీయ రహదారి మీదుగా ఆయన బస్సులు కార్లు, ఆటోలు బైక్‌లుతో ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. ఈ సభకు 34నియోజకవర్గాలనుంచి లక్షల సంఖ్యలో జగన్ అభిమానులు విశాఖకు చునుకున్నారని అందులో ఒక్క విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి పదివేల మంది అభిమానులు తరలివెల్తు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫ్లోర్ లీడర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు రాష్ట్ర పార్లమెంట్ సిటీ నాయకులు, సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు మండల అధ్యక్షులు, జెసిఎస్ ఇంచార్జిలు రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు బూత్ కన్వీనర్లు సభ్యులు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆర్చ్ ప్రారంభించిన మంత్రి అమర్నాధ్

## హైవే కలెక్టర్ కార్యాలయ రోడ్డు అభివృద్ధి పనుల శంకుస్థాపన



అనకాపల్లి, జనవరి 27, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ చెప్పారు శనివారం ఆయన రూ.2.50లక్షలతో నిర్మించిన జాతీయ రహదారి నుంచి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే ఆర్చ్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్ని సమస్యలు ఎదురైనప్పటికీ మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రూ.11.50లక్షలతో అభివృద్ధి చేయనున్న కలెక్టరేట్ రోడ్డు పనులకు ఎంపీ డాక్టర్ బి వి సత్యవతితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బిస్మరణ రాజ్ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస సంస్థ చైర్మన్ బి దిలీప్‌కుమార్ అనకాపల్లి ఆర్డీవో ఏ చిన్నికృష్ణ హౌసింగ్ పీడీ కె రమామణి, ఎంపీపీ గొర్లె సూరిబాబు, డబ్ల్యూ ఎస్ పి ఆర్ ఇంజనీర్లు నాగేశ్వరరావు వీరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న

# మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, జనవరి 27, ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలోనే ఎంతో ప్రసిదిధ చెందిన గవరపాలెం శ్రీ గౌరీపరమేశ్వరుల మహోత్స వం సందర్భంగా స్వామి వారిని మాజీ శాసన సభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవిం ద సత్యనారాయన దర్శించుకొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఆయనను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి...

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శనివారం ప్రత్యేక విమానంలో విశాక విమానాశ్రయం చేరుకున్నారు రాష్ట్ర మంత్రులు, ఆధికారులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. విశాఖ భీమిలి హెలిపాడ్ వద్ద పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, మాజీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చ ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్లో ముఖ్యమంత్రి గన్నవరం బయలుదేరి వెళ్లారు.

## జగన్ సర్కార్‌పై ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా ఫైర్

7వ పేజీ తరువాయి..

రాబోతుంది తెలుగుదేశం పార్టీ, జనసేన ప్రభుత్వమే అని బ్యాక్ లాగ్ పోస్టులన్నీ భర్తీ చేసి, మీ ఉద్యోగులను మీకు ఇచ్చే బాధ్యత చంద్రబాబు తీసుకుంటారు అని హామీ ఇచ్చారు.

## ఉత్తరాంధ్ర గడ్డ మీద ...

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి

భీమిలిలో అటు సముద్రం.. ఇటు జనసముద్రం కనిపిస్తోంది. కురుక్షే త్ర యుద్ధానికి పాండవులు సైన్యం కనిపిస్తోంది. అటు కౌరవ సైన్యం, గజదొంగల ముఠా ఉంది.ఇక్కడ ఉన్న అభిమన్యుడు కాదు. అర్జునుడుని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఉద్ఘాటించారు. ఈ యుద్ధానికి నేను సిద్ధం..మీరు సిద్ధమా...?. ఒంటరి పోరాటానికి తాను సిద్ధం..మీరు సిద్ధమా...?.దుష్టచతుష్టయాన్ని .. గజదొంగల ముఠాని ఓండించడానికి మీరు సిద్ధమా.,?. వచ్చే రెండు నెలలు మనకు యుద్ధమే. ఈరెండు నెలలు మీరు సైన్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్.జగనో మ్హన్ రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం భీమిలి మండలం సంగివలసలో సిద్ధం పేరుతో ఎన్నికల శంఖారావాన్ని ఆయన పూరించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ కురుక్షేత్ర యుద్ధంలో 175కు 175 సీట్లు, 25కు 25ఎంపీ స్థానాలు గెలుపే లక్ష్యమని పిలుపునిచ్చారు. ఈ యుద్ధంలో చంద్రబాబుతో సహ అందరూ ఓడిపోవాలని, మరో 25 ఏళ్ల పాటు మన జైతయాత్రకు శ్రీకారం చుడుతున్నామన్నారు. గత ఎన్నికల్లో టీడీపీకి వచ్చిన 23 స్థానాలు కూడా టీడీపీకి రావున్నారు. 175 స్థానాల్లో పోటీ చేసేందుకు కూడా వారికి అభ్యర్థులు లేరన్నారు.మరో 75 రోజుల్లో ఎన్నికలు జరగబోతున్నాయని, అబద్ధానికి, నిజానికి మధ్య జరుగుతున్న యుద్ధమన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చామనా న్నరు. చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే ధైర్యంలేదు, అందుకే దత్తపుత్రుడిని వెంట వేసుకుని తిరుగుతున్నారని దుయ్యబట్టారు.గతంలో చంద్ర బాబు ఇచ్చిన 10శాతం హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. ఇచా ్ఛపురం నుంచి కుప్పం వరకు చంద్ర బాబు చేసిందేమీ లేదన్నారు. మన మేనిఫెస్టోలోని ప్రతి హామీని నెరవేర్చామన్నారు.ప్రతీ గ్రామానికి సంక్షేమ అందించామని, 56 నెలలు కాలంలో సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించామన్నారు. లంచాలు, వివక్షలేకుండా పారదర్శకంగా పాలన చేశామన్నారు. వెన్నుపోటు చంద్రబాబు పాలనకు, రాజన్న రాజ్యానికి తేడా ఉందన్నారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో మంచి చేయాలని ఆలోచనలేదన్నారు. చంద్రబాబు అండ్ కో పెత్తందార్లు కాబట్టిని ఆయన విమర్శించారు.చం ద్రబాబు సీఎంగా ఉంటే ఏ పల్లె బాగుపడదన్నారు. రుణమాఫీ చేస్తానని చంద్రబాబు రైతులను నిలువునా ముంచారన్నారు. మీ జగన్.. రైతు భరోసా ద్వారా రైతులను ఆదుకున్నారన్నారు. 3,527 ప్రొసీజర్లకు ఆరోగ్యశ్రీని విస్తరించామని, ఒక్క వైద్యరంగంలోనే 53వేల కొత్త నియామకాలు చేపట్టామన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. పేద పిల్లలకు ఇంగ్లీషు చదువును అందుబాటులోకి తీసుకు వచ్చి, అందుకే ఎక క్కడ చూసినా జనగ్ మార్కే కనిపిస్తోందన్నారు. పదవుల్లో, అధికారంలో బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేశామన్నారు. నామినేటెడ్ పదవుల్లో సగం పదవులు బలహీన వర్గాలకే ఇచ్చామన్నారు. స్థానిక సంస్థల పదవులు అన్నింటిలోనూ సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశామన్నారు. లంచాలు, వివక్షలేకుండా రెండు లక్షల 53వేల కోట్లు నేరుగా మీ ఖాతాలోకి వేశామన్నారు. 31లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు, పేదలక సొంతింటి కలను నెరవేర్చామన్నారు. డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చంద్రబాబు మోసం చేశారన్నారు. గత పదేళ్లలో మీ బ్యాంకు ఖాతాను చెక్ చేసుకోండిన్నారు. చంద్రబాబు హయాంలో ఒక్క రూపాయి అయినా మీ ఖాతాలోకి పడిందా? అని ఆయన ప్రశ్నించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా అన్ని వర్గాలకు మంచి చేశామన్నారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూమన పాలనలో కార్యకర్తలకు గౌరవం పెరిగిందన్నారు. కుల, మత పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమం అందించామన్నారు. చంద్రబాబు మోసపూరిత హామీలను ప్రజలు గమనించాలన్నారు. పేదల సొంతింటి కలను సీఎం జగన్ నెరవేర్చారన్నారు. ఈ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భారీగా పార్టీ, నాయకులు, తరలివచ్చారు.





విశాఖ జిల్లా ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సిద్ధం కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణకుమారి తన అనుచరులతో కలిసి సీఎం ప్రోగ్రామంలో పాల్గొన్నారు. అందులో భాగంగా స్పీకర్ తమ్మినేని సీతారాంని మర్యదపూర్వకంగా కలిశారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# ఎన్నికల సంఖారావం బహిరంగ సభ కార్యక్రమంలో ఆడారి ఆనంద్‌కుమార్





విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సిద్ధం కార్యక్రమం (ఎన్నికల శంఖారావం బహిరంగ సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విశాఖజిల్లా తరగపువలస దగ్గరలో మూడు గుళ్ళు జంక్షన్‌లో సంగివలస గ్రామంలో అనిల్ నీరుకోండ ఇంజనీరింగ్ కాలేజీలు ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సిద్ధం బహిరంగ సభ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అదేవిధంగా నియోజకవర్గంలో మీ పనితీరు అమోఘంగా ఉందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈసందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్‌ని అభినందించారు. నియోజకవర్గంలోని వార్డు కార్పొరేటర్లు, అధ్యక్షులు ఇన్చార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ ఇన్చార్జిలు సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి విశాఖలో ఆత్మీయ వీడ్కోలు

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

భీమిలి మండలం సంగివలస పర్యటన ముగించుకొని ప్రత్యేక హెలికాప్టర్లో శనివారం సాయంత్రం 5.55గంటలకు విశాఖ విమానాశ్రయం చేరుకొని అక్కడ నుంచి విజయవాడకు తిరుగు పయానమైన రాష్ట్ర ముఖ్యమంత్రికి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజాప్రతినిధులు పలువురు అధికారులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజిని జిల్లా కలెక్టర్ కె ఎస్ విశ్వనాధన్, ఆర్డీవో హుసేన్ సాహెబ్, ఇతర అధికారులు ముఖ్యమంత్రికి ప్రత్యేక విమానంలో విజయవాడకు తిరుగు పయనమయ్యారు.

# ప్రైవేట్ స్కూళ్ళకు ప్రభుత్వం వ్యతిరేకం కాదు

జగదాంబ,జనవరి 27, ప్రభాతవార్త

ప్రైవేట్ స్కూళ్ళకు వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వ్యతిరేకం కాదని విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ పేర్కొన్నారు. శనివారం సిరిపురం వుడాచిల్డ్రన్స్ ఎరీనాలో అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.రామ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్‌స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (అపుస్మా) స్టేట్‌ఎగ్జిక్యూటివ్ కమిటి మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రైవేటు స్కూళ్ళ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానని, ఏదైనా జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన, విధానాలను అనుసరించి చర్యలు తీసుకుంటానన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలుండాలన్నదే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దీని కారణంగాఉపాధ్యాయులు ప్రత్యేక శిక్షణ, ప్రత్యేక తర్ఫీదు కూడా కష్టమైనా చేస్తున్నారన్నారు. విద్యార్థుల సంక్షేమం, వారి భవిష్యత్ ముఖ్యంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. విపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా ఆయన అను కున్నది చేసి చూపించే వ్యక్తిగా కొనియాడారు. రాష్ట్రంలో 70 లక్షలు పాఠశాలలున్నాయని, దీనిలో 40లక్షలు ప్రభుత్వ పాఠశాలలు, 30 లక్షలు ప్రైవేటు పాఠశాలలున్నాయని పేర్కొన్నారు. ఇటీవల ఒకటో తరగతి, సెకండ్ స్టాండర్డ్ నుంచి ఒకప్రత్యేక విధానంనుఅవలంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రైవేట్ స్కూళ్ళ యాజమాన్యాలకు ఉన్న సమస్యలపై నాయకులు చెప్పిన ప్రతి సమస్యపై అనుకూలంగా వెంటనే స్పందించారు. ఇతరత్రా ఉన్న సమస్యలపై చర్చించేందకు పదిరోజుల్లోపల అధికారులతోను, అసోసి యేషన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసుకుని సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అపుస్మా రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో విశాఖ జిల్లా డిఇఒ ఎల్.చంద్రకళ, అపుస్మా రాష్ట్రస్థాయి కమిటి ప్రతినిధులు బి.జనార్ధనరెడ్డి, ఎ.కృష్ణారెడ్డి, ఎం.విసుబాబరెడ్డి, ఎంవి.రావు, డాక్టర్ఎస్.శ్రీనివాసరావు, ఎంవివి సత్యనారాయణ, జి.శేషగిరిరావు, ఎం.వి.రాజశేఖర్, వివిధ ప్రైవేట్ స్కూళ్ళయాజమాన్యాల నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి విశాఖలో ఘనస్వాగతం

విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ఒక రోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శనివారం మధ్యాహ్నం 3.12గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రులు అధికారులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు వద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజిని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్, అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఏసీపీ నరసింహా మూర్తి తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అనంతరం విశాఖ విమానాశ్రయం నుంచి భీమిలి మండలం సంగివలసలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనేందుకు మధ్యాహ్నం 3.26గంటలకు ప్రత్యేక హెలికాప్టర్లో ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాధ్ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున తదితరులు ఉన్నారు.

## ఒకరిపై ఒకరికి నమ్మకం లేని ప్రతిపక్ష కూటమి

7వ పేజీ తరువాయి..

ప్రశ్నించారు. ఇప్పటికే అన్ని విధాలుగా నిరూపించుకోని దేశంలోనే వేరే ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా గొప్ప పాలన అందించిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే 2024లో నూ కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్న పాలన కేవలం వైఎస్సా ర్సీపీతోనే సాధ్యమని ఆయన అన్నారు.

### పెట్టుబడులు ఆకర్షించడంలో దూసుకుపోతున్న ఏపీ...

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి ఫలితంగా ఎలక్ట్రానిక్ రంగంలో పెట్టుబడులు ఆకర్షించడంలో ఏపీ దూసుకుపోతొందని గడిచిన నాలుగున్నర ఏళ్లలో ఏకంగా 24భారీ ఎలక్ట్రానిక్ తయారీ కంపెనీలు ఏపీకి వచ్చాయని విజయసాయిరెడ్డి తెలిపారు ఇప్పటికే 19 దిగ్గజ కంపెనీలు తమ ఉత్పత్తులు ప్రారంభించాయని అన్నారు. అలాగే విశాఖ జీఐఎస్ సదస్సులో మరో 23ఒప్పందాలు జరిగాయిని తద్వారా రూ. 15.711కోట్లు పెట్టుబడులు 55140మందికి ఉద్యోగావకాశాలు లభించినున్నాయని అన్నారు. కొప్పర్తిలో కొత్తగా 801ఎకరాల్లో రూ. 749కోట్లతో వైఎస్సార్ ఈఎంసీ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

### మెరుగైన భవిష్యత్తు కోసం ఏపీలో ప్రపంచ స్థాయి విద్య...

ఢిల్లీ రిపబ్లిక్ దినోత్సవ వేడుకల్లో ఏపీ ప్రగతి రథ ప్రదర్శన ద్వారా రాష్ట్ర పాఠశాల విద్యలో చోటు చేసుకున్న సమూల మార్పులు రాష్ట్రంలో విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఏ విధంగా పోటీపడగలరనే అంశాలను కంటికి కనిపించినట్లు చూపించిందని అన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం కృషి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిబద్ధతకు ఉదాహరణని అన్నారు. మెరుగైన రేపటి తరాల భవిష్యత్తు కోసం సీఎం జగన్మోహన్‌రెడ్డి పడుతున్న శ్రమను తెలియజేస్తోందని అన్నారు.

### ప్రత్యర్థుల కుతంత్రాలను చిత్తు చేసే విధంగా శ్రేణులకు సీఎం దిశానిర్దేశం...

ప్రత్యర్థుల కతంత్రాలకు చిత్తు చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు దిశనిర్దేశం చేశారని ఈమేరకు శని వారం విశాఖ జిల్లా భీమిలిలో నిర్వ హించిన సిద్ధం కార్యక్రమం వేదికగా ఎన్నికల సమర శంఖారావం పూరించారని అన్నారు. రాష్ట్రంలో నాలుగు ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలతో నాలుగు భారీ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ, 25 లోక సభ నియో జకవర్గాల్లో వైఎ స్సార్సీపీ గెలుపే లక్ష్యంగా ఎన్నికల సమరానికి సీఎం జగన్మోహన్‌రెడ్డి శంఖారావం పూరించినట్లు విజయసాయిరెడ్డి తెలిపారు.

సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం సిటిలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న రిపోర్టర్లకు సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— ఇంటర్ లేదా డిగ్రీ
— స్థానికంగా నివాసం
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

సీనియర్ స్టాఫ్ రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

జీవీఎంసీ, విఎంఆర్‌డిఏ, కలెక్టర్ ఆఫీస్

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 05-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం -530016



భీమిలి సంఘీ వలస హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూలబోకేతో ఘన స్వాగతం పలికారు. విశాఖపట్నం, ప్రభాతవార్త



ఎన్నికల నగారా మోగించిన వైఎస్సార్సీపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్షలాది మంది కార్యకర్తల మధ్య ఉత్తరాంధ్ర నుంచి కనివిని ఎరుగని రీతిలో సమర శంఖం పూరించిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి. ఎమ్మెల్యేలు, ఎంపీలు, చైర్మన్లు, వైసీపీ ముఖ్యనేతలు, లక్షలాది కార్యకర్తల మధ్యమమున వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ఢమరుకం మోగించిన ముఖ్యమంత్రి ఆనంద మహోత్సవంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి -విశాఖపట్నం - ప్రభాతవార్త

# ఉత్తరాంధ్ర గడ్డ మీద ఎన్నికలకు సిద్ధం..



ఎన్నికల శంఖారావాన్ని పూరించిన సీఎం జగన్
-అటు సముద్రం..ఇటు జనసముద్రం
-అటు కౌరవ సైన్యం.. ఇక్కడ ఉన్న అభిమన్యుడు కాదు..అర్జునుడు
-ప్రతిపక్షాలకు చురకలు -గజదొంగలు ముఠాను ఓడించేందుకు ఒంటరి పోరాటం : సీఎం జగన్ ఉద్ఘాటన

6లో

## ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి విశాఖలో ఘనస్వాగతం



6లో



సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శివనందేష్


## జగన్ సర్కార్‌పై ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా ఫైర్



విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త

ఎన్నికల నోటిఫికేషన్‌కు ఒక నెల రోజుల సమయంలో డిఎస్‌సి నోటిఫికేషన్ అంటూ రాష్ట్రంలో మరోక్తొ మోసానికి తెర తీశారని మాజీ మంత్రి టీడీపీ నాయకులు గంటా శ్రీనివాసరావు ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పుడు నోటిఫికేషన్ ఇస్తే పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తారు అని ప్రశ్నించారు. ఎప్పుడు పోస్టులు భర్తీ చేస్తారు అని ఎదురు ప్రశ్నించారు. ఎన్నికలు సమయానికి ఎన్ని రోజులని మభ్యపెడతారు..? ఒక ప్రణాళిక లేకుండా ఎన్నికల ముందు నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల్ని మోసం చేస్తున్నారని అన్నారు. ఇదంతా ఎన్నికల జిమ్మిక్కు కాకా మరేమిటి జగన్మో హన్‌రెడ్డి అని టిట్వర్ వేదికగా ఘాటుగా విమర్షిం చారు. రాష్టం లోని నిరుద్యోగులు అధైర్యపడాల్సిన అవసరం లేదు... భవిష్యత్తు మనదే అని భరోసా ఇచ్చారు. రేపు అధికారంలోకి మిగతా 6లో







75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి డా. కావూరు సాంబశివరావు తాత ఆధ్వర్యంలో ఏలూరులో భోగాపురం వద్ద జాతీయ రహదారి పక్కన నిర్మించిన 236అడుగుల భారీ జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కావూరు కుటుంబ ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థకు రూ.10కోట్లతో పాటు జెండా ఏర్పాటు చేసిన ప్రాంగణాన్ని విరాళంగా అందజేయడం జరిగింది. భారతరాజ్యాంగం ప్రజాపాలన మొదలైన రోజును ఇలా పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చింది.

## ప్రైవేట్ స్కూళ్ళకు ప్రభుత్వం వ్యతిరేకం కాదు

### విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ



6లో

## ఒకరిపై ఒకరికి నమ్మకం లేని ప్రతిపక్ష కూటమి

### రాష్ట్ర ప్రజలు వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని బలంగా కోరుకుంటున్నారు : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జనవరి 27, ప్రభాతవార్త


అధికార దాహంతో ఏర్పడ్డ ప్రతిపక్ష కూటమిలో ఒకరిపై ఒకరికి నమ్మకం లేదని ఇటీవల ఆయా పార్టీలు ఒకరినొకరు సంప్రదించకుండా వేర్వేరుగా అభ్యర్థులను ప్రకటించడంతోనే అర్థమయ్యిందిని వారిలో వారికే నమ్మకం లేనప్పుడు రాష్ట ప్రజలు వారిని ఏ విధంగా నమ్మగలరని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయి సాయిరెడ్డి అన్నారు. శనివారం సోషల్ మీడియా లో పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు ఈవైఫల్యం కేవలం ట్రైలర్ మాత్ర మేనని కూటమినే నడిపించలేని వారు రాష్ట్రాన్ని ఏ విధంగా నడిపిస్తారని అటువంటి వారిని ప్రజలు ఏ విధంగా నమ్మగలరని మిగతా 6లో


## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఘనస్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు ఎంవివి, జీవీ



6లో

# బ్లైండ్ గేమా...?..మైండ్ గేమా...?.







విజయనగరం, జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి

"ఆడుదాం ఆంధ్రా" అనే టైటిల్‌ని ఎవరు ఏ ముహూర్తాన పెట్టారో గానీ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ పొలిటికల్ గేమ్ మొదలెట్టేశాయి...జన జీవన స్రవంతిలోని లేని, జన బలం అస్సలు లేని పార్టీలు కూడా వడి వడిగా ఎన్నికల దిశగా అడుగులు వేస్తున్నాయి...ఏపీలో దాదాపు అ ఒపశయ్య మీదున్న కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు కూడగట్టేందుకు ఆ పార్టీ ఏకంగా వైఎస్ తనయ షర్మిలను పీసీసీ చీఫ్ అనే బొట్టు పెట్టి ఎన్నికల బరిలోకి వదిలింది...తెలంగాణాలో ఫెయిల్ అయ్యాననో లేక ఏపీలో జగనన్నని ఫెయిల్ చేద్దామనో రాష్ట్రంలో అడుగు పెడుతూనే షర్మిల రాజకీయాల్లో కాక రేపారు...తూటాల్లాంటి మాటల బాణాలతో జగన్‌ని తూర్పారబడుతూనే మధ్య మధ్య చంద్రబాబుకి, బీజేపీకి కూడా చురకలంటిస్తున్నారు...కాంగ్రెస్‌లో కాకలు తీరిన యోధులెంతోమంది ఉన్నా, గతంలో ఎవరు ఎన న్నా, ఎంతేసి మాటలన్నా పెద్దగా పట్టించుకోకుండా లైట్‌గా తీసుకున్న వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు షర్మిల డైలాగ్ వార్‌కి మాత్రం చాలా స్పీడ్‌గా రియాక్ట్ అవుతున్నారు...ఆమెని గానీ ఆమె మాటలని గానీ సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదంటూనే స్ట్రాంగ్ కౌంటర్లిస్తున్నారు...వైఎస్ తనయగా, జగన్ సోదరిగా ఆమెకు ఎంతో కొంత ఇమేజ్ ఉందనేది మాత్రం నిర్వివాదాంశం... బహుశా ఈ కారణంగానే ఆమె యాక్షన్‌కి వైసీపీ రియాక్షన్ ఇస్తోంది... షర్మిలకు ఆ మాత్రం సీన్ లేదని భావించినప్పుడు, ఆమె ప్రభావం ఎన్నికల్లో ఉండదని, ఉండ బోదని ప్రగాఢంగా విశ్వసించినప్పుడు వైసీపీ రియాక్ట్ అవ్వక్కర లేదనీ, ఆ పార్టీ మాజీ మంత్రులు, ప్రస్తుత మంత్రులు ఇంతగా బీరాలు పలకాల్సిన అవసరం అంతకంటే లేదనే వాదన బాహాటం గానే వినవస్తోంది...వైసీపీ నేతలు పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా వచ్చే ఎన్నికల్లో షర్మిల ప్రభావం తమ పార్టీ మీద ఎంతో కొంత ఉంటుందేమోనని చాలా మంది అంతర్మథనానికి గురవుతున్నారు...ఇదిలా ఉండగా టీడీపీ-జనసేన పొత్తు అంశం కూడా రాజకీయ వర్గాలతో పాటు జనాన్ని కూడా కన్ఫ్యూజన్‌లోకి నెట్టేస్తోంది...ఏ నలుగురు గుమికూడి మాట్లాడుకుంటున్నా దీనిపైనే చర్చ..రచ్చ...చంద్రబాబు రెండు సీట్లు ప్రకటించడంతో ప్రతి చర్యగా పవనుడు తానో రెండు సీట్లు ప్రకటించడం రెండు పార్టీల్లోనే కాకుండా రాజకీయ వర్గాల్లో సైతం సంచలనమైంది... సర్వత్రా చర్చనీయాంశమైంది...ఈ ఇద్దరూ ప్రకటించిన రెండు సీట్ల పంచాయితీకి అగ్నికి ఆజ్యం పోసినట్టు పవనుడి రెండో అన్నయ్య నాగబాబు చేసిన కామెంట్ మరింత వైరల్ అయింది...అసలు టీడీపీ-జనసేన మధ్య పొత్తు కుదురుతుందా, సీట్ల సర్దుబాటు అవుతుందా లేక ఇంతకాలం ఆ రెండు పార్టీల మధ్య కొనసాగిన లవ్ ఎఫైర్ ఫెయిల్ అవుతుందా అని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది...ఇదే క్రమంలో ఏం జరిగితే ఏ పార్టీ ప్రభావం ఎలా ఉంటుందీ, పరిణామ క్రమం ఎలా ఉంటుందీ, ఎవరికి లాభం, ఎవరికి నష్టం అనేదానిపై కూడా కూడికలు, తీసివేతలను బేరీజు వేసుకుంటూ ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు...కాగా మరి కొంతమంది మరో అడుగు ముందుకేసి ఇదంతా చంద్రబాబు-పవనుడు "కడుపులో కత్తులు పెట్టుకుని కౌగలించుకోవడం" కాదని, బ్లైండ్ గేమ్ అంతకంటే కాదని వైసీపీని కన్ఫ్యూజ్ చేసేందుకు ఇద్దరూ కలిసి ఆడుతున్న మైండ్ గేమ్ అని కూడా వ్యాఖ్యానిస్తున్నారు...మరో పక్క వైసీపీలో జరుగుతున్న పరిణామాలు కూడా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులకి, నాయకులకి, కార్యకర్తలకి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి...ఎవరి సీటు పదిలమో ఎవరికీ అర్థం కాక జుత్తు పీక్కుంటున్నారు...ఎవరిని ఎక్కడి నుంచి ఎక్కడికి పంపిస్తారో తెలియక మల్లగుల్లాలు పడుతున్నారు...ఓ పక్క వై నాట్ 175 అంటూనే మరో పక్క ప్రతిష్టాత్మకంగా మారిన ఎన్నికల వేళ ఛత్రపతి సినిమాలో ప్రభాస్ డైలాగ్ లాగా "వాడు పోతే వీడు-వీడు పోతే వాడు " అనే చందంగా ఈ డెప్యుటేషన్లేమిటో, ట్రాన్స్ఫర్లేమిటో ఇలా ఎందుకు జరుగుతోందో వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలకు అంతు చిక్కడం లేదు...ఇదంతా జగన్నాటకంలో భాగమని కొందరు, చంద్రబాబు-పవనుడు ఆడుతున్న పొలిటికల్ గేమ్ వ్యూహానికి ప్రతి వ్యూహంగా జగన్ కూడా మైండ్ గేమ్ ఆడుతునా న్నరని మరికొందరు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.. జగన్ సూత్రధారిగా అంతా తానే అయి నడిపిస్తున్నప్పుడు మనం పాత్ర ధారులం, నిమిత్తమాత్రులమే తప్పించి మనం చేసేదీ, చేయగలిగేదీ ఏమీ లేదని ఇంకొందరు వైరాగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు... గమనార్హం ఏంటంటే, జాతీయ పార్టీ అంటూ చంకలు గుద్దుకుంటున్న బీజేపీ మాత్రం ఎన్నికల్లో ఏం చెయ్యాలో, ఎలా చెయ్యాలో, అసలు చెయ్యాలో వద్దో తెలియక బిత్తర చూపులు చూస్తూ ఆటల్లో అరటి పండులా మారిపోయింది... వెరసి,...మొత్తం మీద అన్ని రాజకీయ పార్టీలు మొదలుపెట్టిన పొలిటికల్ గేమ్‌ని, పూటకో విధంగా రోజుకో రకంగా మారుతున్న రాజకీయ సమీకరణలు, పరిణామాలతో పాటు ఆసక్తికర సంఘటనలు, సన్నివేశాలను ప్రజలు కళ్ళారా చూస్తూ..చెవులారా వింటూ నిశితంగా అవలోకిస్తున్నారు...దీర్ఘంగా ఆలోచిస్తూ.. రానున్న యుద్ధానికి మేము సైతం సిద్ధం అంటున్నారు...!!.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## ఇసుక ట్రాక్టర్ సీజ్ : ఎస్.ఐ జ్ఞాన ప్రసాద్

రామభద్రపురం, జనవరి 27 ప్రభాతవార్త



మండల పరిధిలో జాతీయ రహదారిపై రొంపల్లి బస్టాండ్ వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసి కేసు నమోదు చేశామని స్థానిక ఎస్.ఐ వి.జ్ఞానప్రసాద్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా పారాదిగెడ్డ నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ఎస్.ఐ కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశామన్నారు.

## ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

పార్వతీపురం, జనవరి 27 ప్రభాతవార్త



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతీ ఒక్కరూ బాగస్వాములు కావాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి.జగన్మోహరావు కోరారు. శనివారం అడ్డాపుశీల గ్రామాన్ని సందర్శించి అక్కడ డ్రైడే కార్యక్రమాల నిర్వహణ తీరును పలు వీధుల్లో సందర్శించి పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటానికి ఆస్కారం ఉన్న వాడని, పాడైపోయిన వస్తువులు, బాటిల్స్ ఉపయోగంలో లేని రుబ్బురోళ్లు, నీటి డ్రమ్ములు, కుండీలు తదితరాలు పరిశీలించారు. వీధి కాలువల్లో చెత వేయరాదని అందువల్ల నీరు నిల్వ ఉండిపోయి దోమల వ్యాప్తికి కారణమవుతుందని అక్కడ ప్రజలకు సూచించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతీ ఒక్కరూ బాగస్వాములు కావాలని తద్వారా దోమల వ్యాప్తి తగ్గి వ్యాధులు దరి చేరకుండా ఆరోగ్యాపాన్ని కాపాడుకోవచ్చున్నారు. సిబ్బంది సమన్వయంతో డ్రైడే కార్యక్రమాలు నిర్వహించి పరిసరాల శుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని డాక్టర్ జగన్ మోహన్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంఒ సూర్యనారాయణ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సమావేశం

పాచిపెంట,జనవరి 27 ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శనివారం మండల సర్వసభ్యసమావేశం ఎంపిపి బి.ప్రమీల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. అధిక సంఖ్యలో సమావేశానికి వివిధ శాఖల అధికారులు సమావేశం ప్రారంభం తరువాత కాస్త ఆలస్యంగా అధికారులు హాజరవ్వడం జరిగింది. గత సమావేశంలో ప్రజాప్రతినిధులు నిలదీశారు. ఎంపిడివో లక్ష్మి కాంత్ వైస్ ఎంపిపిలు, పాచిపెంట ఎంపిటిసి సభ్యుడు దండి ఏడుకొండలు, ఐసిడిఎస్ పిఒ అనంతలక్ష్మి, ఐటిడిఎ ఏఈ సత్యనారాయణ, విద్యుత్‌శాఖ ఏఈ మండల విద్యాశాఖాధికారి 2 పాచిపెంట జి.ఎస్.పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఐకెపి ఏపిఎం జయకుమార్, ఉపాధి హామీ ఏపీఒ మహేష్, మండల పశువైద్యాధికారి మంచాల వెంకటరమణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వివిధ శాఖాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కులగణన శతశాతం చేయడానికి కృషి

రామభద్రపురం, జనవరి 27 ప్రభాతవార్త



మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కులగణన సర్వే చురుకుగా కొనసాగుతుందని ఎంపిడిఒ రమామణి అన్నారు. ఈ నెల 29కు శతశాతం చేయడానికి కృషి చేస్తామని ఆమె అన్నారు. మండల పరిధిలో 22 పంచాయతీల్లోనూ వాలంటీర్లు సచివాలయాల సిబ్బందితో కలిసి కులగణన సర్వే 90 శాతం పూర్తి చేశారని, మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నందున పూర్తి చేయాలని ఆదేశించమైందన్నారు. కొన్ని ఇళ్ల తాళాలు వేసి ఉండటం, కొందరు వలస వెళ్ళడం వల్ల పూర్తిగా జరగడంలేదని ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు వాటిని కూడా పూర్తిగా సర్వే చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

## రెస్కోను విలీనం చేసి విద్యుత్ వినియోగదారులకు ద్రోహం

గరివిడి, జనవరి 27 ప్రభాతవార్త



చీపురుపల్లి రెస్కో సంస్థను బోర్డులో విలీనం చేసి చీపురుపల్లి నియోజవర్గ విద్యుత్ వినియోగదారులకు మంత్రి బొత్స ద్రోహం చేశారని చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున ఆరోపించారు. చీపురుపల్లి రెస్కో కార్యాలయం వద్ద అధిక విద్యుత్ బిల్లు వసూలుకి నిరసనగా శనివారం జిల్లా టీడీపీ అద్యక్షుడు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు పెద్దఎత్తున దర్నా నిర్వహించారు. అధిక బిల్లులపై వారు అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి ఈ ప్రాంత ప్రజలు, రైతులకు విద్యుత్ సేవలు అందిస్తున్న సంస్థను ఎందుకు ఏపిఈపిడిసీఎల్‌లో విలీనం చేస్తున్నారని నిలదీశారు. రెస్కో విలీనంపై మంత్రి బొత్స తికమక సమాధానాలు చెబుతూ నియోజవర్గ ప్రజలను అయోమయం గురిచేస్తున్నారన్నారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ బహిరంగంగా 59 ఎనరీజ అసిస్టెంట్లు పోస్టుల నియామకాలలో అవినీతి జరిగిందని, నకిలీ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. వీటిపైన మంత్రి బొత్స సత్యనారాయణ, రెస్కో అధికారులు ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణకు చిత్తశుద్ధి ఉంటే విజిలెన్ విచారణ రిపోర్ట్‌ను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. జూనియర్ లైన్‌మేన్‌లో తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నాగార్జున డిమాండ్ చేశారు. నిరసన ఆందోళనలో చీపురుపలి నియోజవర్గ దేశం నాయకులు పైల బలరాం, రౌతు కామునాయుడు, సారిపాక సురేష్, యజ్జిపురపు సత్యం, అరతి సాహు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామారావుకు అభినందనలు వెల్లువ

గరివిడి, జనవరి 27 ప్రభాతవార్త



నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ ఆదర్శంగా నిలిచే గరివిడి మండల విద్యాశాఖాధికారి పి.రామారావుకి జిల్లాస్థాయి ఉత్తమ విద్యాశాఖాధికారిగా అవార్డు లబించడం పట్ల పలువురు అభినందలతో ముంచెత్తారు. వృత్తికి న్యాయం చేస్తూ నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచే రామారావు సేవలు అమోఘమని పలువురు కొనియాడారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డు పొందడం పట్ల మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, వివిధ సంస్థలు ప్రతినిధులు అభినందనలు అందించారు. ఉత్తమ సేవలకు లభించిన పురస్కారంగా పలువురు అభివర్ణిస్తూ మరిన్ని అవార్డులు, రివార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు.

## సీఎం సభకు తరలి వెళ్ళిన వైసిపి నాయకులు

బొబ్బిలి, జనవరి 27 ప్రభాతవార్త

సీఎం సభకు బొబ్బిలి నియజకవర్గ ఎమ్మెల్యే శంబంగి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మేము సైతం సిద్ధం అంటూ తరలి వెళ్ళారు. ఈ సభకు ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళారు.

## ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, జనవరి 27 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షతో ప్రవేశ పెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శనివారం మండలంలోని గోపాలపల్లిలో మండల పరిషత్ పాఠశాల వద్ద గోపాలపల్లి సీతారాంపురం గ్రామాలకు సంబందించి నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ రఘురాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ముఖ్యంగా విద్య వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశ్యంతో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 25 లక్షలకు పెంచారని తెలిపారు. అనంతరం పలువురు రోగులతో మాట్లాడారు. ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాజు, స్థానిక సర్పంచ్ ఎ.మహేశ్వరరావు, ఎంపిటిసి జి.సన్యాసప్పుడు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చిన్నశ్రీను సోల్జర్స్: అధ్యక్షురాలు సిరిసహస్ర

విజయనగరం అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త



పార్వతీపురం జిల్లా బూర్జి గ్రామానికి చెందిన చిన్నశ్రీను సోల్జర్స్ సంస్థ సభ్యుడు సూరుమల్లు అశోక్‌కుమార్ వారి తండ్రి ఇటీవల మరణించడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ వైఎస్సార్ సిపి జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు కుమార్తె సిరిసహస్ర శనివారం వారి గృహానికి వెళ్ళి కుటుంబీకులను పరామరించి వారి ఆత మ్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అలాగే బొబ్బిలి పట్టణం తెర్లాంలో పదవీ విరమణ పొందిన హిందీపండిట్ గేదెల అప్పలనాయడు ప్రథమవర్థంతి సందర్భంగా వారి కుమారుడు గేదెల వెంకటరమణ గృహానికి వెళ్ళి వారి కుటుంబీకులకు సానుభూతిని తెలియజేశారు. అనంతరం బాదిత కుటుంబాలు ఏర్పాటు చేసిన అన్నదానం, దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తెర్లాం ఎంపిపి నర్సిపల్లి ఉమాలక్ష్మి, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోటవాసు, కార్యదర్శి జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## అదితి గజపతిరాజును కలిసిన ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్

విజయనగరం అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త



విజయనగరం ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షలు మొల్లెటి చిన్నారావు ఆధ్వర్యంలో సుమారు 200 మంది అసోసియేషన్ సభ్యులు శనివారం విజయనగరం నియోజకవర్గ తెలుగు దేశంపార్టీ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజును కలిశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నారావు, కార్యదర్శి సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వర్కర్స్ సంవత్సరంలో ఆరు నెలలు మాత్రమే పని ఉంటుందని, మిగతా రోజుల్లో ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నామని, వృత్తి భద్రత లేకపోవడం వల్ల వేరో వృత్తిలోకి వెళ్ళి పోతున్నామని ఆమె వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా ఎదుర్కొంటున్న సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ తెలుగుదేశంపార్టీకి పూర్తిగా మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితిగజపతిరాజు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వర్క్ అనేది అత్యంత ప్రమాదకరమైనదని, అయినప్పటికీ మీ వృత్తిని మీరు గౌరవిస్తూ చేస్తున్న సేవలు గొప్పవని మీరు అందజేసిన వినతి పత్రాన్ని మా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు పంపించి ఈ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తామన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యేంతవరకు కృషి చేయాలని అప్పుడే సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఎలక్ట్రికల్ సభ్యులు పాల్గొన్నారు.

## బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ

విజయనగరం అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం విజయనగరం పట్టణంలో గల 18,19 డివిజన్లలో గల హుకుంపేట, లంకాపట్నం ప్రాంతాల్లో విజయనగరం నియోజకవర్గం ఇన్‌చార్జి పూసపాటి అదితిగజపతిరాజు ఇంటింట ప్రచారం చేసి పార్టీ ముద్రించిన కరపత్రాలను ప్రతీ ఒక్కరికీ అందజేసి రానున్న రోజుల్లో తెలుగుదేశంపార్టీ, జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీలు ఈ కరపత్రంలో ఉన్నాయని ఇవన్నీ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విధంగా ఉన్నాయన్నారు. తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడాలంటే ప్రజలంతా ఓట్లు వేసేటప్పుడు ఆలోచించి వేయాలని కోరారు. అలాగే నాయకులు, కార్యకర్తలు తమ సమీప ప్రాంతంలో ఉన్న ప్రజలందరిని అవగాహన పరచాలని తెలుగుదేశం పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల పార్టీ అని ఈ వర్గాలు బాగుపడాలని దివంగత నేత అన్న నందమూరి తారకమారావు ప్రవేశపెట్టిన పార్టీ అని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, 18,19 వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు పంటలతో పలు లాభాలు

గరుగుబిల్లి, జనవరి 27 ప్రభాతవార్త



తోటపల్లి గ్రామంలోని విశ్రాంత ఉపాధ్యాయుడు శ్రీరాములు మాస్టార్ క్షేత్రంలో పలు పంటలను శనివారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏటీఎం మోడల్ (ఏటీఎం) మోడల్‌లోని మట్టి పరుపులపై వేసుకున్న పలు పంటలు అయిన వంగ, టమాటా, బీర, గొంగూర, తోటకూర, ముల్లంగి, పాలకూర, చిక్కుడు, క్యారెట్, బంతి మొదలగు పంటలు వేసుకుని పంటలు పండించడం, ఇంటి అవసరాలు తీర్చుకోవడమే కాకుండా వారానికి రెండు వేల రూపాయల నుంచి మూడు వేల రూపాయల వరకు మార్కెట్ చేయడం జరుగుతుందని ఏ విధమైన రసాయనికి ఎరువులు పురుగు మందులు వాడుకుండా జీవామృతాలు, కషాయాలు, ద్రావణాలు ఉపయోగించుకోవడం వల్ల ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడం జరుగుతుందన్నారు. నిరంతరం పంటలు నిరంతర ఆదాయం సాధ్యపడుతుందని, జిల్లాలోని 15 మండలాల పరిధిలోని గ్రామాలలో ఏటీఎం నమూనాలు కార్యకర్తలు వేస్తూ రైతులచే వేసేటట్లు చేయాలని కార్యకర్తలకు సూచించడం జరిగింది. అన్ని రకాల పంటల నుంచి ఆదాయం వస్తుందని, ఏడాది పొడవునా భూమిని కప్పి ఉంచడం వల్ల సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందని అన్ని రకాలు పోషకాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీరాములు మాస్టారు, ఎస్ఎఫ్ఎజి అన్నపూర్ణ జి.శ్రీనివాస్, డి.వెంకట్‌నాయుడు, ఎన్.ప్రసాద్, కె.రామకృష్ణ, ఉమ పాల్గొన్నారు.

## నవజీవనంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

సాలూరు, జనవరి 27 ప్రభాతవార్త



సాలూరు పట్టణ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్‌లో మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు (శాంతి) ఆధ్వర్యంలో సామాజిక సేవకురాలు కె.సుధ ఇంకా మాతృభూమి సేవా సంఘం గోపి, ఎస్.వి.ఎస్ సంయుక్తంగా బ్లడ్‌బ్యాంకు వారు పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అందులో భాగంగా దీర్ఘకాలిక రోగులకు నిత్యావసర సరుకులు దుప్పట్లు అందించారు. అలాగే స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం సుధ మాట్లాడుతూ పేదలకు సేవా భావంతో సహాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మేనేజర్ చిన్నమ్మలు మాట్లాడుతూ తిరుపతి నవజీవన్ ట్రస్టు పౌండర్, ప్రెసిడెంట్ కె.శ్రీధర్ ఆచార్య ఆర్థిక సహాయంతో నవజీవన్ హాస్టల్‌లో ఎన్నో ఏళ్ళుగా పేద పిల్లలకు చదువుతో పాటుగా వసతిని అందిస్తున్నామని తెలిపారు. పలు సేవ సంస్థ ప్రముఖులు, సభ్యులు అప్పలనాయుడు, జాగర ఈశ్వర్‌ప్రసాద్, పద్మ, శ్రీదేవి, సురేష్, పండు, కమల తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా సాగిన ఆడుదాం ఆంధ్ర పోటీలు

శృంగవరపుకోట, జనవరి 27 ప్రభాతవార్త



ఎస్.కోట ఆఫీసర్స్‌క్లబ్‌లో మహిళల బ్యాడ్మింటన్ పోటీలను ఎస్.కోట మండల పరిషత్ అధికారి శేషుబాబు, మండల విద్యాశాఖాధికారి బి.నర్సింగరావులు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అయిదు మండలాల మధ్య పోటీలు హోరాహోరీగా సాగాయి. బ్యాడ్మింటన్‌లలో ఎస్.కోట ప్రథమ స్థానంలోనూ, వేపాడ ద్వితీయ స్థానాలు, ఎల్.కోట తృతీయ స్థానం సాధించాయని మండల కోఆర్డినేటర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. డాక్టర్ వరలక్ష్మి సీబీఎస్‌సి పాఠశాల క్రీడా మైదానంలో మహిళల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నియోజకవర్గ క్రీడా కోఆర్డినేటర్ కె.కృష్ణంరాజు ఆధ్వర్యంలో జరిగాయి. అందులో వాలీబాల్ ప్రథమ, ద్వితీయ కొత్తవలస, ఎస్.కోట స్థానాల్లో నిలిచాయి. ఖోఖో విభాగంలో కొత్తవలస, ఎస్.కోట ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నాయి. కబడ్డీ ఎస్.కోట ఎల్‌కోట, కొత్తవలసలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయని శ్రీరాములు తెలిపారు. ఈ నెల 28వ తేదీ ఉదయం పురుషుల క్రికెట్ పోటీలు ఎస్.కోట ప్రభుత్వ బాలుర ఉన్న పాఠశాల ఎస్.కోట క్రీడా మైదానంలో ప్రారంభమవుతాయని, పురుషుల కబడ్డీ సమీఫైనల్స్ డాక్టర్ వరలక్ష్మి సిబిఎస్సీ పాఠశాలలో జరుగుతాయని ఆయన తెలిపారు.

## సీఎం సభకు తరలి వెళ్ళిన వైసిపి నాయకులు

దత్తిరాజేరు, జనవరి 27 ప్రభాతవార్త



దత్తిరాజేరు మండలం నుంచి సీఎం సభకు వైసిపి నాయకులు కార్యకర్తలు శనివారం తరలి వెళ్ళారు. బీమిలిలో నేను సిద్దం జగనన్న కోసం బారీ బహిరంగ సభకు ఉత్తరాంధ్ర మూడు జిల్లాలు నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థాయి నాయకులకు సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడొచ్చని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య అన్నారు. రాష్ట్రంలో వైసిపి పార్టీ ఫ్యాన్ గాలికి ఎవరు తట్టుకోలేరని జోష్యం చెప్పారు. ప్రతి పక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు మన వైపే ఉన్నారని ప్రతి కుటుంబానికి ప్రతి వ్యక్తికి వైసిపి ప్రభుత్వం మేలు చేసిందని ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు మనకే ఉందని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కన్వీనర్లు, వాలంటీర్లు మనం ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు.

## తనయుని జయంతి రోజున పేదలకు సాయం



**గుప్తా మాస్టారు దాతృత్వం**

సంతబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త

పది మంది పేదవారికి సాయమందించి తన తనయుడు ఆత్మకు శాంతి చేకూర్చాలని ముందుకొచ్చారు విశ్రాంతి ఉపాధ్యాయులు గుప్తా మాస్టారు. సంతబొమ్మాళి మండలం కోటబొమ్మాళి రైల్వేస్టేషన్‌కు టంకాల గుప్తా మాస్టారు శ్రీకాకుళం జిల్లాలోని పలు పాఠశాలలో సేవలు అందించి పదవీ విరమణ అనంతరం హైదరాబాద్‌లో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. తన పదవి కాలంలో అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన పలు పాఠశాలలకు జాతీయ నాయకుల విగ్రహాలు, సరస్వతి, వినాయక విగ్రహాలు అందించారు. స్వగ్రామం విడిచి పెట్టినప్పటికి ఊరు పట్ల మక్కువ, స్థానికులపై అభిమానం తగ్గిపోలేదు. ఇందులో భాగంగా తన పుత్రుడు స్వర్గీయ అరవింద్ జయంతి రోజున మన బడి వెల్ఫేర్ అసోసియేషన్ తరపున 10వేల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులను సంస్థ ప్రతినిధులతో శనివారం పేదలకు అందించారు. ఈ సరుకులను గోవిందపురం, వడ్డివాడ, నరసాపురం గ్రామాల్లో నిరుపేదలకు మనబడి సభ్యులు అందించారు. అలాగే మనబడి స్వచ్ఛంద సంస్థలో తాను కూడా శాశ్వత సభ్యులుగా చేరి ఇక ముందు చేపట్టిన కార్యక్రమాల్లో తన వంతు సహకారం చేస్తానని గుప్తా మాస్టారు చెప్పడంతో సంస్థ ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సూరిబాబు మాస్టారు, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా నుంచి ఆంధ్రాకు ధాన్యం తరలింపు!

**ఆమదాలవలస వాసి కీలక వ్యక్తి-ఇక్కడ పంట విక్రయించుకోవడానికి రైతులకు నానా అవస్థలు-చోద్యం చూస్తున్న అధికారులు**

ఆమదాలవలస, జనవరి 27 ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి అన్నదాతలకు సరైన గిట్టుబాటు ధర లభించడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికి అవి తూతూ మంత్రంగా కొనుగోలు చేస్తున్నారు. వివరాల్లో నమోదుకాని రైతులు, కౌలు రైతులు పంట విక్రయించుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. ఇదే అదనుగా దళారులు ఒడిశా ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆంధ్రాలో ఉన్న ప్రముఖ బ్రాండ్‌లు కలిగిన రైసుమిల్లులకు ఇక్కడ నుండే పంపిస్తున్నారు. తక్కువ ధర, అధిక తూకంలో లబ్ధి పొందుతున్నారు. ఎక్కడా తనిఖీలు లేవు, పన్ను అడిగే వారు లేదు. జాతీయ రహదారి మీదుగా ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు యధేచ్ఛగా తరలిస్తున్నారు. ఒరిస్సాలో ఏడాదికి రెండు పంటలు పండటంతో ఏకంగా దళారులు ఆంధ్రా చివరి బోర్డర్‌లో ఉన్న లాడ్జిల్లో ఉండి పగలు నిరంతరం గ్రామాల్లో తిరిగి ఒరిస్సాలో ధన్యాం కొనుగోలు చేసి అక్రమంగా ఆంధ్రాలో రాత్రి సమయంలో తరలిస్తున్నారు. ప్రభుత్వానికి ఎటువంటి రుసుములు చెల్లించకుండా ఈ ధాన్యాన్ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దీని వల్ల ప్రభుతపాదాయానికి ఈ వ్యాపారులు గండి కొడుతున్నారు. దళారులు ఈ అక్రమ ధాన్యం కొనుగోలు చేసినందు వలన మన ఆంధ్రా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు లేక దళారులు చెప్పిందే రేటుకు రైతులు తమయొక్క ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. ఆమదాలవలస పట్టణానికి చెందిన వ్యాపారస్తుడు కొందరు దళారుల సహాయంతో ఒరిస్సాలో ధాన్యాన్ని కొనుగోలు చేసి రాత్రి సమయంలో ఆమదాలవలస నుండే అక్రమంగా తరలిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఎటువంటి వే బిల్లులు లేకుండా ప్రముఖ పేరు పొందిన రైస్ మిల్లులకు తరలిస్తున్నారు. ఈవ్యాపారస్తుడు ఇటీవల ఒక రైస్ మిల్లును లీజుకు తీసుకుని వాటి పేరుతో దందాను సాగిస్తున్నాడని తోటి రైస్‌మిల్లర్లు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పేదల బియ్యాన్ని అక్రమంగా కొనుగోలుచేసి అందులో కలిపి ఎఫ్‌సిఐ, వేరే హౌసింగ్ గొడౌన్‌లకు ఇస్తున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంతా జరగుతున్నా సంబంధిత అధికారులు అటు దిశగా కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇక్కడ జరుగుతున్న అక్రమ వ్యాపారానికి కొరడా ఝుళిపించాలని పలువురు కోరుతున్నారు.

## ఈఓపిఆర్‌ఓకు ఉద్యోగులు ఆత్మీయ సత్కారం



ఆముదాలవలస, జనవరి 27 ప్రభాతవార్త

ఆముదాలవలస మండల విస్తరణాధికారి దుంపల గోవిందరావుకు శనివారం ఆత్మీయ సత్కారం జరిగింది. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ ఈఓపిఆర్‌డిగా అవార్డు పొందిన నేపథ్యంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది ఈ గౌరవ సత్కారం చేశారు.ఎంపీడీఓ వాసుదేవరావుతో పాటు అధికారులు పాల్గొని గోవిందరావుకు అభినందనలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సంతబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలోని నౌపడ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు ఆదివారం అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్‌శాఖ ఏఈ ఎం.శివకుమార్ శనివారం తెలిపారు. ఫీడర్ల మెయింటెనెన్స్ వర్క్ చేపడుతున్న నేపథ్యంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పవర్ సరఫరా ఉండదని అన్నారు. కావున వినియోగదారులు గమనించాలని కోరారు.

## నియోజకవర్గస్థాయి క్రికెట్ క్రీడలో సత్తా చాటిన కుంటిభద్ర యూత్



కొత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త

ఇటీవల వైకాపా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం గురించి పాఠకులకు తెల్సిందే. ఈ నేపథ్యంలో కొత్తూరు మండలం కుంటిభద్ర గ్రామానికి చెందిన క్రికెట్ యూత్ శనివారం జరిగిన నియోజకవర్గస్థాయి పోటీలో విజయం సాధించడం పట్ల కుంటిభద్ర సర్పంచ్ ప్రతినిధి ఆగతముడి పావని రంజిత్‌కుమార్‌తో పాటు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెల్పడంతో హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గస్థాయిలో విజయం సాధించడంతో జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించిన గ్రామానికి ప్రత్యేక వన్నె తెచ్చినట్లు సర్పంచ్ ప్రతినిధి పావని రంజిత్‌కుమార్ ప్రత్యేక ప్రకటనలో స్థానిక విలేకర్లకు తెలిపారు.

## కొత్తూరు ఎంఎంఎస్ కార్యాలయంలో డివిజన్‌స్థాయి సమీక్ష సమావేశం



కొత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త

కొత్తూరు స్థానిక మండల మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో డివిజన్‌స్థాయి సమీక్ష సమావేశం ఏపీ సిఎన్‌ఎఫ్ ప్రాజెక్టు కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. సమీక్ష సమావేశానికి బిబిఐఎ ఎన్‌ఎఫ్ఏ మనులయ్య, బిటిఐఎమయి వెలుగు ఏపీఎం ఆర్.వి.రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు ప్రగతి గురించి సమీక్షలో చర్చించినట్లు ఎంటి సూర్యనారాయణ తెలిపారు. అలాగే రైతులను పెరుగుతున్నారు కానీ విస్తీర్ణంలో తక్కువ ప్రగతి ఉన్నందున మిగిలిన భూమి కూడా పూర్తిగా ప్రకృతి వ్యవసాయ భూమిగా మార్చాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం ఏపిఎం ఆర్.వి.రమణ మాట్లాడుతూ ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది ఐకెపి సిబ్బంది అందరూ ఒకరికొకరు సమన్వయంతో పని చేసుకుంటూ సహాయ పడాలని ఏపిఎం తెలిపారు. వీటితో పాటు మార్కెటింగ్ విషయంలో పసుపు, కంది, చిరుధాన్యాలు, జీడి, పప్పు ధాన్యాలు వంటి పంటలు ఎటువంటి కెమికల్స్ లేకుండా పండించిన పంటలపై మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి తెలియజేయడం జరిగింది. అలానే ప్రొసెసింగ్ యూనిట్స్ ఎవరికైనా కావాలి అనుకుంటే సంబంధిత మండల ఏపిఎంను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏపిడి ఆర్.వి.రమణ, బిబిఐఎ ఎన్ఎఫ్ఎ మనులయ్య, మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, చిన్నమ్ముడు, కొత్తూరు ఏపిఎం జనార్దనరావు, ఐకెపి సిసిలు, ఐదు మండలాల నుంచి యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బిసిఆర్‌పిలు, ఇతర సిబ్బంది హాజరయ్యారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు



పాతపట్నం, జనవరి 27 ప్రభాతవార్త

పాతపట్నం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎస్.వి.జగన్మోహన్‌కు చేసిన సేవలకు గాను అవార్డు లభించింది. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

## 6వ వార్డులో వైఎస్సార్ బీమా పంపిణీ



ఇచ్ఛాపురం, జనవరి 27 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 6వ వార్డు సింధిరివీధిలో వైఎస్సార్ బీమా పరిహారం పంపిణీ చేశారు. గిరాయి వారి మృతి చెందడంతో బీమా గిరాయి భైరమ్మకు 10వేల రూపాయల బీమా నగదు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ, టౌన్ యూత్ ప్రెసిడెంట్ పరపటి కోటేశ్వరరావు, పరపటి దానయ్య,రమేష్, భగవాన్, దుర్యోధనపండిట్, గుంటా యాదవేంద్రరావు, సింధిరి యోగేష్, మరిడి భానుమతి, వెంకటరావు, మోహన్, సచివాలయం అడ్మిన్ షేక్ జీనత్, వలంటీర్లు మణి, ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్‌సీపీ పార్టీ కోశాధికారి లోతుగెడ్డ



పాతపట్నం, జనవరి 27 ప్రభాతవార్త

భీమిలిలో జరిగిన వైఎస్సార్ సీపీ పార్టీ సిద్ధం అనే కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ సీపీ పార్టీ కోశాధికారి, పాతపట్నం సీనియర్ నాయకులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, హిరమండలం ఎంపీపీ ప్రతినిధి మండల ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతిరావు మాస్టారు, పాతపట్నం జెడ్పీటీసీ లింగాల ఉషారాణి, అన్ని మండలాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ

పాతపట్నం, జనవరి 27 ప్రభాతవార్త

పాతపట్నం అమ్మవారి గుడి జంక్షన్‌లో ఏఎస్సై శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా జలుమూరు మండలంకి చెందిన ఇద్దరు వ్యక్తులు ఒరిస్సా నుంచి అక్రమంగా 4800 విలువ గల 7 మద్యం సీసాలు తీసుకు వస్తుండగా వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యం బాటిళ్లను, మోటార్ సైకిల్‌ను స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు.

## సిఎం బహిరంగ సభకు హాజరైన వైకాపా నేతలు



కొత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త

విశాఖ జిల్లా భీమిలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్న భారీ బహిరంగ సభకు మండలం నుంచి పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రైవేటు బస్సులో పెద్ద ఎత్తున స్థానిక వైకాపా నేతలు బయలుదేరి వెళ్లారు.

## ఏకగ్రీవంగా ఏపీసీపీఎస్‌ఈఏ మండల కార్యవర్గం ఎన్నిక



వీరఘట్టం, జనవరి 27 ప్రభాతవార్త

వీరఘట్టం మండల పరిధిలోని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులతో శనివారం వీరఘట్టం బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆర్.ధనుంజయనాయుడు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. సభ్యులంతా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గానికి వీరఘట్టం మండల గౌరవ అధ్యక్షులుగా వారణాశి అన్నాజీరావు, అధ్యక్షునిగా బొత్స రాజేష్, ప్రధాన కార్యదర్శిగా సాశపు కాంతారావు, అసోసియేట్ అధ్యక్షులుగా అల్లు రాంబాబు, అదనపు ప్రధాన కార్యదర్శిగా వి.రాంబాబు, ఆర్థిక కార్యదర్శిగా జే.వి.సూర్యప్రకాష్,జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కె.రమణనాయుడు, ఊలక రవి, పి.వెంకట అప్పలనాయుడు, ఉపాధ్యక్షులు కె.సూర్యనారాయణలతో పాటు మరో 20మందితో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పైడిపునాయుడు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు కె.శంకరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రవి, బి.సంతోష్‌కుమార్, గంగునాయుడు, తూముల సూర్యారావు, చిన్నఅప్పలనాయుడు, వి.రవికుమార్, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న విద్యుత్ చార్జీలపై అభ్యంతరాల స్వీకరణ

వీరఘట్టం, జనవరి 27 ప్రభాతవార్త

విద్యుత్ చార్జీలపై ఈ నెల 29 ఉదయం 10.30 గంటల నుంచి పాలకొండ సబ్‌స్టేషన్ దగ్గర తమ కార్యాలయంలో వినియోగదారుల నుంచి అభ్యంతరాలను స్వీకరించినట్లు విద్యుత్‌శాఖ ఈఈ టి.గోపాలకృష్ణ శనివారం విలేకర్లకు తెలిపారు. విద్యుత్ చార్జీలు రేట్లుపై ఎవరికైనా సందేహాలు ఉంటే నేరుగా వచ్చి అభ్యంతరాలను తెలియజేయవచ్చని ఆయన అన్నారు. వినియోగదారులకు ఎటువంటి సందేహాలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని నివృత్తి చేస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల శ్రేయస్సే తమకు ముఖ్యమని ఆ దిశలోనే తాము, తమ సిబ్బంది కృషి చేస్తున్నామన్నారు. 29న జరిగే సదస్సును వినియోగదారులు సద్వినియోగం చేసుకోవల్సిందిగా ఆయన కోరారు.

## ఆడుదాం ఆంధ్రా క్రికెట్ ఫైనల్ పోటీలు



సంతకవిటి, జనవరి 27 ప్రభాతవార్త

మండలంలో ఆడుదాం ఆంధ్ర క్రికెట్ ఫైనల్‌లో రాజాం టీంకు, హంజరాం టీంకు జరిగిన క్రికెట్ పోటీల్లో మండలస్థాయిలో గెలుచుకుని జిల్లాస్థాయికి ఎంపికవ్వడం జరిగింది. సోమవారం ఫైనల్‌లో పాల్గొనడం జరుగుతుంది. జిల్లాస్థాయిలోకి వెళ్లడం వల్ల గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫైనల్‌లో కూడా గెలిస్తే వాళ్లకి గ్రామస్తులు మంచి బహుమతులు అందజేస్తారని చెప్పడం జరిగింది.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కానిస్టేబుల్ శివకు అవార్డు



రేగిడి, జనవరి 27 ప్రభాతవార్త

మండలం ఉంగరాడమెట్ట పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శివకు అవార్డు లభించింది. 2021 సంవత్సరంనకు గాను విధులు నిర్వహణలో తనదైన శైలిలో ప్రతిభ కనబర్చినందుకు గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పిల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. కానిస్టేబుల్ శివ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి అవార్డు అందజేసినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. అవార్డు అందుకోవడంతో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. అవార్డు గ్రహీత శివకు ఎస్సై ఈ.శ్రీనివాస్, ఎఎస్సై రాజారావు, తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు. తమ సేవలను గుర్తించి అవార్డు అందజేసిన ఉన్నతాధికారులకు కానిస్టేబుల్ శివ కృతజ్ఞతలు తెలిపారు.

## బస్సు నుంచి జారి పడి క్లీనర్ మృతి



కోటబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త

మండల కేంద్రం కోటబొమ్మాళి ఇండియన్ బ్యాంక్ ఎదురుగా శనివారం ఉదయం ఓ ప్రైవేటు బస్సు క్లీనర్ బస్సు ఫుట్‌పాత్ నుంచి జారిపడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే భీమిలిలో జరిగే ముఖ్యమంత్రి సిద్ధం సభకు ప్రైవేటు బస్సులలో, పాఠశాలల బస్సులలో వైసీపీ కార్యకర్తలు తరలి వెళ్లారు. అదే క్రమంలో కోటబొమ్మాళిలోని కార్యకర్తలు తీసుకు వెళ్లేందుకు శ్రీకాకుళంకు చెందిన రామలక్ష్మణ ప్రైవేటు బస్సు వచ్చింది. కొత్తమ్మతల్లి ఆలయం వద్ద కార్యకర్తలను ఎక్కించుకుని అతి కొద్ది సమయంలోనే ఇండియన్ బ్యాంక్ వద్దకు చేరేసరికి ముందు తలుపు వద్ద నున్న ఎచ్చెర్ల మండలం కుశలపురం పంచాయతీకి చెందిన క్లీనర్ ఉప్పాడ లక్ష్మణరావు (48) జారిపోయాడు. మెడపై నుంచి బస్సు టైర్లు వెళ్లడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సు డ్రైవర్ ఉప్పాడ ధనుంజయరావు మృతునికి స్వయనా సోదరుడు. మృతుని కుటుంబం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరిసరాల్లో అద్దె గృహంలో నివశిస్తున్నారు. మృతునికి భార్య శాంతికుమారి, కుమార్తె పవిత్ర, కుమారుడు జగదీష్‌లు ఉన్నారు.విషయం తెలుసుకున్న ఎస్సై ఎస్‌కె.మహమ్మద్ ఆలీ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నారాయణరావుకు నోటీసులు అందజేత



కోటబొమ్మాళి, జనవరి 27 ప్రభాతవార్త

మండలం దంత గ్రామ ఎంపియుపి ప్రధానోపాధ్యాయుడు యుటిఎఫ్ నాయకుడు గొండు నారాయణరావుకు స్థానిక పోలీసులు 149 సిఆర్‌పిసి నోటీసులు శనివారం పాఠశాలలో అందజేశారు. నేడు ఆదివారం రాజమండ్రిలో జరగనన్ను ఓట్ ఫర్ ఓపిఎస్ సభకు వెళ్లవద్దంటూ నోటీసులు ఇచ్చారు.

## ఉత్తమ వసతి గృహ సంక్షేమాధికారిగా రామారావు



కోటబొమ్మాళి,జనవరి 27 ప్రభాతవార్త

సంతబొమ్మాళిలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో వసతి గృహ సంక్షేమాధికారిగా విధులు నిర్వహిస్తున్న దేవాది రామారావు ఉత్తమ వసతి గృహ సంక్షేమాధికారిగా గణతంత్ర దినోత్సవం నాడు శ్రీకాకుళంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠకర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈయనకు ఈ ప్రశంసాపత్రం అందిందేకు గాను కోటబొమ్మాళి మండలం వసతి గృహ సంక్షేమాధికారులు సీతారాం, ఆర్.శ్రీనివాసరావు, కురిటి లక్ష్మణరావుతో పాటు సంతబొమ్మాళి మండలంలోని వసతి గృహ సంక్షేమాధికారులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## దళితులపై దాడులకు కారకులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



కోటబొమ్మాళి,జనవరి 27 ప్రభాతవార్త

తప్పుడు సర్వేహద్దుల నివేదికలు ఇచ్చి దళితులపై దాడులకు కారకులైన మండల సర్వేయర్, సిబ్బందిపైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సమగ్ర సర్వే జరిపించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ముందు డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని తులసిపేట గ్రామ దళితులు నిరవధిక నిరసన దీక్ష చేపట్టారు. రిజిస్ట్రేషన్‌లో 0.42 1/2 సెంట్లు ఉంటే 0.08సెంట్లు ఎలా అయ్యింది. నిబంధనలకు విరుద్ధంగా సర్వే హద్దు నివేదికలు తహాశీల్దార్ జారీ చేసిన ఎఫ్‌ఆర్ నెంబర్ 11/2023 తేదీ 01-11-2023 రద్దు చేయాలన్నారు. సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు అనపాన షన్ముఖరావు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పాల పోలారావు, డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు చిట్టి సింహాచలం మాట్లాడుతూ దళితులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం తప్పదని దళితులకు జరిగిన అన్యాయంపై డిసెంబర్ 4న టెక్కలి సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి రెండు నెలలు గడుస్తున్నప్పటికి రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటని వారు నిలదీశారు. ఈ దీక్షలలో దళిత నాయకులు పాల్గొన్నారు.

## అవినీతి తప్ప అభివృద్ధి శూన్యం : ఎంపీ



**200 కుటుంబాలు టీడీపీలోకి చేరిక**

జలుమూరు, జనవరి 27 ప్రభాతవార్త

జలుమూరు మండలంలోని శ్రీముఖలింగంలో తెలుగుదేశం పిలుస్తుంది రా కదలిరా అనే కార్యక్రమంలో శనివారం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వంలో అవినీతి తప్ప అభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. ముందుగా చల్లవానిపేట జంక్షన్ వద్ద భారీ బైక్ ర్యాలీగా బయలుదేరిన నాయకులకు అడుగడుగునా బాణాసంచా కాల్చుతూ మంగళ హారతులు, పూలమాలలు వేసి స్వాగతం పలికిన గ్రామ నాయకులు మహిళలు, మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మనకు చంద్రబాబు పరిపాలన అవసరమని టీడీపీ నాయకులు కూన రవికుమార్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ ఇంతకు ముందు శ్రీముఖలింగం రెండు వరుసల రోడ్డు మంజూరు మేము చేశామని ఆ రహదారి వల్ల నష్టపోయిన వారికి నష్టపరిహారం కూడా అందజేసినట్లు తెలిపారు. 28 కోట్లలో నాలుగు కోట్లు నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. శ్రీముఖలింగేశ్వర అభివృద్ధి నిమిత్తం మాడవీధులకు సంబంధించి ఇల్లు నిర్మాణం రోడ్డు కోల్పోయిన వారికి ఇల్లు ఇచ్చినట్లుగా ఆయన తెలిపారు. అయితే సగంలో ప్రభుత్వం మారిపోయిన తర్వాత ఆ పనులు ఆగిపోయాయి. శ్రీముఖలింగం పరిసర ప్రాంతాలకు త్రాగునీరు నిమిత్తం 48 కోట్లతో మంచినీటి సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. శ్రీముఖలింగం సర్పంచ్ తమన్న గారి సతీష్ మాట్లాడుతూ మా గ్రామానికి అభివృద్ధి కావాలి, ఆ అభివృద్ధిని నేను చేసుకోలేకపోయాను కాబట్టి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నాను. మా గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నానని తెలిపారు. తమన్నాగారి సతీష్ ధనలక్ష్మితో పాటు 200 మంది కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి నాయకులు కూన రవికుమార్, పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, బగ్గు రమణమూర్తి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. శ్రీముఖలింగం, కరకవలస కాలనీ, నగిరి కటకం, అందవరం గ్రామాలకు చెందిన వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశంలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు వెలమల రాజేందర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి బగ్గు గోవిందరావు, జల్లు చంద్రమౌళి, వెలమల చంద్రభూషణరావు, పంచరెడ్డి రామచంద్రరావు, దుంగస్వామిబాబు, గ్రామ మాజీ సర్పంచ్ తర్ర బలరాం, దాలయ్య, నాలుగు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలగ జాతి ఉత్తరాంధ్ర పాదయాత్ర విజయవంతం చేయిండి



ఇచ్ఛాపురం, జనవరి 27 ప్రభాతవార్త

తెలగ జాతి ఉత్తరాంధ్ర పాదయాత్రను విజయవంతం చేయాలని స్థానిక తెలగ కుల సంక్షేమ సంఘం కోరింది. ఈ మేరకు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 28 ఆదివారం ఇచ్ఛాపురం నుంచి ఉత్తరాంధ్ర పాదయాత్ర తెలగజాతి ఆత్మగౌరవ యాత్ర పేరుతో ఉత్తరాంధ్ర తెలగ సంక్షేమ సంఘం నాయకులు కల్లంట్ల వెంకట రామారావు చెప్పారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో పూజలునిర్వహించి పాదయాత్ర ప్రారంభిస్తారని, పాయకరావుపేట వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు. తెలగ కులస్తుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ బిసి జాబితాలో చేర్చాలని డిమాండ్‌తో పాదయాత్ర చేపడుతున్నట్లు ప్రతినిధులు చెప్పారు. ఈ కార్యక్రమంలో కట్టా సూర్యప్రకాశరావు, పల్లంటి మధుమూర్తి, ముత్యాల శ్రీనివాస్‌రాజు, దేగల అచ్యుత్, పొన్నపువ్వుల జనార్ధనరావు, జోగారావు, రంగారావు, ఆర్మూరి విజయ్‌కుమార్, పూరేటి సత్యం, పి.అరుణ్‌కుమార్, మోహన్, బుడ్డుదొర, తదితరులు పాల్గొన్నారు.

## జోహార్‌ఖాన్ ఇంట విషాదం



ఇచ్ఛాపురం, జనవరి 27 ప్రభాతవార్త

స్థానిక జ్ఞానభారతి ఎడ్యుకేషనల్ ట్రస్టు సెక్రటరీ సీఈఓ జోహార్‌ఖాన్ ఇంటిలో విషాదం నెలకొంది. ఆయన ఏకైక కుమారుడు జ్ఞానభారతి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రేమ్‌సత్తాజ్‌ఖాన్ హఠాన్మరణం పొందారు. దీంతో విషాదఛాయలు అలముకున్నాయి. ప్రేమ్‌ఖాన్ గతంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా కూడా నియమింపబడ్డారు. తల్లి ప్రస్తుతం కోఆప్షన్ సభ్యులు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లీం మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సుల్తానా, హెచ్‌ఎం రషీదా సుల్తానా, చిన్నాన్న పట్టణ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అలీంఖాన్. కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వైఎస్సార్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ సాలిన ఢిల్లీ పాల్గొన్నారు. స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థలు సంతాపం ప్రకటించాయి. స్కూల్ చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆశి గౌరీశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మౌనం పాటించారు. ప్రైవేటు విద్యాసంస్థల తీర్మానం మేరకు పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన హెడ్‌కానిస్టేబుల్ రామారావు



ఇచ్ఛాపురం, జనవరి 27 ప్రభాతవార్త

స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తెలుకల రామారావు అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. స్థానిక రామలింగేశ్వర ఆలయంలో సాధువుగా ఉండే శివకుమార్ బాబా అనే సన్యాసి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టౌన్ హెచ్‌సి రామారావు స్థానికుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు. 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్, గుడియా రాజు, ముడియా ధనుష్‌రంగారెడ్డి, దాసు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర తదితరుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు. ఇప్పటికే హెచ్‌సి రామారావు సుమారు మూడు అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. గత 5 సంవత్సరాల నుంచి ఆలయం వద్ద యాచకునిగా ఉన్న సాధువు గత కొద్ది రోజులుగా చికిత్స పొందుతూ మరణించారు. దశ దినం నాడు ఖర్మకాండలు కూడా నిర్వహిస్తామని హెచ్‌సి రామారావు చెప్పారు.

## స్వేచ్ఛా నృత్యతరంగిణి కళాకారులకు అవార్డులు



ఇచ్ఛాపురం, జనవరి 27 ప్రభాతవార్త

స్థానిక స్వేచ్ఛా నృత్య తరంగిణి కళాకారులకు కళారత్న అవార్డులు వరించాయి. హైదరాబాద్ ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో సాంస్కృతిక కళారాధన, బాలత్రిపురసుందరి కళానిలయం నిర్వహించిన సాంస్కృతిక కళాతరంగిణిలో అధ్యక్షులు గోవిందరావు, డాన్స్ మాస్టర్ మంగి దివ్యల ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన జరిగింది. కుమార్, వర్షిత, తేజేశ్వరి, జ్ఞానేశ్వరి, ఉపాసన, లావణ్య, అనుశ్రీ, లాస్య, శ్రీవల్లిక, రోషిణి, సాయిదీపాన్విత, కావ్యశ్రీలు నృత్యప్రదర్శన ఇచ్చారు. సినీ సంగీత దర్శకులు ఆర్‌పి పట్నాయక్, జెమిని సురేష్, కొరియోగ్రాఫర్ భరత్, మేనేజర్ కళ్యాణ్‌శాస్త్రి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. స్టార్ బుక్ ఇంటర్నేషనల్ రికార్డులను అందజేశారు.కోశాధికారి మంగి దాలమ్మ పాల్గొన్నారు.

# దేశంలో 96 కోట్ల మంది ఓటర్లు



## వీరిలో 47 కోట్ల మంది మహిళా ఓటర్లు

**న్యూఢిల్లీ, జనవరి 27:** దేశంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన ఓటర్ల సంఖ్య 96 కోట్లకు చేరిందని కేంద్ర ఎన్నికల కమిషన్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీరిలో మహిళా ఓటర్లు 47 కోట్ల మంది ఉన్నారని ఇసి తెలిపింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 96 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులని పేర్కొంది. ఈ సంఖ్య 2019 సార్వత్రిక ఎన్నికల్లో 91 కోట్లు ఉండగా ప్రస్తుతం దానికంటే 5 కోట్ల అధికం కావడం విశేషం. అలాగే, అర్హులైన ఓటర్లలో 1.73 కోట్ల మంది 18,19 యేళ్ల వయసువారు ఉన్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా 18వ లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం 12 లక్షల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, దాదాపు 1.5 కోట్ల మంది సిబ్బందిని విధుల్లో నియమించనున్నట్లు ఇసి వర్గాలు వెల్లడించాయి. గతేడాది రాజకీయ పార్టీలకు ఎన్నికల కమిషన్ పంపిన ఓ లేఖ ప్రకారం దేశంలో 1951లో 17.32 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉండగా 1957 నాటికి 19.37 కోట్లు ఉన్నారు. ఇక 2019 నాటికి ఈ సంఖ్య 91.20 కోట్లకు చేరింది. తొలి సాధరణ ఎన్నికల్లో 45 శాతం పోలింగ్ నమోదయింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇది 67 శాతంగా ఉంది. మొత్తం ఓటర్లలో 18 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారు. కాగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేంద్ర ఎన్నికల కమిషన్ పనితీరుపై ప్రశంసలు కురిపించారు. మన ప్రజాస్వామ్యం విశాలత, ప్రయాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నందుకు ఇసిని అభినందించారు. ఇసి ఇప్పటివరకు 17 పార్లమెంట్ ఎన్నికలు, 400కి పైగా అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించిందని ఆమె పేర్కొన్నారు. కాగా, పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇసి ఓటర్ల అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. ఎన్నికల పండుగ దేశానికి గర్వకారణం అనే ట్యాగ్‌లైన్‌తో దీనిని చేపట్టింది. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ రాజకీయ పార్టీలు విభజన కంటే ప్రేరణ కల్పించే చర్చల్లో పాల్గొనాలని కోరారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లో నివసిస్తున్న ఓటర్లకు ఏర్పాట్లు చేయడం అంత సులభం కాదు. అన్ని రకాల సవాళ్లు ఉన్నప్పటికీ, ఎన్నికల కమిషన్ బృందం ఈ కష్టమైన పనిని నిర్వహిస్తుంది. ఇది మన ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయం అని రాష్ట్రపతి అన్నారు. కాగా, మరో నెల రోజుల్లో ఎన్నికలకు షెడ్యూల్ వెల్లడి కానుంది.



## 11 సీట్ల ఫార్ములా ప్రకటించిన

# సమాజ్‌వాదీ పార్టీ

## చర్చలు కొనసాగుతున్నాయన్న కాంగ్రెస్

**లక్నో, జనవరి 27:** బీహార్ రాజకీయాల్లో తలెత్తిన హైడ్రామా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిపై పోరాటానికి ఏర్పడిన ఇండియా కూటమికి గట్టి దెబ్బగా విశ్లేషణలు వెలువడుతున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య సీట్ల ఒప్పందంపై అవగాహన కుదిరిన సంకేతాలు వెలువడుతున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 11 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుందని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ ప్రకటించారు. 'కాంగ్రెస్‌తో మా స్నేహపూర్వక కూటమి 11 బలమైన సీట్లతో శుభారంభమైంది. గెలుపు ఈక్వేషన్లతో ఈ ట్రెండ్ ముందుకు సాగుతుంది. ఇండియా కూటమి, పిడిఎ వ్యూహం చరిత్రను మారుస్తుంది'అని అఖిలేష్ ట్వీట్ చేశారు.

**కాంగ్రెస్ స్పందన..**

అఖిలేష్ ట్వీట్ వెలువడిన కొద్దిసేపటికే కాంగ్రెస్ స్పందించింది. డీల్ ఇంకా కుదరలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌కు సంబంధించిన అఖిలేష్ యాదవ్, అశోక్‌గెహ్లాట్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వారు కలుసుకుంటారని, చర్చలు ముగిసిన తర్వాతే ఫార్ములా (సీట్ల పంపకం) ఏమిటనేది చెప్పగలమని ఆయన అన్నారు. కాగా, తనకు ఇంకా ఎలాంటి సమాచారం లేదని యుపి కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ తెలిపారు. సీట్ల పంపకాలపై సమాజ్‌వాదీ పార్టీతో కాంగ్రెస్ అగ్రనాయకత్వం చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉండగా.. రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్‌ఎల్‌డి)తో ఇప్పటికే సీట్ల పంపకాన్ని సమాజ్‌వాదీ పార్టీ ఖరారు చేసింది. ఆ ప్రకారం ఆర్‌ఎల్‌డి 7 సీట్లలో పోటీ చేయనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 71 సీట్లు గెలుచుకోగా, సమాజ్‌వాదీ పార్టీ 5 సీట్లు, కాంగ్రెస్-2, ఆర్‌ఎల్‌డి ఒక సీటు గెలుచుకున్నాయి.

కాగా, పశ్చిమబెంగాల్‌లో 'ఇండియా' కూటమితో పొత్తు లేదని మమతాబెనర్జీ ఇటీవల ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి పలు ప్రతిపాదనలు ఇచ్చినప్పటికీ వాటిని నిర్ద్వంద్వంగా ఆ పార్టీ తోసిపుచ్చినందున టిఎంసి ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తుందని ఆమె తెలిపారు. మరోవైపు, పంజాబ్‌లోనూ కాంగ్రెస్‌తో పొత్తు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తామని 'ఆప్' ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఇటీవల తెలిపారు.

# పాకిస్థాన్‌లో న్యుమోనియా విజృంభణ

## మూడువారాల్లో 200 మంది చిన్నారుల మృతి!

**ఇస్లామాబాద్, జనవరి 27:** పాకిస్థాన్‌లో న్యుమోనియా విజృంభిస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు సుమారు 10వేలకు పైగా న్యుమోనియా కేసులు నమోదయ్యాయి. ఈ మూడు వారాల్లో న్యుమోనియా కారణంగా పంజాబ్ ప్రావిలో 200మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ప్రావిన్సు జనవవరి తేదీ నుంచి ఇప్పటి 10,520 కేసులు నమోదైనట్లు పంజాబ్ ప్రభుత్వం తెలిపింది. మొత్తం 220మంది చిన్నారులు మరణించినట్లు పేర్కొంది. ఐదేళ్ల లోపు వారే. పంజాబ్ రాజధాని లాహోర్‌లో అతిశీతల కారణంగా ఈ మరణాలు సంభవించినట్లు తెలిపింది. ప్రాణాలు కోల్పోయినవారు పోషకాహార లోపంతో చనిపోయినట్లు న్యుమోనియా వాక్సిన్ తీసుకోని వారేనని స్పష్టం చేసింది. దీనికారణంగా ఆపధర్మ ప్రభుత్వం ఉదయం పాఠశాలలు తెరుచుకోవడంపై నిషేధం విధించింది.

# ఒక్కో ఆప్ ఎమ్మెల్యేకు రూ.25 కోట్లు ఆఫర్ చేసింది



## బిజెపిపై కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ, జనవరి 27:** తమ ప్రభుత్వాన్ని కూల్చేయడానికి బిజెపి కుట్రలు చేస్తోందని ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఏడుగురు ఆప్ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు ఆఫర్ చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. తమ ఎమ్మెల్యేలతో బిజెపి చర్చలు జరుపుతోందని, ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించి ముఖ్యమంత్రిని త్వరలో అరెస్టు చేస్తామని బెదిరించిందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు వ్యూహరచన చేస్తోందని ఈ మేరకు కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. ఢిల్లీలో ఆప్‌కు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలతో బిజెపి ఇటీవల సంప్రదింపులు జరిపింది. కొద్ది రోజుల్లో కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తామని తర్వాత ఎమ్మెల్యేలను చీల్చి తమ వైపు తిప్పుకుంటామని చెప్పారు. ఇప్పటికే 21 మంది ఆప్ శాసన సభ్యులతో మాట్లాడాం. మరికొంత మందితోనూ టచ్‌లో ఉన్నాం. అనంతరం ఆమ్ ఆద్మీ ప్రభుత్వాన్ని కూల్చివేస్తాం. మీరు కూడా మా వెంట రావాలి రూ.25 కోట్లు ఇస్తాం, బిజెపి టికెట్‌పై పోటీ చేయాల్సి ఉంటుంది అని చెప్పినట్లు కేజ్రీవాల్ ఆరోపించారు.

21 మంది ఎమ్మెల్యే లను సంప్రదించినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ కేవలం ఏడుగురు ఎమ్మెల్యేలను మాత్రమే సంప్రదించారని ఆప్‌కి అందుబాటులో ఉన్న సమాచారం సూచిస్తోందని, వారందరూ వారి ఆఫర్‌ను గట్టిగా తిరస్కరించారని కేజ్రీవాల్ చెప్పారు. మద్యం కుంభకోణంలో నన్ను అరెస్టు చేయలేక ఢిల్లీలోని మా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి కుట్ర పన్నుతోంది. కానీ వారి ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కావు. దేవుడు, ప్రజలు ఎల్లప్పుడూ మాకు మద్దతుగా ఉంటారు.

మా ఎమ్మెల్యేలంతా కూడా గట్టిగానే కలిసి ఉన్నారు. ఈసారి కూడా ఈ వ్యక్తులు తమ దుర్మార్గపు కుట్రల్లో విఫలమవుతారు అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. ఆప్ చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక తన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని కేజ్రీవాల్ దుయ్యబట్టారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ ఢిల్లీ ప్రజలు ఆప్ పట్ల అపారమైన ప్రేమను కలిగి ఉన్నారని, ఎన్నికల్లో బిజెపిని ఓడించారని అన్నారు. అయితే గతంలోనూ కేజ్రీవాల్ ఇటువంటి ఆరోపణలు చేయడం గమనార్హం.



# తండ్రి కాబోతున్న ముఖ్యమంత్రి

**చండీగఢ్, జనవరి 27:** రిపబ్లిక్ వేడుకల్లో భాగంగా పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ తన వ్యక్తిగత విషయానికి సంబంధించిన గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలో తాను తండ్రి కాబోతున్నట్లు చెప్పారు. తన భార్య గురుప్రీత్‌కౌర్ ప్రస్తుతం ఏడు నెలల గర్భిణీ అని వెల్లడించారు. రిపబ్లిక్ డే సందర్భంగా లూథియానాలోని పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మాన్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రజలనుద్దేశించి ప్రజలనుద్దేశించి ప్రసంగించిన భగవంత్‌మాన్ తన భార్య డాక్టర్ గురుప్రీత్‌కౌర్ గర్భవతి అని మార్చిలో బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు ప్రకటించారు. మార్చిలో ఒక శుభవార్త వస్తుంది.

నా భార్య డాక్టర్ గురుప్రీత్ కౌర్ 7 నెలల గర్భవతి. ఒక సామాజిక సమస్యపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రకటన చేస్తున్నా అని మాన్ ప్రకటించారు. కొందరు లింగనిర్ధారణ పరీక్షలు చేసి ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్లు చేయడాన్ని వ్యతిరేకించాలన్నారు. ఆరోగ్యం ప్రకృతిప్రసాదించిన అతి పెద్ద వరమన్న మాన్ అబ్బాయి అయినా అమ్మాయి అయినా సరి సమానంగా ప్రేమించాలన్నారు. అబ్బాయిలు, అమ్మాయిలు అనే తేడాలు వద్దని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

పుట్టబోయే బిడ్డ లింగాన్ని గుర్తించేందుకు ప్రయత్నించవద్దని ప్రజలకు విజప్తి చేశారు. దేవుని ఆశీర్వాదం ఏ రూపంలో వస్తుందో ఎవరికీ తెలియదు. తాము కూడా ఇప్పటి వరకు పుట్టేది ఆడ, మగ అనేది తెలుసుకోలేదని తెలుసుకోవాలనుకోవటం లేదని అన్నారు. కాగా భగవంత్‌మాన్ పంజాబ్ సిఎంగా బాధ్యతలు చేపట్టాక డాక్టర్ గురుప్రీత్ కౌర్‌ను జులై 2022లో వివాహం చేసుకున్నారు. ఆమె మాన్‌కి రెండవ భార్య. అంతకుముందే అతను మరో పెళ్లి చేసుకుని విడాకులు తీసుకున్నారు. వీరి వివాహానికి ఆప్ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ సహా పలువురు సన్నిహితులు హాజరయ్యారు.

# నేడు సుప్రీంకోర్టు వజ్రోత్సవ వేడుకలు

## హాజరుకానున్న ప్రధాని మోడీ

### ఒకే వేదికపై 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త :** సుప్రీంకోర్టును 1950 జనవరి 28 న ప్రారంభించి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను రంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సిజేఐ) వైవి చంద్రచూడ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఈ వేడుకలకు న్యూఢిల్లీలోని సుప్రీంకోర్టు ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. విద్యుద్దీపాల ధగధగలతో క్యాంపస్ వెలిగిపోతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం వేడుకలను సుప్రీంకోర్టు అడిటోరియంలో ఘనంగా నిర్వహించనున్నారు. వేడుకలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు జరిగే చారిత్రక వేడుకలకు 34 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, దేశంలోని 25 హైకోర్టులకు చెందిన ప్రధాన న్యాయమూర్తులు సైతం ఒకే వేదికను పంచుకోవడం విశేషం. ఈ సందర్భంగా 75 సంవత్సరాల సావనీర్‌ను ప్రధాని ఆవిష్కరిస్తారు. ఎన్నెన్నో చారిత్రక సన్నివేశాలు, సందర్భాలు, తీర్పులు సావనీర్‌లో అందుబాటులోకి తెచ్చారు. అంతేగాక సర్వోన్నత న్యాయస్థానానికి సంబంధించిన డిజిటల్ సుప్రీంకోర్టు రిపోర్ట్స్, డిజిటల్ కోర్టులు 2.0 కొత్త వెబ్‌సైట్‌ను లాంచ్ చేస్తారు. ఈ వెబ్‌సైట్‌లో సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగానే చూసే అవకాశం ఉంది. 1950 నుంచి ఇప్పటి వరకు 519 వాల్యూమ్స్, 36,308 కేసుల రిపోర్టులను గూర్చి వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చారు.

# దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 159

## ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 159 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,24,894కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,89,827మంది కోలుకోగా 1623మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,444కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,035కి చేరగా, 80,26,127 మంది వరకు కోలుకున్నారు.

# 'ఆమెకు రూ. 692 కోట్లు చెల్లించాల్సిందే'



## ట్రంప్‌నకు భారీ జరిమానా

**న్యూయార్క్, జనవరి 27:** అమెరికా అధ్యక్ష పీఠంపై రెండోసారి కూర్చోవాలని కలలు కంటున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కోర్టు కేసుల్లో వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో న్యూయార్క్‌లోని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ట్రంప్ ఆమెకు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.692 కోట్లకు పైమాటే) చెల్లించాలని ఆదేశించింది. కొన్నేళ్ల క్రితం తనపై లైంగిక వేధింపులకు పాల్పడిన ట్రంప్ .. ఇప్పుడు పరువు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కరోల్ ఇటీవల దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు తాజాగా ట్రంప్‌నకు ఏ భారీ జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చింది. ఆమెకు నష్టపరిహారం కింద 18.3 మిలియన్ డాలర్లతో పాటు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా మరో 65 మిలియన్ డాలర్లు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసుపై ఫెడరల్ కోర్టులో విచారణ జరుగుతుండగా ట్రంప్ అనూహ్యంగా కోర్టుహాలు నుంచి బయటకు వెళ్లి పోయాడు. కాగా .. ఈ వ్యవహారంలో ట్రంప్‌నకు ఇప్పటికే మరో కోర్టు జరిమానా విధించింది. కరోల్ ట్రంప్ లైంగికంగా వేధించారని గతేడాది మే నెలలో కోర్టు నిర్ధారించింది. అందుకు గాను ఆమెకు 5 మిలియన్ డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. అయితే, కరోల్ తన రచనలను విక్రయించుకోవడం కోసం అసత్య ఆరోపణలు చెస్తున్నారని ట్రంప్ విమర్శించడంతో పరువునష్టం కేసు దాఖలైంది. దీనిపైనే తాజాగా మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు విచారించి.. అమెకు అదనంగా మరో 83.3 మిలియన్ డాలర్లు చెల్లించాలని తీర్పు వెలువరించింది. ఈ జరిమానాపై ట్రంప్ స్పందిస్తూ బైడెన్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. 'ఈ తీర్పు హాస్యాస్పదం. మన న్యాయవ్యవస్థ నియంత్రణ కోల్పో యింది. దీన్ని రాజకీయ ఆయుధంగా వాడుతున్నారు' అని మండిపడ్డారు. దీనిపైకోర్టులో అప్పీలు చేయనున్నట్టు తెలిపారు. 1996లో మాన్‌హటన్‌లోని ఓ డిపార్ట్‌మెంట్‌స్టోర్‌లో కరోల్‌కు ట్రంప్ పరిచయమయ్యారు. అప్పుడు వేరే మహిళకు లోదుస్తులను బహుమతిగా ఇవ్వాలంటూ ట్రంప్ తనతో మాట కలిపారని ఆమె తెలిపారు. ఆ సమయంలో ఒంటరిగా ఉన్నతనపై లైంగిక దాడికి పాల్పడానడరని ఆరోపించారు.

దాంతో తాను షాక్‌కు గురయ్యానని.. అత్యాచార బాధితురాలిగా తనను తానుచూసుకోలేకపోవడం వల్లనే అప్పట్లో పోలీసులకు పిర్యాదు చేయలేదన్నారు. అయితే, ఈ ఘటన జరిగిన కొన్నేళ్ల తర్వాత ఓ పుస్తకంలో ఆమె వెల్లడించిన వివరాలను న్యూయార్క్ మ్యాగజైన్ 2019లో ప్రచురించింది. వాటిపై ట్రంప్ స్పందిస్తూ. ఆమెనుద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

# నిజ్జర్ హత్య కేసులో భారత్ నుంచి పూర్తి సహకారం

## కెనడా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ కీలక వ్యాఖ్యలు




**ఒట్టావో, జనవరి 27:** ఖలిస్తానీ ఉద్యమ నేత హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ నుంచి పూర్తి సహకారం అందుతోందని కెనడా తాజా మాజీ నేషనల్ సెక్యూరిటీ అండ్ ఇంటెలిజెన్స్ అడ్వైజర్ జోడీ థామస్ తెలిపారు. శుక్రవారం ఆమె తన పదవి నుంచి పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. 'నిజ్జర్ హత్య కేసు విచారణలో భారత్ పూర్తిగా సహకరిస్తోంది. రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ బలోపేతమయ్యే దిశగా ముందుకు వెళుతున్నాయి. నిజ్జన్ హత్య కేసులో ఇంటిగ్రేటెడ్ హోమిసైడ్ ఇన్వెస్టిగేషన్ టీమ్ విచారణ చేస్తోంది. విచారణ సాఫీగా సాగేందుకు భారత్ మాతో కలిసి పనిచేస్తోంది' అని థామస్ చెప్పారు. కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలో ఉన్న సర్రే నగరంలో 2023 జూన్ 18న నిజ్జర్ హత్య జరిగింది. ఈ హత్యకు భారత్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ (రా) వింగ్‌కు చెందిన ఏజెంట్లకు ఉన్న లింకుపై విచారణ చేపట్టామని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో అప్పట్లో ఆ దేశ హౌజ్ ఆఫ్ కామన్స్‌లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యల తర్వాత ఇరు దేశాలు రాయబారులను పరస్పరం బహిష్కరించాయి. ట్రూడో వ్యాఖ్యలు అభ్యంతరకరమని అప్పట్లో భారత్ ఖండించింది.

# కేరళ గవర్నర్‌కు ఎస్‌ఎఫ్‌ఐ నిరసన సెగ

**తిరువనంతపురం, జనవరి 27:** తన కాన్వాయ్ వెళ్తుంగా ఎస్‌ఎఫ్‌ఐ కార్యకర్తలు నిరసన తెలపడంతో కేరళ గవర్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. కెరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ అనూహనయంగా వ్యవహరించారు. తన కారు దిగి, రోడ్డుపక్కన ఒక షాపు ముందు బైఠాయించారు. తనపై నిరసన తెలిపిన ఎస్‌ఎఫ్‌ఐ కార్యకర్తలను అరెస్టుచేయాలంటూ డిమండ్ చేస్తూ అలా అభ్యంతరం వ్యక్తం చేశారు. కొల్లాం జిల్లాలో ఈ ఘటన జరిగింది. గవర్నర్ ఓ కార్యక్రమానికి వెళ్తుండగా, అధికార సిపిఎం అనుబంధ సంస్థ ఎస్‌ఎఫ్‌ఐకు చెందిన కార్యకర్తలు నిబంధనలు విరుద్ధంగ నల్లజెండాలను ప్రదర్శించి నరసన తెలపడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. ఆయన వెంటనే కారుదిగి, దగ్గర్లోని షాపు నుంచి కుర్చీతీసుకుని రోడ్డు పక్కన వేసుకుని కూర్చున్నారు. పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా దృశ్యాలు టీవీ ఛానెళ్లలో ప్రసారం అయ్యాయి. కేరళలో గవర్నర్, సీఎంలమధ్య చాలా కాలంగా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ప్రభుత్వం పంపించిన ఏ బిల్లులను గవర్నర్ ఆమోదించకపోవడం, యూనివర్సిటీ నియామకాల్లో ప్రభుత్వ జోక్యం వంటి అంశాలపై ఇద్దరి మధ్యా గవర్నర్ ఆమోదించకపోవడం, యూనివర్సిటీ నియామకాల్లో ప్రభుత్వ జోకనయం వంటి అంశాలపై ఇద్ద మధ్యా బేధాభిప్రాయాలు నెలకొన్నాయి. ఈక్రమంలోనే తాజా ఘటన చోటు చేసుకుంది.

# మళ్లీ రాఘవేంద్రనే ఎంపిగా గెలిపించండి

## శామనూరు ఎమ్మెల్యే శివశంకరప్ప సంచలన వ్యాఖ్యలు

**బెంగళూరు, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆయన సాక్షాత్తు దావణగెరె జిల్లా ఇంఛార్జ్ మంత్రి తండ్రి. ఆరుసార్తు కాంగ్రెస్ ఎంఎల్‌ఎగా గెలుపొంది మూడుసార్లు మంత్రిగా పనిచేసిని సీనియర్ నాయకుడు. ఆయనే శామనూరు శివ శంకరప్ప.

సంచలన వ్యాఖ్యలకు పేరుమోసిన శివశంకరప్ప కాంగ్రెస్‌లో పెద్దాయనగానే చెలామణి అవుతున్నారు. 92 సంవత్సరాల వయస్సున్న ఈయన అఖిలభారత వీరశైవలింగాయత మహాసభకు అధ్యక్షుడు. లింగాయత నాయకులంటే ఒకింత ప్రీతి జాస్తి. ఇటీవల ఈయన కర్ణాటక ప్రభుత్వం జరిపిన కులగణన నివేదికను ఎట్టి పరిస్థితుల్లోను ప్రకటించకూడదని డిమాండ్ చేసి సిద్ధరామయ్యను ఇరుకున పెట్టారు. ఆ నివేదిక ప్రకటిస్తే లింగాయతులకు అన్యాయం జరుగుతుందని బాహాటంగానే సర్కారుపై ధ్వజమెత్తిన వ్యక్తి. ఆయనే సాక్షాత్తు శివమొగ్గలో జరిగిన లింగాయత మఠం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అక్కడ మాజీ సిఎం యడ్యూరప్ప తనయుడు తాజా బిజెపి ఎంపీ బివై. రాఘవేంద్రను పొగడ్తలతో ముంచెత్తారు. రాఘవేంద్ర మాబాగా శివమొగ్గ జిల్లాను అభివృద్ధి చేస్తున్నారని ఈయనే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి ఓటువేసి గెలిపించాలని సభలో పిలుపిచ్చారు. దీంతో కంగుతినటం కాంగ్రెస్ నాయకుల వంతయ్యింది.

శివమొగ్గ సీటును ఎలాగైనా గెలవాలని ఆజిల్లా ఇంఛార్జ్ మంత్రి మాజీ సిఎం ఎస్. బంగారప్ప తనయుడు మధు బంగారప్ప రేయనకపగలనక కృషి చేస్తుంటే తమ పార్టీ సీనియర్ నాయకుడు శివశంకరప్ప కాంగ్రెస్ నాయకత్వాన్ని ఇరుకున పెట్టే వ్యాఖ్యలు చేసి ఇబ్బందికి గురి చేశారని అన్నారు. దీనిపై హోం మినిస్టర్ జి. పరమేశ్వర స్పందిస్తూ పెద్దాయన అలా మాట్లాడటం తగదని చెప్పారు. ఆయన కాస్తంత ముందు వెనకా చూసుకుని మాట్లాడితే బాగుండేదని అభిప్రాయపడ్డారు. సిఎం మాత్రం దీనిపై ఎటువంటి స్పందన చూపలేదు. ఒకవంక కాంగ్రెస్ కర్ణాటకలో కనీసం 20 సీట్లను గెలవాలని కృతనిశ్చయంతో ఉంటే శివశంకరప్ప వ్యాఖ్యలు వీరికి ముళ్లుగా పరిణమించాయి.

28-01Pg6exHMNWJQE O-PP:Layout 1 1/1/02 7:30 AM Page 1





అంబాజీపేటలో జరిగిన బీసీ సదస్సులో మాట్లాడుతున్న హారీష్‌మాధూర్

## నిధులు లేని కార్పొరేషన్‌లు..కుర్చీలు లేని పదవులు

### బీసీలను మోసం చేస్తున్న వైఎస్సార్సీ

### అధికార పార్టీపై మండిపడ్డ టిడిపి,జనసేన పార్టీల నాయకులు

**అంబాజీపేట,జనవరి 27, ప్రభాతవార్త:** రాజకీయంగాను, ఆర్థికంగాను ఎదిగేందుకు బీసీలకు అధిక ప్రోత్సాహమందించామని గొప్పలు చెప్పుకుంటున్న అధికార వైసీపీ నిధులు లేని కార్పొరేషన్‌లు.కుర్చీలు లేని పదవులు కట్టబెట్టి బీసీలను మోసం చేస్తుందని అమలాపురం పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి,పి. గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గంటి హారీష్‌మాధూర్ ఆరోపించారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో టీడీపీ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'జయహో బీసీ' సదస్సుకు హారీష్ మాధూర్‌తో పాటు ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు,నియోజకవర్గ సమన్వయకర్త మద్దా చంటిబాబు,ఇరుపార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు.స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవీ కళ్యాణమండపంలో జిల్లా టీడీపీ బీసీ కార్యదర్శి బొంతు గంగాధరరావు ( పెదబాబు) అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో హారీష్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను వైసీపీ పాలనలో 24 శాతానికి తగ్గించి 16,800 పదవులను బీసీలకు దూరం చేసిందన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ రాజకీయంగాను,ఆర్థికంగాను ఎదిగేందుకు ఎన్నో అవకాశాలు కల్పించిందన్నారు. రాజకీయంగాను, ఆర్థికంగాను ఎదిగేందుకు బీసీలకు టీడీపీ ఎక్కువ అవకాశాలు కల్పించిందన్నారు.బడుగు, బలహీన వర్గాలు,బీసీ కులాలతో తెలుగుదేశం పార్టీకి విడదీయరాని బంధమని,బీల అభ్యున్నతి,సాధికారత టీడీపీకే సాధ్యమన్నారు. తెగువ, త్యాగానికి మారుపేరైన బీసీలు టీడీపీ,జనసేన పార్టీల కూటమికి మద్దతునివ్వాలని కోరారు.జనసేనపార్టీ నాయకులు మాట్లాడుతూ టీడీపీతో పాటు జనసేనపార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని,పార్టీ పదవుల్లో 65 శాతం బీసీకే కట్టబెట్టామన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు,ఆదర్శాలు నచ్చి వైసీపీకి చెందిన బీసీ నాయకులు జనసేనపార్టీ వైపు అడుగులు వేస్తున్నారన్నారు.పి.గన్నవరం నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి ఎవరైనా సరే అత్యదిక మెజార్టీతో గెలిపించి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్‌కల్యాణ్‌లకు బహుమతిగా అందిద్దామన్నారు.బీసీ కులానికి చెందిన సంచారజాతుల్లో ఉన్న 32 ఉప కులాలను తెలుగుదేశం పార్టీ ఆదరించి,తగిన గుర్తింపునిచ్చిందని రాష్ట్ర బీసీ సాధికార ఎంబీసీ కన్వీనర్ పెండ్ర రమేష్,డైరక్టర్ యడ్లపల్లి తుక్కియ్యలు అన్నారు.మహిళలకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ రాజకీయంగా ఉన్నత పదవులు కట్టబెట్టిన టీడీపీకి మహిళలంతా మద ్దతుగా నిలవాలని జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురా లు పెచ్చెట్టి విజయలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ, నాయీబ్రాహ్మణ, రజక, గౌడ,కమ్మరి, కుమ్మరి, దేవాంగ కులాలతో పాటు టీడీపీ,జనసేన పార్టీల నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



జస్టిస్ కిరణ్మయిని సత్కరిస్తున్న ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్ సంఘ నాయకులు

## దేశ ఆర్థిక పురోగతిలో టాక్స్ ప్రొఫెషనల్స్ పాత్ర ప్రశంసనీయం

### ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి

**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి:** టాక్స్ ప్రొఫెషనల్స్ చట్టాల పట్ల అవగాహన కలిగి వుండాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం కిరణ్మయి అన్నారు. .దేశ ఆర్థిక పురోగతిలో టాక్స్ ప్రాక్టీషనర్స్, ట్యాక్స్ అడ్వొకేట్స్, ఛార్టర్డ్ఎకౌంటెంట్ పాత్ర ప్రశంసనీయమని . స్థానిక తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం జరిగిన ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టీషనర్స్(సదరన్ జోన్) నూతన కార్యవర్గప్రమాణ స్వీకారానికి జస్టిస్ కిరణ్మయి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ప్రాక్టీషనర్ నిబద్ధతతో తమ వృత్తిని నిర్వహిస్తూ వ్యాపార వర్గాలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ వ్యాపారస్తుల సమస్యలను తగురీతిలోపరిష్కరించాలని కోరారు. వ్యాపార వర్గాల సమస్యలను పరిష్కరించటమే కాకుండా వారు నిజాయితీగా ప్రభుత్వానికి పన్నులు చెల్లించేలా చూడవలసనిన బాధ్యతను తీసుకోవాలన్నారు. నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ రామరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ సోదర సభ్యుల సహకారంతో అమలులో వున్న చట్టాలలోని ఇబ్బందులను తొలగించటంలో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. మరో అతిధి ప్రముఖ న్యాయవాది డా ఎమ్వీకే మూర్తి మాట్లాడుతూ ప్రాక్టీషనర్స్ చట్టాల పట్ల పూరినత అవగాహన కలిగి తమ క్లయింట్కు తగిన రీతిలో సరైన సలహాలు ఇవ్వాలని కోరారు. ప్రముఖ న్యాయవాది, వాణిజ్య పన్నుల శాఖ పూర్వ జాయింట్ కమిషనర్ పి వి సుబ్బారావు మాట్లాడుతూ టాక్స్ ప్రొఫెషనల్స్ వృత్తిపట్ల నిబద్ధతతో చట్టాల పట్ల అవగాహనతో తమ క్లయింట్స్కు సేవ చేయాలని కోరారు. హైకోర్టు న్యాయవది ఎం వి జె కె కుమార్ మాట్లాడుతూ సౌత్జోన్కు ఈ రోజు బాధ్యతలు చేపట్టిన వారు జోన్‌లోని సమస్యల్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రాక్టీషనర్సు చట్టం పట్ల అవగాహన కలిగించేందుకు సెమినార్లు నిర్వహించాలని కోరారు. కార్యదర్శిగా ప్రమాణం చేసిన చక్ర రమణ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి నుండి 600లకుపైగా సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు జరిగిన రామరాజు లక్ష్మి శ్రీనివాస్ వీణ కచేరి సభికుల్ని విశేషంగా అలరించింది.జస్టిస్ కిరణ్మయిని సభలో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.



## 'యువగళం' పాదయాత్ర యేడాది వేడుక

### కేక్ కట్‌చేసిన రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర ప్రారంభించి శనివారంతోఏడాది పూర్తయిన సందర్భంగా పార్టీశ్రేణులు వేడుక జరిపారు.. పార్టీ జాతీయ కార్యాలయంలోని ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహం వద్ద భారీ కేక్ కట్‌చేశారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, టిడి జనార్ధన్, ఏవీ రమణ, హసన్ భాషా, తదితరులు పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సిఎం అయితేనే ప్రజలకు మంచి భవిష్యత్'

### -అచ్చెన్నాయుడు, కన్నా సమక్షంలో టిడిపిలో చేరిన సత్తెనపల్లి వైఎస్సార్సీ, మైనార్టీ నేతలు

**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర టిడిపి అధయక్షుడు అచ్చెన్నాయుడు సమక్షంలో సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, కన్నా లక్ష్మీనారాయణ నేతృత్వంలో పలువురు పార్టీలో చేరారు. శనివారం తెదేపా జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయా నేతలకు అచ్చెన్నాయుడు తెదేపా కండువాలోకప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు..సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి పలువురు వైకాపా నేతలు, మైనార్టీలో టిడిపిలో చేరారు.. ప్రముఖ వైద్యుడు శింగరాజు సాయికృష్ణ, ఉమ్మడి గుంటూరుజిల్లా వైకాపా మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ మహబూబ్, వైకాపా యువజన విభాగం పల్నాడు జిల్లా కార్యదర్శి అంకాళ్ల రాంబాబు, వైకాపా కౌన్సిలర్ గుజ్జర్లపూడి సతీష్, మాజీ ఎంపిటిసి మిరియాల వెంకటేశ్వర్లు, వైకాపా సీనియర్ నేతలు రాయ చంద్రశేఖర్‌రెడినడ, గంటా సత్యనారాయణ, కాళహస్తి ఆదామ్, మర్రి శ్రీలక్ష్మీతోపాటు 200 మంది వైకాపా నేతలు, కార్యకర్తలు తెదేపాలోచేరారు..అనంతరం పార్టీలో చేరిన మైనారిటీ నాయకులు అచ్చెన్నాయుడును సత్కరించారు.

# నోట్లతో..ఓట్ల వరదను అడ్డుకోలేరు

### దోచుకున్న సొమ్ముతో మళ్లీ గెలవాలన్న జగన్ ఆశ అడియాశే..

### పులివెందులలో కార్యకర్తకు 'జగనన్న భరోసా' పేరుతో విచ్చలవిడిగా డబ్బు పంపిణీ

### ఎంపి సారధ్యంలో ఒక్కో కార్యకర్తకు రూ.30 వేలనుంచి రూ.10లక్షలు

### మీడియా సమావేశంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి



**అమరావతి, జనవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నోట్ల వరదతో ఓట్ల వరదను అడ్డుకోలేరని, అవనీతి సొమ్ముతో ప్రజాభిప్రాయాన్ని మార్చలేరనే సత్యాన్ని సిఎం జగన్‌రెడ్డి గ్రహించాలని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పులివెందుల ప్రజలు కూడ తన సీటును చించుతారన్న భయంతోనే జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రలేని రాత్రుళ్లను గడుపుతున్నారన్నారు. శనివారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. కారకర్తలకు జగనన్న భరోసా పేరుతో పులివెందులలోడబ్బు పంపిణీకి జగన్‌రెడ్డి అవినాష్‌రెడ్డిలు తెరతీశారన్నారు.. అధికారం అడ్డుపెట్టుకుని దోచేసిన అవినీతి సొమ్ముతో ఎన్నికల్లో గెలవటానికి జగన్‌రెడ్డి అతని పార్టీ సిద్ధమయ్యారన్నారు.. ఎంపి అవినాష్‌రెడ్డి నిర్వహిస్తున్న 'కార్యకర్తలకు జగనన్న భరోసా' కార్యక్రమానికి నిధులు ఎక్కడ నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలన్నారు.. అధికార పార్టీ ఎంపి మార్గదర్శకత్వంలో నేరుగా ఓటర్లకు డబ్బులివ్వటం, అవినీతి సొమ్మును ప్రజలకు పంచటం నిజం కాదా? అని అన్నారు.వైనాట్ 175 అన్న జగన్‌రెడ్డి చివరకు మద్యం, డబ్బు, ఇతర ప్రలోభాలతో ఎన్నికల్లో గెలవటానికి కుట్రలు పన్నుతున్నారన్నారు.. ఇన్నేళ్ల అధికారంలో ఉండి ఇసుక, మద్యం, ఖనిజ సంపద, భూదోపిడీతో కొట్టేసిన లక్షల కోట్ల సొమ్మును జగన్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు నేరుగా ప్రజలకు పంచుతున్నారని ప్రత్తిపాటి విమర్శించారు.. పులివెందులలో ఇప్పటికే కార్యకర్తకు జగనన్న భరోసా ద్వారా ఒక్కో వ్యక్తికి రూ.30 వేల నుంచి రూ.10 లక్షల వరకు పంచుతున్నారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. ఈ విధంగా డబ్బుతో ప్రజాభిప్రాయాన్ని మార్చేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నించటం ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదంగా పరిగణించాలన్నారు.డబ్బు ఉందన్న అహంకారంతోనే జగన్‌రెడ్డి ఇన్నేళ్ల సొంత పార్టీ నేతలకు ముఖం చూపించలేదని, దోపిడీ సొమ్ముతో అధికారంలోకి రావాలనుకుంటున్న జగన్‌రెడ్డి ఆశ ..అడియాసే అవుతుందన్నారు.

**ఇతర పార్టీల వైపు వైకాపా నేతల చూపు:** సిఎంగా జగన్‌రెడ్డి ప్రజలకు, రాష్ట్రానికి చేసిన అన్యాయం, ద్రోహం ఎప్పటికీ మాసిపోవని అన్నారు. జగన్‌రెడ్డి అవినీతి, నియంతృత్వాన్ని సొంతపార్టీ నేతలే భరించలేక ఇతరపార్టీలవైపు చూస్తున్నారని అన్నారు. ఇక ప్రజలు ఆయన్ని నమ్ముతారా? అని అన్నారు. రాష్ట్రంలో త్వరలోనే తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం ఏర్పాటు కావటం ఖాయం అని అన్నారు. ఇరుపార్టీల మధ్య సీట్ల వ్యవహారంపై మీడియా లేవలెత్తిన అంశాలపై ప్రత్తిపాటి స్పందిస్తూ.. టిడిపి -జనసేన పార్టీల మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవని, ఇరుపార్టీల అధినేతలు కూర్చొని మాట్లాడుకుంటే సీట్ల వ్యవహారం త్వరలోనే సమసిపోతుందన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఇప్పటికే జనసేన వ్యాఖ్యలపై తమ అధినేత చంద్రబాబుతో మాట్లాడారని అన్నారు. కాగా ఎంపిలు, ఎమ్మెల్యే లను కలవని జగన్‌రెడ్డి ఇపుడు సిద్ధం' అంటూ కార్యకర్తల ముందుకొస్తే.. వారెవరూ జగన్ మాటలను నమ్మే పరిస్థితిలేదని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో సమగ్ర కులగణన చేస్తున్నాం: మంత్రి వేణుగోపాల్



**విజయవాడ జనవరి 27 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో కులగణన ఎటువంటి రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తోంది కాదని మంత్రి వేణుగోపాల్ కృష్ణ స్పష్టం చేసారు.ప్రజల ప్రయోజనం కోసం, వారికి సంక్షేమ ఫలాలను అందించేందుకు చేస్తున్న కార్యక్రమం అన్నారు.మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన జనగణన కార్యక్రమం అత్యంత ప్రయోజనకర ఫలితాలను ఇస్తుందన్నారు. ఇంతకీ పవన్ కళ్యాణ్ కులగణనకు అనుకూలమా? వ్యతిరేకమా స్పష్టం చేయాలన్నారు. అవగాహన రాహిత్యంతో పవన్ కళ్యాణ్ కులగణనపై వ్యాఖ్యలు చేసారు. రాష్ట్రంలో సమగ్ర కులగణన చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీహార్ లో కులగణనపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు అనుగుణంగానే కులగణన జరుగుతుంది. రాష్ట్రంలో పౌరులు ఏవిధంగా జీవిస్తున్నారు. వారి అవసరాలపై కులగణన జరుగుతుంది. సామాజిక, విద్యా, నివాస స్థితి తెలుసుకోవడంలో తప్పేముంది అని మంత్రి వేణుగోపాల్ కృష్ణ ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కులగణనతో భయపడుతున్నారని మంత్రి వేణుగోపాల్ కృష్ణ ఎద్దేవా చేశారు. అందుకే ఇలాంటి ప్రశ్నలు చేస్తున్నారు. దేశానికి స్వాతం త్ర్యం వచ్చిన తరువాత కులగణన ఎక్కడ జరగ లేదు. ఏపీలో మాత్రమే సాహసోపేతంగా చేస్తు న్నాం సామాజిక న్యాయ, రూప శిల్పం అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్రంలో కులగణన చేపట్టాం అని ఆయన చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 67 శాతం కులగణన పూర్తైంది. 1,26,000/- కుటుంబాలను నేరుగా చూశాం. 2 కోట్ల జనాభాతో మాట్లాడాం. కులగణన జరిగితే బీసీలు టీడీపీకి దూరమవుతారని చంద్రబాబు భయపడుతున్నారు అని మంత్రి చెల్లుబోయిన వేణు అన్నారు. చంద్రబాబు జనసైనికులను మోసం చేయడానికే టికెట్లు ముందు ప్రకటించారు అని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. చంద్రబాబు ఎనౌన్స్ చేసే సీట్ల సంఖ్యకు తగ్గట్టు పవన్ కళ్యాణ్ అదే సంఖ్య ప్రకటించే ధైర్యం ఉందా? రేపొద్దున చంద్రబాబు 150 అంటే పవన్ కళ్యాణ్ 150 అనగలడా? అని ఆయన ప్రశ్నించారు. 15 లేదా 20 సీట్లలో పవన్ కళ్యాణ్ దిగజారి పోటీ చేస్తారు, తప్పా అంతకు మించి ఏమీ లేదు. జగన్ మోహన్ రెడ్డిని ఓడించడమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ పని చేస్తున్నాడు. తప్పితే ప్రజలపై చిత్తశుద్ధి లేదు అని మంత్రి వేణుగోపాల్ కృష్ణ తెలిపారు.

## రాజకీయాలనుంచి వీఆర్ఎస్ తీసుకుంటున్నా: మాజీ ఎంపీ ఉండవల్లి

### సిద్ధాంత విభేదాలు కారణంగా మనుష్యులను బూతులు తిట్టడం సరికాదన్న లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ

### విజయవాడలో దేవులపల్లి అమర్ మూడుదారులు" పుస్తకావిష్కరణ

**విజయవాడ,జనవరి27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల పట్ల తనకు ఆసక్తి లేదని,స్వచ్ఛంద విరమణ(వీఆర్ఎస్) చేస్తున్నానని సీనియర్ రాజకీయనాయకుడు,సామాజిక విశ్లేషకుడు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ స్పష్టం చేసారు.తన రాజకీయ భవిష్యత్తుపై ఆయన విజయవాడలో కీలక ప్రకటన చేసారు.విజయవాడ హోటల్ ఐలాపురంలో సీనియర్ జర్నలిస్టు కెబిజి తిలక్ అధ్యక్షతన జరిగిన సభలో రిటైర్ట్ ఐఎఎస్ అధికారి లోక్‌సత్తా డాక్టర్ జయప్రకాశ్‌నారాయణ ప్రఖ్యాత జర్నలిస్టు దేవులపల్లి అమర్ రచించిన మూడుదారులు పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సభలో ఉండవలి అరుణ్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ తాను వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవడానికి ప్రత్యేకించి కారణాలు లేవన్నారు.సమకాలీన పరిస్థితులపై తనకు ఒక స్పష్టత ఉందన్నారు.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజమండ్రితో తన ఇంటికి వచ్చిందన్నారు.దివంగత ముఖ్యమంత్రి, తాను ఎంతగానో అభిమానించే వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తెగా ఆమెను స్వాగతించానన్నారు. బీజేపికి షర్మిల చెప్పిన నిర్వచనం బాబు,జగన్, పవన్ బాగుందన్నారు.అమర్ మంచి అవగాహన, వాస్తవికంశాలపై పట్టున్న పాత్రికేయుడుగా మంచి రచన చేసారన్నారు.

దేశంలో మోడీ వ్యతిరేక ఓటింగ్ ఉందన్నారు. ఇది ఇండియా కూటమికి కలిసివస్తోం దన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెబుతున్న సమస్య పెద్ద విభేదం ఏమీ చూపద న్నారు.నేనేమి పెద్ద కష్టాలు చూస్తాననుకోవడం లేదన్నారు.వైఎస్సార్ చాలా జాగ్రత్తగా ఉండేవారు అన్నారు.రాజకీయాల్లో తాను రావడానికి కారణ వేరు అన్నారు.దేవులపల్లి అమర్‌కి రాజశేఖరరెడ్డి అంటే లవ్వు,జగన్ అంటే పిచ్చ అన్నారు.ఆయనకు జగన్ అంటే పడదన్నారు. మూడుదారులను ఆవిష్కరించిన జయప్రకాశ్ నారాయణ్ మాట్లా డుతూ యుక్తాయుక్త విచక్షణ లేకుండా సమాజం ఉందన్నారు.మధ్యయుగ పైశాచికాన్ని ఇవాళ రాజకీయాలలో చొప్పించారు.నిజమైన రాజ్యాంగం పవిత్రమైన వ్యాసాంగం,రాజకీయాన్ని వ్యతిరేకించే తీరు ప్రమాదకరమన్నారు.రాజకీయ పార్టీల ద్వేషం,ఆ ఇంటి మీద కాకి ఈ ఇంటిమీద వాలకూ డదా అన్నారు,. ఏ పార్టీ అయినా,ఏ కులం అయినా, ఏ సమాజమైనా పార్టీల మధ్య ద్వేషం సిగ్గుచేటు అన్నారు.సిద్ధాంత విబేధాలు కారణంగా మనుషులను బూతులు తిట్టడం కుసంస్కారం అన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమాన్ని, అభివృద్ధిని కొంత వరకు సమన్వయం చేసారన్నారు.నేటి తరం రాబోయే రోజుల్లో ముఠాలుగా చీలిపోయిన పెద్దవారికి బుద్ధి చెబుతారని ఆశిస్తున్నా అన్నారు. సీనియర్ సంపాదకులు ఆర్వీ రామారావు, విశ్రాంత న్యాయశాస్త్ర అధ్యాపకులు ఏ సుబ్రహ్మణ్యం తదితరలు ప్రసంగించిన ఈ కార్యక్రమానికి సీనియర్ .జర్నలిస్టు బుద్ధవరపు రామకృష్ణ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## బిజెపి అవకాశం ఇస్తే..హిందూపురం ఎంపిగా పోటీ

### మీడియాతో పరిపూర్ణానందస్వామి

**హిందూపురం, జనవరి 27 ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ అవకాశం ఇస్తే హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా వున్నానని కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి శ్రీపరిపూర్ణానందస్వామి ప్రకటించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో శనివారం సరస్వతి విద్యా మందిరం పూర్వ విద్యార్థుల సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపి కేంద్ర, రాష్ట్ర పార్టీ అధిష్టానంతో ఇప్పటికే తాను మాట్లాడానని, పార్టీ సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారతదేశంలో హిందూ పేరుతో వున్న హిందూపురం అంటే తనకు ఎంతో మక్కువని, ఈ ప్రాంతం నుండి పోటీ చేయాలని తనను కోరుతున్నారని అందుకే ఇక్కడి నుండి పోటీ చేస్తానన్నారు. పురాతన కట్టడాలు, దేవాలయ భూముల పరిరక్షణ, హిందూపురం అభివృద్ధిపై దృష్టి పెడతానన్నారు. టిడిపి, బిజెపి పొత్తు ఇంకా ఖరారు కాలేదు కదా అని అనగా ఆ విషయం పార్టీ చూసుకుంటుందన్నారు. ఇక్కడి నుండి బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పోటీ చేయనుందని వార్తలు వస్తున్న విషయాన్ని ప్రస్తావించగా ఆమెతో కూడా తాను పోటీ చేసే విషయం మాట్లాడాన న్నారు.



చారుకీర్తి నివాసంలో మాట్లాడుతున్న పరిపూర్ణానందస్వామి

**స్వామీజీకి పూర్ణకుంభస్వాగతం :** శ్రీఛత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు, బిజెపి నాయకులు కెవి చలపతి నివాసానికి ఈ రోజు ఉదయం విచ్చేసిన స్వామీజీకి పూర్ణ కుంభ స్వాగతము లభించింది. అల్పాహార విందు అనంతరం వివిధ కుల సంఘాల ప్రతినిధులు స్వామీజీతో కలిసి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి జగదీష్, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు శంకరప్ప, ఆదిత్య, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**విహెచ్‌పి నేత ఇంటిలో బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు :** విశ్వహిందూపరిషత్ ఉమ్మడి జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్ఎ చారుకీర్తి నివాసంలో మధ్యాహ్నం భోజనం అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, మేడికుర్తి హరి, తదితరులతో పాటు ఆర్ఎస్ఎస్ నాయకులు శ్రీపరిపూర్ణానందస్వామితో చర్చలు జరిపారు. తదుపరి భక్తులకు ఆశీర్వాద కార్యక్రమం నిర్వహించారు. దండు రోడ్డు ప్రాంతంలో 33 అడుగుల శ్రీహనుమాన్ ఏకశిలా విగ్రహం ఫిబ్రవరి నెలలో ప్రారంభించనున్నందున స్వామి హాజరు కావాలని కమిటి ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## రూ.12కోట్లతో అభివృద్ధి చేసిన ఆసుపత్రి భవనాలు ప్రారంభం

**శ్రీకాళహస్తి,జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 35 సంవత్సరాల పాటు ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించిన తెలుగుదేశం నాయకుడు 1999లో ప్రపంచ బ్యాంకు నిధులు రూ.5కోట్లతో ఆసుపత్రిని నిర్మించి అభివృద్ధిని పట్టించుకోకుండా గాలికి వదలిపెడితే తాను ఎంఎల్‌ఏగా గెలిచిన తరువాత రూ.12కోట్లు నిధులు సాధించి అభివృద్ధి చేసామని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి అన్నారు. శనివారం ఆసుపత్రి ఆవరణలో నిర్మించిన అదనపు భవనాలను ఎంఎల్‌ఏ ప్రారంభించారు.కార్పొరేట్ స్థాయి వైద్యసదుపాయాలను అందించాలనే మహోన్నత లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు.నిరుపేదలకు అందుబాటులో వైద్య సదుపాయాలు కల్పించుటకు ప్రభుత్వం ఆరోగ్యసురక్షను ప్రవేశ పెట్టిందన్నారు.అంతేకాక ప్రతి ఇంటిలో ఆరోగ్యంగా ఉండాలనే మహోన్నత లక్ష్యంతో 40రోజుల పాటు కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు ఎంఎల్‌ఏ వివరించారు.గతంలో ఏ ప్రభుత్వం అందించని రీతిలో ఆరోగ్యశ్రీ పథకంలో రూ.25లక్షల వరకు ప్రభుత్వం ఖర్చు భరించుటకు నిర్ణయించిందన్నారు.

**దేవస్థానం నుంచి భోజనాలు:** శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రికి దూర ప్రాంతాల నుంచి ప్రమాద వశాత్తు వస్తున్న రోగులకు వారి అటెండర్లకు భోజన వసతి కల్పిస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ప్రతి రోజూ వంద మందికి భోజన వసతి కల్పిస్తున్నామని వివరించారు. కరోనా కష్ట కాలంలో బాధితుల సౌకర్యార్థం ఆక్సిజన్ సదుపాయం కల్పించామన్నారు.అంతేకాక రాబోవు రోజుల్లో ఏరియా ఆసుపత్రిలోని ప్రతి పడకకు 'ఆక్సిజన్ సదుపాయం' కల్పిం చనున్నట్లు వివ రించారు.నాలుగున్నర సంవత్సరంపాటు దాక్కున్న తెలుగుదేశం నాయకులు ఎన్నికల వస్తుందనగా తగుదనమ్మా అంటూ ప్రచారాలకు దిగుతున్నారని నమ్మితే మోస పోతారన్నారు.ఈ కార్యక్రమాల్లో డిసిహెచ్ఎస్ ఆనందమూర్తి,జగన్ సురక్ష నోడల్ అధికారి డాక్టర్ తేజస్విని, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, చింతామణి పాండు, బోర్డు సభ్యులు సుమతి, భాస్కర్, కొండూరుసునీత, మాజీ ట్రస్టుబోర్డు సభ్యులు చిట్టివేలు జయగోపాల్, నాయకులు ఫతాన్ ఫరీద్‌ఖాన్, మునిరెడ్డి, సునీతసింగ్, మునిరత్నం, గరటారెడ్డి, పిఎంచంద్ర, చందమామల కోటయ్య, శివకుమార్‌యాదవ్, డాక్టర్ శంకర్, సాగిరాబీ, ప్రమీలమ్మ, శ్యామల, లక్ష్మి, మహబూబ్ బాషా, మొగరాలగణేష, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రూ.12కోట్లుతో నిర్మించిన అదనపు భవనాలను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఏ మధుసూదన రెడ్డి

## విద్యార్థి దశలోనే వికసించిన పద్మం

### ఎంకె శ్రీధర్‌కు పద్మశ్రీ పురస్కారం



**హిందూపురం, జనవరి 27 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో బాల్యం, విద్యాభ్యాసం చేసి ప్రస్తుతం బెంగుళూరులో స్థిరపడిన ఎంకె శ్రీధర్‌ను పద్మశ్రీ అత్యున్నత అవార్డుకు ఎంపిక చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఈ ప్రాంతంలో హర్షం వ్యక్తమవుతోంది. భారతదేశంలో నూతన విద్యా విధానం పాలసీని రూపొందించడం కోసం 2019లో కేంద్ర ప్రభుత్వం మాజీ ఇస్రో ఛైర్మన్ కస్తూరి రంగన్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేయగా అందులో సభ్యులుగా వున్న ఎంకె శ్రీధర్ చేసిన విశేష కృషిని గుర్తించిన కేంద్రం ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేసింది. వివరాలు ఇలా వున్నాయి. హిందూపురం పట్టణంలోని వాసవి ధర్మశాల రోడ్డులో నివసించిన మాకం కృష్ణమూర్తి, సుమిత్రమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె సంతానం కాగా శ్రీధర్ మూడవ కుమారుడు, స్థానిక మెయిన్ బజార్‌లో మాకం కృష్ణమూర్తి క్లాత్ స్టోర్‌ను అప్పట్లో నిర్వహించేవారు. పోలియో కారణంగా అంగవైకల్యంతో జన్మించి వీల్‌చైర్‌కే పరిమితమైనప్పటికి ఆయన కొండంత ఆత్మ విశ్వాసానికి చదువులతల్లి సరస్వతిదేవి కటాక్షించడంతో అపార మేధా సంపత్తు కలిగి కర్ణాటక, కేరళ కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాల రూపకల్పనలో కీలక భూమిక పోషించి నేడు భారతదేశ వ్యాప్తంగా అభినందనలు అందుకుంటున్నారు.

## నర్సింగ్ అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు : కలెక్టర్ డిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), జనవరి 27, ప్రభాతవార్త :** నర్సింగ్ చదివిన అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు ఎన్టిఆర్ జిల్లాకలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన వారికి ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్దిసంస్థ ఆధ్వర్యంలో జర్మనీలో అసిస్టెంట్ నర్స్‌గా అవకాశం కల్పిస్తున్నట్లు శనివారం ఒక్రపకటనలో ఆయన పేర్కొన్నారు. అభ్యర్థుల వయసు 20-35సంవత్సరాల మధ్య ఉండాలని, సాదారణ అసుపత్రులలో కనీస అనుభవం ఉండటంతోపాటు, జర్మన్ బాష నేర్చుకునేందుకు ఆసక్తికలిగి ఉండాలన్నారు. అభ్యర్దులకు విజయవాడ భవానిపురంలోని ఏపిఎస్ఎస్‌డిసి స్కిల్ కాలేజిలో బి1 స్థాయి వరకు జర్మన్‌బాష శిక్షణ కోసం నిర్బంధ ఆన్‌లైన్ తరగతులకు హాజరుకావాలని సూచించారు. బి1 ఉత్తీర్ణత సాధించిన తరువాత జర్మనీలో పనిచేసేందుకు ఆఫర్‌లెటర్ ఇస్తామన్నారు. ఈనెల 30వతేదీ నుండి జరిగే శిక్షణకు హాజరయ్యే విద్యార్దులకు ఉచిత హస్టల్ వసతి కల్పిస్తున్నట్లు ఆయన తెలియచేసారు. ఆసక్తికల అభ్యర్దులు ఎపిఎస్ఎస్‌డిసి వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని, లేదా 99888 53335, 9885047939లో సంప్రదించాలన్నారు.

## కృష్ణాజిల్లాను అభివృద్ధిపధాన నిలిపేందుకు కృషి : జడ్‌పి చైర్‌పర్సన్

**గన్నవరం(కృష్ణా), జనవరి 27, ప్రభాతవార్త :** కృష్ణాజిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నట్లు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నంలోని జిల్లాపరిషత్ కన్వెన్షన్‌హాలులో హారిక కృష్ణాజిల్లా కలెక్టర్ రాజబాబు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, ఏలూరుజిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్‌లతో కలిసి ఉమ్మడిజిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈసమావేశం అనంతరం హారిక సమావేశం వివరాలను విలేకర్లకు వెల్లడించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాలను అభివృద్ధి పథంలో నడుపుతున్నట్లు చెప్పారు. 2024-25 ఆర్థికసంవత్సరానికి రూ.226.32కోట్ల మిగులు బడ్జెట్‌ను అమోదిస్తూ తీర్మానం చేసామన్నారు. జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్దులకు రూ.18లక్షల ఖర్చుతో స్టడీమెటీరియల్‌ను అందించినట్లు చెప్పారు.

28-01Pg10fBTV:Layout 1 1/1/02 5:46 AM Page 1





# ట్రిపుల్‌సెంచరీ హీరోపై ఐపిఎల్ జట్ల ఆరా

## రంజీట్రోఫీలో తన్మయ్ అగర్వాల్ 366 పరుగులు

**హైదరాబాద్:** రంజీక్రికెట్‌లో హైదరాబాద్ ఆటగాడు తన్మయ్ అగర్వాల్ చరిత్ర లిఖించాడు. ఫస్ట్‌క్లాస్‌నరకికెట్‌లో అత్యంత వేగమైన ట్రిపుల్‌సెంచరీ సాధించి ప్రపంచ రికార్డు సాధించాడు. రంజీట్రోఫీలో అరుణాచలప్రదేశ్‌తో జరుగుతున్న ఈమ్యాచ్‌లో ఈఘనత సాధించాడు. ఆతడి వీర విహారానికి పలు రికార్డులు బద్దలయ్యాయి. దేశవాళీ క్రికెట్‌లో అత్యంత వేగంగా డబుల్‌సెంచరీసాధించిన క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. రంజీట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా నిలిచాడు. తన్మయ్ అగర్వాల్ 181 బంతుల్లో 366 పరుగులుచేసాడు. 119 బంతుల్లో డబుల్‌సెంచరీ సాధించిన ఆతడు 147 బంతుల్లోనే ట్రిపుల్‌సెంచరీ అందుకున్నాడు. 34 ఫోర్లు, 26 సిక్సర్లు బాదేశాడు. అయితే ఇటీవల ఐపిఎల్ వేలానికి మాత్రం జాబితా కాలేకపోయాడు. దుబాయి వేదికగా జరిగిన ఐపిఎల్ వేలంలోకి రాలేదు. గతంలో తన్మయ్ అగర్వాల్‌సన్‌రైజర్స్ జట్టులోసభునయడు. ఆఇంటర్‌స్టేట్ టి20 టోర్నీల్లో సత్తాచాటిన ఆతడిని 2017లో సన్‌రైజర్స్ 10 లక్షలకు తీసుకుంది. 2018లో కూడా జట్టులోనే ఉన్నాడు. అయితే ఒక్కజట్టులో కూడా ఆడలేదు. తర్వాత తన్మయ్‌ను ఆరెంజ్ ఆర్మీ వదిలేసింది. 2022 వేలంలో పరీక్షించుకోగా నిరాశే ఎదురయింది. ఎడమచేతి వాటం టాపార్డర్ బానయటర్ అయిన ఆతడిపై ఏజట్టు ఆసక్తిచూపించలేదు. ఇపుడు ట్రిపుల్‌సెంచరీ హీరోను అందరూ ఆరాతీస్తున్నారు. సన్‌రైజర్స్ తన్మయ్‌ను వదిలేసి పొరపాటుచేసిందని కామెంట్లతో సోషల్‌మీడియాలో హోరెత్తిస్తున్నారు.

# మూడోరోజు ఇంగ్లండ్ జోరు

## భారత్‌పై 126 పరుగుల ఆధిక్యం



**ఉప్పల్(హైదరాబాద్):** భారత్‌తో జరుగుతున్న తొలిటెస్టులో ఇంగ్లండ్ తొలిరెండురోజులు తేలిపోయినా మూడోరోజు మాత్రతం సత్తా చూపించింది. బౌలింగ్, బానయటింగ్‌లో తన పటిమను చాటిచెప్పింది. యంగ్ బ్యాటర్ ఓలీపోప్ అజేయశతకంతో టీమిండియా ముందు పోరాడే లక్ష్యం నిలిపే దిశగా ఇంగ్లండ్ పయనిస్తోంది. ఓవర్‌నైట్ స్కోరు 421/7తో మూడోరోజు ఆటప్రారంభించిన భారత్ మరో 15 పరుగులు మాత్రమే జోడించి చివరిమూడు వికెట్లు నష్టపోయింది. జట్టు స్కోరు 436 వద్దే చివరి మూడు వికెట్లు కోల్పోయి ఆలౌట్ అయింది. దీనితో తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌కు 190 పరుగుల ఆధిక్యం లభించింది. రవీంద్రజడేజా 87 పరుగులచేసి సెంచరీమిస్‌చేసుకున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో పార్ట్‌టైమ్ స్పిన్నర్; జోరూట్ నాలుగు వికెట్లు తీసాడు. టామ్ హార్ట్లీ రెండు, రెహాన్ అహ్మద్ రెండు, జాక్ లీచ్ ఒక వికెట్‌తీసారు. అనంతరం భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ప్రారంభించిన ఇంగ్లండ్ ధాటిగా బ్యాటింగ్‌చేసింది. తమ జట్టుకు అచ్చొచ్చిన బజ్‌బాల్‌తరహాలో ఇంగ్లీష్ బానయటర్లు పరుగులు రాబట్టారు. దీనితో సుమారు ఐదు రన్‌రేట్‌తోపరుగులు వచానచయి.

అయితే జాక్‌క్రాలీ 31ని ఔట్‌చేయడంతో రవిచంద్రన్ అశ్విన్ భారత్‌కు తొలివికెట్ అందించాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఒలిపోప టీమిండియా బౌలర్లను సమర్ధంగా ఎదుర్కొన్నాడు. రెండో వికెట్‌కు డకౌట్‌తో కలిసి 57 బంతుల్లోనే68 పరుగులు జోడించాడు. ఈ దశలోబుమ్రా స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లు తీసి టీమిండియాను పోటీలోకి తెచ్చాడు. డనెట్ 47 పరుగులుచేసి క్లీన్ బౌల్డ్ చేసిన బుమ్రా జోరూట్‌ను రెండు పరుగుల తర్వేత ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్ చేర్చాడు. రవీంద్ర జడేజా వేసిన అద్భుతమైన బంతికి జానీ బెయిర్‌స్టో 10 పరుగులుచేసి వికెట్ సమర్పించుకున్నాడు. కెప్టెన్ బెన్‌స్టోక్స్ ఆరుపరుగులేచేసిసింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాడు. దీనితో ఇంగ్లండ్ 163/5తో నిలిచింది. ఇంగ్లండ్ ఆలౌట్ కావడానికి ఎంతోసేపు పట్టదని అంతా భావించారు. కానీ ఓలీపోప్ మొండిగా బ్యాటింగ్‌చేసాడు.

ఈ క్రమంలోనే సెంచరీపూరినతచేసుకున్న పోప్ లీడ్‌ను వందపరుగులు దాటించాడు. బెన్‌ఫోక్స్‌తో కలిసి ఆరో వికెట్‌కు 112 పరుగులుజోడించాడు. చివరిలో ఫోక్స్ 34 పరుగులవదనద ఔట్ అయినా రెహాన్ అహ్మద్16 పరుగులతోకలిసి మరో వికెట్‌పడకుండా జాగ్రతనత పడ్డాడు. మూడోరోజు ఆటముగిసేసమయానికి ఇంగ్లండ్ ఆరు వికెట్ల నష్టానికి 316 పరుగులతోనిలిచింది. ఓలీపోప్ 148 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 126 పరుగుల ఆధిక్యంలోకొనసాగుతోంది.



# 43 యేళ్ల వయసులో రోహాన్ బోపన్న రికార్డ్!

**మెల్‌బోర్న్:** గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడుతున్న భారత వెటరన్ టెన్నిస్ ఆటగాడు రోహాన్ బోపన్న ఆస్ట్రేలియా ఓపెన్‌లో సరికొత్త రికార్డు నమోదుచేసాడు. 43 ఏళ్ల బోపన్న ఆస్ట్రేలియా ఆటగాడు మాథ్యూ ఎబ్డెన్‌తోకలిసి ఈ ఏడాది మెన్స్ డబుల్స్ టైటిల్ నెగ్గాడు. ఆదివారం మెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా ముగిసిన పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో రోహాన్ బోపన్న మాథ్యూ ఎబ్డెన్‌జోడీ 7-6, 7-5 తేడాతో సిమోన్ బొలెలి ఆండ్రియా వవస్సోరిలపై గెలిచి టైటిల్ నెగ్గింది.

బోపన్నకు తన సుదీర్ఘకెరీర్‌లో ఇదే తొలిగ్రాండ్‌స్లామ్ టైటిల్ కావడం విశేషం. భారత్ తరపున మెన్స్ డబుల్స్ విభాగంలో 2012లో లియాండర్‌పేస్ తర్వాత ఈ టోర్నీలో టైటిల్ నెగ్గిన తొలి భారతీయుడిగా బోపన్న రికార్డులు సాధించాడు. ఈ విక్టరీతో బోపన్న టెన్నిస్‌లో పలు ఘనతలు అందుకున్నాడు. 43 ఏండ్లవయసులోమెన్స్ డబుల్స్ టైటిల్ నెగినగన బోపన్న టెన్నిస్ ఓపెన్ ఎరాలో ఈఘనత సాధించిన సీనియర్‌గా రికార్డుల్లో నిలిచాడు. టెన్నిస్ చరిత్రలో ఇప్పటివరకూ అమెరికా టెన్నిస్ ప్లేయర్ మైక్‌బ్రియాన్ పేరిట ఈ రికార్డు ఉంది. ఆసీస్ ఓపెన్ నెగ్గేనాటికి బోపన్న వయసు 43 ఏళ్ల 329 రోజులు. బోపన్నకు ఇది మూడోగ్రాండ్ స్లామ్ ఫైనల్‌కాగా విజేతగా నిలిచింది మాత్రం ఆసీస్ ఓపెన్ 2024లోనే కావడం విశేషం. 2010లో బోపన్న పాక్ ఆటగాడు ఐమ్ ఉల్‌హక్‌ఖురేషితో కలిసి యుఎస్ ఓపెన్ ఫైనల్‌చేరాడు.



# గ్యాస్ సిలిండర్లు డెలివరీచేస్తున్న రింకూఫాదర్


**కోల్‌కత్తా:** టీమిండియా నయా ఫినిషర్‌గా పేరు తెచ్చుకున్న రింకూసింగ్ అత్యంత పేదరికంనుంచి వెలుగులోకి వచ్చాడు. ఐపిఎల్, టి20ల్లో చెలరేగుతూ తన స్థానం సుస్థిరంచేసుకున్నాడు. వచ్చేటి20 ప్రపంచకప్‌లో భారత్‌కుప్రధాన ఆయుధంగా సిద్ధమవుతున్నాడు. అయితే రింకూసింగ్ తండ్రి ఖన్‌చంద్రసింగ్‌కు సంబందించి ఒక విడియో వైరల్ అవుతోంది.

రింకూ తండ్రి గ్యాస్ సిలిండర్లు డెలివరీచేసూనత కనిపించాడు. ఖన్‌చంద్ర సింగ్ గ్యాస్ సిలిండర్ల సరపఞాతోనే తన ఐదుగురుపిల్లలను పెంచి పెద్దచేసాడు. వారిలోమూడో కొడుకు రింకూసింగ్ తన ట్యాలెంట్‌తో టీమిండియా తలుపుతట్టాడు. రింకూభారత జట్టులోకి వచ్చాక కూడాఖన్‌చంద్ర తన వృత్తిని కొనసాగించడంపై నెటిజన్లు ఫిదా అయ్యారు. రింకూఫ్యామిలీ గ్రేట్ అంటూ కామెంట్లు కురిపించారు. కష్టాన్ని నమ్ముకునే వాళ్లకు విజయగర్వం ఉందనడానికి ఇదే నిదర్శనమని హార్ట్‌టచింగ్ విడియో అని అంటున్నారు.

# మహిళా ప్రీమియర్‌లీగ్‌పై లండన్ క్రికెటర్ల సందిగ్ధం

**లండన్:** మహిళలప్రీమియర్ లీగ్ రెండోసీజన్ తేదీలు రావడంతో అన్ని ఫ్రాంచైజీలు లీగ్‌కు సన్నద్ధతపై దృష్టిపెట్టాయి. పలువురు విదేశీక్రికెటర్లు జట్టుతోకలిసేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఇంగ్లండ్‌మహిళానరకికెటర్లకు మాత్రం ఇపుడు అనిశ్చితి ఏర్పడింది. డబ్ల్యుపిఎల్ రెండోసీజన్ ఫిబ్రవరి 23నుంచి మార్చి 17వరకూ జరుగుతుంది. 22 మ్యాచ్‌ల ఈ టోర్నీ ముగిసిన రెండురోజులకే న్యూజిలాండ్‌తో టి20 సిరీస్ ఉంది. ఆ తర్వాత అక్టోబరులో మహిళల టి20 ప్రపంచకప్ జరుగుతుంది. ఒకవేళ డబ్ల్యుపిఎల్‌లో ఆడితే నేరుగా కివీస్‌తో పొట్టిసిరీస్‌లో ఆడాల్సి వస్తుంది. అందుకని దేశానికి ఆడాల లేక వుమన్ ప్రీమియర్‌లీగ్‌నుంచి తప్పుకోవాలా అని ఇంగ్లండ్‌క్రికెటర్లకు అయోమయం పట్టుకుంది. దేశానికే తొలిప్రాధాన్యం ఇవ్వాలని కొందరు పేరొనకంటున్నారు. ఇంగ్లండ్ ప్లేయర్ లారెన్‌బెల్ ఇప్పటికే టోర్నీనుంచి వైదొలిగింది. రెండోసీజన్‌లోయూపివారియర్స్ ఫ్రాంచైజీ తరపున ఆడాల్సిన ఆమె న్యూజిలాండ్ సిరీస్‌కోసం జట్టును వదిలేసింది. ఆమెస్థానంలో శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు జట్టుతో కలుస్తోంది. ఇంగ్లండ్ మహిళానరకికెటర్లలో పలువురు డబ్లునయపిఎల్‌లో ఆడుతున్నారు. అలిసే క్యాప్సే, ఇసీ వాంగ్, నాట్ స్కివర్‌బ్రంట్, హీథర్‌నైట్, సోఫీ ఎకిల్‌స్టోన్, డానీ వ్యాట్‌లు రెండోసీజన్‌లోనూ సత్తాచాటేందుకు ఎదురుచూస్తున్నారు. నిరుడు జరిగిన తొలిసీజన్‌లో ముంబయి ఇండియన్స్ విజయాల్లో నాట్ సీనకవర్‌బ్రంట్, ఈసీ వాంగ్‌కీలక పాత్రపోషించారు. దాంతో ముంబయి ఈ ఇద్దరినీ రిటైన్‌చేసుకుంది.

# ఆసీస్ ఓపెన్ విజేతగా అరెనా సబలెంక



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియన్‌ఓపెన్ విజేతగా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన అరినా సబలెంక సాధించింది. చైనా క్రీడాకారిణి జెంగ్ క్వినెన్‌పై సబలెంక 6-3, 6-2 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. తొలిసెట్‌లో కాసనత పోరాడిన జెంగ్ తర్వాతచేతులెత్తేసింది.

2013నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను వరుసగా రెండోసారి దక్కించుకున్న తొలి మహిళా ప్లేయర్‌గా సబలెంక రికార్డు సాధించింది. లీనా తర్వాత పదేళ్లలో తొలిసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడుతున్న తొలిచైనా అమ్మాయిగా 21 ఏళ్ల జెంగ్ ఘనత సాధించింది. తుదిపోరులో మాత్రం సబలెంకకు ఎదురు నిలవలేకపోయింది. ఇక టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరిన ప్లేయర్ సబలెంక కావడం గమనార్హం. ఇపుడు సబలెంక విజేతగా నిలిచింది.

# ఈ సారీ డిజిటల్ బడ్జెట్..

## యాప్, వెబ్‌సైట్‌లలో కేంద్ర బడ్జెట్ ప్రత్యక్షం

**న్యూఢిల్లీ, జనవరి 27:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న తాత్కాలిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది ఆరోసారి. గతేడాది మాదిరిగా ఈ సారీ పేపర్‌లెస్ బడ్జెట్‌నే ప్రవేశపెట్టనున్నారు. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో తయారుచేసిన ట్యాబ్ ద్వారా మంత్రి బడ్జెట్‌ను చదివి వినిపించనున్నారు. పార్లమెంట్‌లో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అందులోని సమాచారం సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేందుకు యూనియన్ బడ్జెట్ అనే వెబ్‌సైట్‌తో పాటు, యాప్‌ను కేంద్రం తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బడ్జెట్ ప్రతులను ఎలా చూడొచ్చు? అందులో ఏయే వివరాలు ఉంటాయి? ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత యాప్‌లో బడ్జెట్ పిడిఎఫ్ ప్రతులు విడుదల చేస్తారు. వాటితో పాటు మంత్రి పూర్తి బడ్జెట్ ప్రసంగం, డిమాండ్ ఫర్ గ్రాంట్స్, ఫైనాన్స్ బిల్లులు, కేటాయింపులు సహా మొత్తం బడ్జెట్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను ఈ యాప్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ యాప్‌లో బడ్జెట్ హైలైట్స్ పేరుతో సెక్షన్ ఉంటుంది. ఇందులో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అందులోకి ముఖ్యాంశాలను



ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుంటారు. మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టడం పూర్తయిన తర్వాత ప్రసంగానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు సైతం ఇందులో అందుబాటులో ఉంటాయి. డిజిటల్ ఇండియా స్ఫూర్తితో ఆర్థిక వ్యవహారాల శాఖ సూచనలతో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ బడ్జెట్ యాప్‌ను డిజైన్ చేసింది. ఆరోగ్యసేతు, ఈకోర్ట్ సర్వీసెస్, మై గవర్నమెంట్ వంటి యాప్‌లను ఎన్ఐసి డిజైన్ చేసింది. ఆండ్రాయిడ్, ఐఒఎస్ ఓఎస్‌లకు అనుగుణంగా ఈ యాప్‌ను తీర్చిదిద్దింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ ఐఒఎస్ వెర్షన్‌లలో అందుబాటులో ఉంది. ప్లేస్టోర్, యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంగ్లిష్, హిందీ భాషల్లో అందుబాటులో ఉంటుంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసే ముందు ఇది ఎన్ఐసి రూపొందించిన యాప్ అవునా? కాదా? అనేది తప్పనిసరిగా సరి చూసుకోవాలి.

# ఆరోసారి నిర్మలా సీతారామన్ బడ్జెట్..ఇవీ ప్రత్యేకతలు

**ముంబై, జనవరి 27:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఆరోసారి బడ్జెట్‌ని ప్రవేశపెట్టి రికార్డ్ సృష్టించబోతున్నారు. ఎందుకంటే ఇప్పటివరకూ 10 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరున ఉంది. ఆయన వరుసగా ఆరుసార్లు బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 1న వరుసగా ఆరోసారి బడ్జెట్‌ని ప్రవేశపెట్టడంద్వారా నిర్మలా సీతారామన్, మొరార్జీ సరసన చేరనున్నారు. అయితే ఇప్పటి వరకూ అరుణ్‌జైట్లీ, చిదంబరం, యశ్వంత్ సిన్హా, మన్మోహన్ సింగ్ వరుసగా ఐదుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు. నిర్మలాసీతారామన్ 2019జులైలో తనమొదటి బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. ఈసారి ప్రవేశపెట్టేది ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ మత్రమే. ఇందులో కొత్త పథకాలేవీ ఉండవు. చెప్పాలంటే ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో మొదటి 4 నెలలకూ కేంద్రం చెయ్యబోయే ఖర్చులకు పార్లమెంట్ ఆమోదం తీసుకోవడానికే ఈబడ్జెట్. ఆ తర్వాత కొత్తగా వచ్చే ప్రభుత్వం మళ్లీ సాధారణ బడ్జెట్ ప్రవేశ పెడుతుంది. ఒకవేళ మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే, మళ్లీ సీతారామనే సాధారణ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలుంటాయి. ఈ బడ్జెట్‌పై ఏ అంచనాలూ పెట్టుకోవద్దని ఆల్రెడీ నిర్మలా సీతారామన్ ఇదివరకే చెప్పారు. అయినప్పటికీ ఎన్నికల ముందు వస్తున్న బడ్జెట్ కావడంతో దీనిపై ప్రజల్లో ఆసక్తి ఉంది. తెలుగు వారైన నిర్మలా సీతారామన్, తన బడ్జెట్‌లలో అనూహ్యమైన నిర్ణయాలేవీ తీసు కోవట్లేదు. సాధ్యమయ్యే పథకాలను మాత్రమే చేర్చుతున్నారు. ఆర్థిక రంగంలో కొన్ని సంస్కరణలు కూడా తెచ్చారు. ఈ క్రమంలో ఇండియా ఇప్పుడు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందు తున్న దేశంగా ఉంది. 2045నాటికి ఇండియా అభివృద్ధి చెందిన దేశంగా మారాలన్నది ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆశ. అందుకు తగ్గట్టుగానే ఆమె బడ్జెట్లు ఉంటున్నాయని బిజెపి నేతలు చెబుతున్నారు. ఈ సారి మధ్యంతర బడ్జెట్‌లో గ్రామీణ, వ్యవసాయ రంగానికి ఎక్కువ నిధులు ఖర్చు పెట్టేలా ప్లాన్ ఉందని తెలుస్తోంది. వ్యవసాయ రంగ అనుబంధ వృత్తులను కూడా పైకి తీసుకొచ్చేలా ప్లాన్ వేశారని తెలుస్తోంది.



# ఇ-మార్కెట్లో నంబర్-1గా ఫ్లిప్‌కార్ట్



**ముంబై, జనవరి 27:** ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ 48శాతం మార్కెట్ వాటా తో ఈ రంగంలో దేశంలో అగ్రగామిగా నిలిచింది. ఈ మేరకు అలయన్స్ బెర్న్‌స్టీన్ తాజా నివేదిక పేర్కొంది. అలాగే దేశంలో అత్యం త వేగంగా వృద్ధి చెందుతున్న ఆన్‌లైన్ కామర్స్ పోర్టల్‌గా 'మీషో' నిలిచింది. బెర్న్‌స్టీన్ నివేదిక ప్రకారం వార్షిక ప్రాతిపదికన ఫ్లిప్‌కార్ట్ 21శాతం వృద్ధి చెందింది. అదే సమయంలో మీషో యూజర్ బేస్ 32 శాతం పెరిగింది. మరో ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా వినియోగదారుల వృద్ధి 13శాతానికి పరిమితమైంది. ఫ్లిప్‌కార్ట్‌లో మొబైల్స్ 50శాతం, వస్త్రాలు 30శాతం అత్యధికంగా అమ్ముడవుతున్న కేటగిరీలో నిలిచాయి. ఆన్‌లైన్ స్మార్ట్‌ఫోన్ విభాగంలో 48శాతం, ఫ్యాన్ విభాగంలో 60శాతం వాటాను ఫ్లిప్‌కార్ట్ దక్కించుకుంది. నెలకు సరాసరి 12 కోట్ల యాక్టివ్ యూజర్లతో మీషో వేగంగా అభివృద్ధి చెందు తున్న సంస్థగా నిలిచింది. గత యేడాది కాలంలో ఈ ప్లాట్‌ఫాంపై ఆర్డర్లు 43శాతం వృద్ధి సాధించాయి. మళ్లీ మళ్లీ షాపింగ్ చేసే వినియోగ దారులు 80శాతం ఉండగా, రెవెన్యూ 54శాతంపెరిగింది. నీల్సన్ మీడియా అధ్యయనంలో మాత్రం అమె జాన్ ఇండియా ప్రాధాన్యమైన ఇ-కామర్స్ బ్రాండ్‌గా నిలిచింది. రిలయన్స్‌కు చెందిన అజియో కూడా వినియోగదారులను వేగంగా పెంచు కుంటోంది. యూజర్లపరంగా 30శాతం వాటాను కలిగి ఉంది. ఇదే విభాగంలో యాక్టివ్ యూజర్లపరంగా 50 శాతాని కిపైగా మార్కెట్ వాటాతో ఫ్లిప్‌కార్ట్‌కుచెందిన మింత్రా టాప్ ప్లేస్‌లో ఉంది. కిరాణ సరుకుల విక్రయంలో ఇ-గ్రాసరీ ప్లాట్‌ఫాం బ్లింకిట్ 40శాతం, ఇన్‌స్టామార్ట్ దాదాపు 39శాతం, జెప్టో 20శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకున్నాయి.


# టాటా, ఎయిర్‌బస్ మధ్య హెలికాప్టర్ డీల్!



**ముంబై, జనవరి 27:** టాటాగ్రూప్, ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ హెలికాప్టర్లను తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాయని విదేశాంగ కార్యదర్శి వినయ్ క్వాత్రా తెలిపారు. స్వదేశీ, స్థానికంగా హెలికాప్టర్లు తయారు చేయడానికి ఈ ఒప్పందం ఉపయోగపడనుంది. ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా చేసిన అనేక వాగ్దానాలలో భాగంగా రెండు సంస్థలు హెచ్125 హెలికాప్టర్లను తయారు చేయడానికి ఈ ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ఫ్రాన్స్, భారతదేశం మధ్య పెరుగుతున్న సంబంధాలు, ముఖ్యంగా రక్షణ, అణుశక్తి, అంతరిక్షంలో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడానికి దోహదపడనున్నాయి. 2023లో మోడీ ఫ్రాన్స్‌లో బాస్టిల్ డే వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు జలాంతర్గామి కొనుగోళ్లు, రాఫెల్ యుద్ధ విమానాల ప్రణాళికలను ఆవిష్కరించారు. వారు వడోదర సౌకర్యం వద్ద కనీసం 40 సి-295 రవాణా విమానాలను తయారు చేయనున్నారు. దీనిని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ పర్యవేక్షించనుంది. ప్రధాన కాంపోనెంట్ అసెంబ్లీలు, ఏవియానిక్స్, మిషన్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ హార్నెస్‌ల ఇన్‌స్టాలేషన్, హైడ్రాలిక్ సర్క్యూట్‌లు, ఫ్లైట్ కంట్రోల్స్, డైనమిక్ కాంపోనెంట్స్, ఫ్యూయల్ సిస్టమ్, ఇంజన్‌ల అసెంబుల్ చేయనున్నారు. 'దేశ నిర్మాణానికి హెలికాప్టర్లు కీలకం. 'మేడ్ ఇన్ ఇండియా' సివిల్ హెలికాప్టర్ నమ్మకమైన న్యూ ఇండియాకు చిహ్నంగా ఉండడమే కాకుండా దేశంలో హెలికాప్టర్‌మార్కెట్ యొక్క నిజమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేస్తుంది' అని ఎయిర్‌బస్ సిఇఒ గుయిలౌమ్ ఫౌరీ అన్నారు.

# వాణిజ్యం

# ఫ్లిప్‌కార్ట్ బోర్డుకు బిన్నీ బన్సాల్ గుడ్‌బై!



**ముంబై, జనవరి 27:** ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్ ఆ కంపెనీ నుంచి వైదొలిగారు. ఈ వారం ప్రారంభంలోనే ఆయన రాజీనామా విషయాన్ని బోర్డుకు తెలియచేసినట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఇ-కామర్స్ విభాగంలో ఆయన తీసుకొచ్చిన కొత్త వెంచర్ విషయంలో తలెత్తిన విబేధాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బిన్నీబన్సాల్ జనవరి2న అప్‌డోర్ పేరుతో కొత్త ఇ-కామర్స్ స్టార్టప్‌ను ఏర్పాటు చేశారు. వ్యాపారాలను లక్ష్యంగా చేసుకొని అభివృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ బ్రాండ్‌లు ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఈ ప్లాట్‌ఫామ్ సాయం చేస్తుంది. దీన్ని తీసుకొచ్చిన తర్వాత నెల కొన్న విభేధాల వల్ల ఫ్లిప్‌కార్ట్ బోర్డుకు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. కంపెనీలో తన వాటాను కూడా వాల్‌మార్ట్‌కు విక్రయించినట్లు సమాచారం. 2007లో బిన్నీ బన్సాల్, సచిన్ బన్సాల్ కలిసిబెంగళూరులో ఈకంపెనీని స్థాపించిన విషయం విదితమే.

# అంచనాలు అందుకోని ఎస్‌బ్యాంకు లాభాలు!



**ముంబై, జనవరి 27:** ప్రైవేటు రంగంలోని ఎస్‌బ్యాంకు మూడో త్రైమాసికంలో రూ.231 కోట్ల నికర లాభం ఆర్జించింది. మార్కెట్ అంచనాల కంటే దిగువన లాభాలు రావడం బ్యాంకు ఇన్వెస్టర్లకు కొంత నిరాశపరిచింది. నికరవడ్డీ ఆదాయం మాత్రం 2.3శాతం పెరిగి 2016.8 కోట్లకు చేరింది. ఎస్‌బ్యాంకు నికరలాభం గత ఏడాది ఇదే కాలంలో 415.1 కోట్లకు నమోదు కాగా ఈ ఏడాది 231.6 కోట్లు మాత్రమే ఆర్జించింది. స్థూల నిరర్థక ఆస్తులు మాత్రం రెండుశాతం వదనద స్థిరంగానే నిలిచాయి. నికర నిరర్థక ఆస్తులు ఈ త్రైమాసికంలో ఒక శాతం నుంచి 0.9శాతానికి తగ్గాయి. బ్యాంకు షేర్లు ట్రేడింగ్‌లో మందగమనంగా నడిచాయి. ఈ వారంలో 0.20 చొప్పున పెరిగింది. వారం ముగింపులో 24.90 చొప్పున షేరు ధరలు నడిచాయి. రికవరీలు గడచిన కొన్ని నెలలుగా స్థిరంగా కనిపించాయి. బ్యాంకు స్థిరాస్తి ప్రమాణాలు వీటి ఆధారంగా మాత్రమే నడుస్తాయి. ఇక బ్యాంకు కేటాయింపులు కూడా 34 శాతం తగ్గాయి. 555 కోట్లు మాత్రమే కేటాయింపుల కింద కొనసాగించింది. నికర అడ్వాన్సులు 12 శాతం పెరిగి 2.17 లక్షలకోట్లకు చేరాయి. బ్యాంకు మొత్తం డిపాజిట్లు కూడా 13శాతం పెరిగి 2.42 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.